



## దీవించు భద్రగిరీశా

-భద్రాద్రి రామయ్యను అధికసంఖ్యలో దర్శించిన భక్తజనం

-వైభవంగా రామయ్య కల్యాణం

8వ పేజీలో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

సోమవారం 25, నవంబర్ 2024 16 పేజీలు





# సర్వే డేటా ఎంట్రీ.. కీలకం

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు

**డోర్ లాక్, వలస వెళ్ళిన వారి వివరాలు ఫోన్ కాల్ ద్వారా సేకరించాలి**

**సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి**

ఖమ్మం బ్యూరో నవంబర్ 24 , ప్రభాతవార్త

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చివరి దశకు చేరుకున్నదని, సర్వే డేటా ఎంట్రీ చాలా కీలకమైందని, ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఇవ్వవద్దని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు.ఆదివారం ఉదయం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జార్ఖండ్ రాజధాని రాంచి నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ క్యాంప్ కార్యాలయం నుండి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, సర్వే డేటా ఎంట్రీలో నాణ్యత చాలా ముఖ్యమైందని, ప్రభుత్వం ఈ అంశంపై దృష్టి కేంద్రీకరించిందని తెలిపారు. సర్వే దశలో పట్టణ ప్రాంతాల్లో డోర్ లాక్, ఇంటి వద్ద అందుబాటులో లేకపోవడం వంటి కొన్ని సమస్యలు తలెత్తాయి కాబట్టి వారికి ఫోన్ చేసి అందుబాటులో ఉండమని కోరి, సర్వే గురించి తెలియజేయడం ద్వారా ఆ వివరాలను నమోదు చేసుకోవాలని ఆదేశించారు.

వివరాలు 2 లో..



16వ పేజీలో...

## ఉగాది నాటికి వెలుగుమట్ల అర్బన్ పార్క్ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలి

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

వెలుగుమట్ల అర్బన్ పార్క్ అభివృద్ధికి ప్రతిపాదనలు తయారు చేయాలి

# ఆపరేషన్.. బస్తర్

## కగార్‌తో పరేషాన్

చర్ల : ప్రభాతవార్త

ఆపరేషన్ బస్తర్ పేరిట కేంద్ర ప్రభుత్వం చేపట్టిన కాగార్ తో మావోయిస్టులు పరేషాన్ అవుతున్నారు. రెండు దశాబ్దాలుగా బస్తర్ దండకాణ్యంలోని అబూబ్ మఢ్ ప్రాంతాన్ని సేఫ్ జోన్ గా చేసుకొని చత్తీస్‌గఢ్ లో సామాంతర పాలన నడుపుతూ దేశంలో మావోయిస్టు ఉద్యమానికి కేంద్ర బిందువై దిశానిర్దేశం చేస్తూ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేఖంగా పొరాటం చేస్తూ ముందుకు సాగారు.గడిచిన కొంతకాలంగా దండకారణ్యంలో చోటుచేసుకుంటున్న వరస పరిణామాలతో మావోయిస్టుల మనుగడ ఉద్యమంపై నీలి నీడలు కమ్ముకోనుందా అన్న సందేహాలు వ్యక్తం అవుతున్నాయి.కగార్ తో " పరేషాన్ "కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అపరేషన్ కగార్ తో మావోయిస్టులు పరేషాన్ అవుతున్నారు.

2వ పేజీలో...



**అబూజ్ మఢ్ కంచుకోటకు బీటలు...?**

**దండకారణ్యంలోకి చొచ్చుకు వస్తున్న బలగాలు**

**శరవేగంగా ( ఎఫ్ఓబి )ల ఏర్పాటు**

**మనుగడపై మల్లగుల్లాలు**

## వలస ఆదీవాసి ప్రజల సంక్షేమమే జిల్లా పోలీసుల లక్ష్యం

- జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు

కొత్తగూడెం క్రైం, నవంబర్ 24 - ప్రభాతవార్త:

జిల్లాలో మారుమూల గ్రామాల్లో నివసించే ఆదివాసీ ప్రజల సంక్షేమమే జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యం అని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు.



6వ పేజీలో...

## సర్వే డేటా ఎంట్రీ కీలకం

(మొదటి పేజీ తరువాయి..)

గ్రామీణ ప్రాంతాల్లో వలసలు మొదలైన వారి వివరాలను జాగ్రత్తగా నమోదు చేయాలని తెలిపారు. వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కేసులు నమోదవుతున్నాయని, పాఠశాలలో ఆహారం, పరిశుభ్రతపై ప్రధానంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, యావత్ క్యాబినెట్ ప్రత్యేక దృష్టి సారించినట్లు, అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫుడ్ పాయిజనింగ్ వంటి సమస్యలు తలెత్తకూడదనే మెస్, కాస్మోటిక్స్ చార్జీలను ప్రభుత్వం పెంచిందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఫుడ్ పాయిజన్, అపరిశుభ్రత వంటి అంశాలకు తావు లేకుండా కార్యాచరణ ప్రణాళిక రూపొందించడానికి సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో 5 లక్షల 68 వేల 493 ఇండ్లను సర్వే కోసం గుర్తించామని, నవంబర్ 23 నాటికి మొత్తం 4 లక్షల 78 వేల 868 ఇండ్ల సర్వే పూర్తయిందని అన్నారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఖమ్మంలో 59.50 శాతం, పాలేరు లో 93.64 శాతం, మధిరలో 94.41 శాతం, వైరా లో 96.98 శాతం, సత్తుపల్లి లో 98.09 శాతం, జిల్లా వ్యాప్తంగా 84.23 శాతం సర్వేపూర్తయిందని కలెక్టర్ తెలిపారు.

డేటా ఎంట్రీ చేసేందుకు అవసరమైన ఆపరేటర్లను గుర్తించామని, పక్కాగా డేటా ఎంట్రీ నమోదు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని రెసిడెన్షియల్ పాఠశాలలు ప్రభుత్వ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ వంటి ఘటనలు జరగకుండా జాగ్రత్తలు పాటిస్తున్నామని అన్నారు.



## భద్రాచలంలో ఘోర రోడ్డు ప్రమాదం

**-ఇద్దరు యువకులు దుర్మరణం**

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :
భద్రాచలం పట్టణంలోని గోదావరి బ్రిడ్జి దగ్గర గల పార్కు సమీపంలో ఆదివారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఇద్దరు యువకులు ద్విచక్రవాహనంపై వేగంగా వస్తూ డివైడర్‌ను ఢీ కొనగా మృత్యువాత పడ్డారు. ఘటనలో రాజేష్ అనే యువకుడు అక్కడికక్కడే మరణించగా, రేవు కిరణ్ అనే యువకుడికి తీవ్ర గాయాలు అవ్వడంతో మెరుగైన చికిత్స నిమిత్తం ఖమ్మం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతులు ఏఎంసీ కాలనీకు చెందిన రాజేష్ అని, ఇతను రూపా ఆటోమోబైల్‌లో పనిచేస్తున్నాడని, మరొక యువకుడు చింతలగూడెంకు చెందిన రేవు కిరణ్ అని, ఇతను సంగీత మొబైల్స్ షాపులో పనిచేస్తున్నాడని స్థానికులు వెల్లడించారు.

## ఆపరేషన్ బస్తర్

(మొదటి పేజీ తరువాయి..)

దండకారణ్యంలో సహజ సిద్ధంగా ఉన్న అపార ఖనిజ సంపదనను కార్పోరేట్ కంపెనీలకు దారదత్తం చేసేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుట్రపన్నుందని అడవులనే నమ్ముకొని జీవిస్తున్న ఆదివాసీల మనుగడ ప్రశ్నార్ధంగా మారుతుందని ఆదివాసీలకు ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పోరేట్ విధాలకు వ్యతిరేఖంగానే మా పోరాటం అని మావోయిస్టుల విధానం అని ప్రకటిస్తున్నారు. ఉద్యమ ప్రస్థానంలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొన్నప్పటికీ ఆనాటి పరిస్థితులకు నేటి పరిస్థితులు ఎంతో వ్యత్యాసం ఉంది. నాడు దేశంలో జార్ఖండ్ మహారాష్ట్ర మధ్యప్రదేశ్ బీహార్ ఒరిస్సా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మావోయిస్టు ఉద్యమం ఉధృతంగా సాగింది.ఆయా రాష్ట్రాలలో నిర్బంధాలు ఎక్కువ అవడంతో చత్తీస్‌గఢ్ దండకారణ్యంలోని అబూజ్ మఢ్ కేంద్రాన్ని షెల్టర్ జోన్ గా చేసుకొని ఇక్కడ నుండే ఉద్యమాన్ని ముందుకు నడిపించారు. బస్తర్ డివిజన్ లోని నారాయణ్ పూర్ కాంకేర్ కొండగావ్ బీజాపూర్ దంతెవాడ సుక్మా జిల్లాల పరిధిలో ఉంది.ఈ ప్రాంతం పూర్తిగా దండకారణ్యంలో ఉండటంతో మావోలకు పెట్టని కోటలా ఉంది. దండకారణ్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కొరకరాని కొయ్యాలా మారిని మావోయిస్టు ఉద్యమాన్ని 2026 కల్లా కూకటి వేళ్లతో పెకిలిస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రకటించారు.అందులో భాగంగా మావోల ఉద్యమాన్ని అణిచివేసేందుకు శరవేగంగా క్యాంపుల నిర్మాణాలు జరుగుతున్నాయి.ఈ బేస్ ల ఏర్పాట్లను ఎదుర్కొనే ఈ క్రమంలో ఇరువురి మధ్య భీకరపోరు జరుగుతుంది.అడుగడుగునా (ఎఫ్ ఓ బి ) ల ఏర్పాటుమావోయిస్టు ఉద్యమానికి ఆయువు పట్టుగా ఉన్న దండకారణ్యంలోని అబూజ్ మఢ్ కేంద్రంతోపాటు కీలక ప్రాంతాలలో పాగా వేసేందుకు ఫార్వడ్ ఆపరేటింగ్ బేస్ ( ఎఫ్ ఓ బి ) ల నిర్మాణాలు శరవేగంగా సాగుతున్నాయి. మావోలకు పట్టుఉన్న ప్రాంతాలతో పాటు ఉద్యమానికి కేంద్ర బిందువైన అబూజ్ మఢ్ ప్రాంతంలో పాగా వేస్తే మావోయిస్టు ఉద్యమాన్ని పూర్తిగా అణిచివేయ వచ్చు అనే లక్ష్యంతో భద్రతా బలగాలు ముందుకు నడుస్తున్నాయి.. గడిచిన నాలుగేళ్ల కాలంతో 90 కిపైగా బేస్ క్యాంపు నిర్మాణాలు జరిగాయి.ప్రతి నాలుగు కిలో మీటర్లకు ఒక్క బేస్ చొప్పున నిర్మాణాలు సాగాయి.గత సంవత్సరం మావోయిస్టు అగ్రనేత హిడ్మా స్వగ్రామం పువ్వర్తిలో బేస్ నిర్మాణం చేపట్టి మావోలకు సవాల్ విసిరారు.బేస్ క్యాంపుల నిర్మాణాలు చేపడితే మనుగడ ప్రశ్నార్ధంగా మారుతుందని భావించారు. చత్తీస్ ఘడ్ లోని సిలిగేరులో 2022 ఏర్పాటు చేస్తున్న బేస్ క్యాంపు ను మావోలు తీవ్రంగా వ్యతిరేఖించారు.సుమారు నెలరోజుల పాటు అక్కడ ఆదివాసీలు ఉద్యమం చేసారు.ఈ క్రమంలో కాల్పులు సైతం చోటుచేసుకొని సుమారు ఎనిమిది మంది వరకు చనిపోవడంతో దేశవ్యాప్తంగా సంచలనం కలిగించింది.తెలంగాణా సరిహద్దులోని పామేడు దర్మారంలోని మూడు క్యాంపులపై ఏక కాలంలో దాడిచేసి మావోలు సంచలనం కలిగించారు.ఈ దాడిలో మావోలతోపాటు ఆదివాసీలు సుమారు రెండు వేల మంది పాల్గొనడం దేశ వ్యాప్తంగా సంచలనం కలిగించింది.దాడిలో పెద్ద ఎత్తున రాకెట్ లాంఛర్లను వినియోగించారు.మావోలు రాకెట్ లాంఛర్లను సైతం వినియోగిస్తున్నారని తెలిసింది.మావోలు దండకారణ్యంలో సొంతంగా ఆయుధ కర్మాగారం చేపట్టారని తెలిసింది.దీంతో మావోల కట్టడికి కేంద్ర ప్రభుత్వ సహకారంతో చత్తీస్‌గఢ్ ప్రభుత్వం మరింత దూకుడు ప్రదర్శించింది.ఈ క్రమంలో మావోలకు పట్టున్న అనేక ప్రాంతాలతో పాటు ఇటీవల నూతనంగా కొండపల్లి జీడిపల్లి ప్రాంతాలలో బేస్ నిర్మాణాలకు చేపట్టారు.బేస్ ల నిర్మాణంలో భాగంగా దర్మారం నుండి జీడిపల్లి వరకు రహదారి పనులకు ముమ్మురం చేసారు.బేస్ కు రహదారి నిర్మాణానికి పెద్ద ఎత్తున ఆయుధ సామాగ్రి మైన్ ప్రూఫ్ వాహనాలు 2000 వేలకు పైగా భద్రతా బలగాలు అడవి బాట పట్టారు.చొచ్చుకు వస్తున్న బలగాలుమావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలోకి భద్రతా బలగాలు చొచ్చుకు వస్తున్నాయి.మావోల ఏరివేత లక్ష్యంగా చేసుకొని డిఆర్జీ ఎస్ టిఎఫ్ కోబ్రా సిఆర్పీఎఫ్ బలగాలు అడవులను జల్లెడ పడుతున్నారు.ఈ క్రమంలో వరస ఎన్ కౌంటర్లు జరుగుతున్నాయి.దండకారణ్యంలో ప్రతి రెండురోజులకొకసారి కాల్పుల మోత అనే వార్త వినాల్సి వస్తుంది..గడిచిన ఏడాది కాలంలో భద్రతా బలగాలు జరిపిన కాల్పుల్లో అధికారిక లెక్కల ప్రకారం 210 మంది మావోలు హతమయ్యారు.800 మంది పైగా లొంగిపోగాఅ మరో 900 ని అరెస్టు చేసారు.2026 కల్లా మావోయిస్టు ఉద్యమాన్ని అణిచివేస్తామని అమిత్ షా ప్రకటనకు అణుగుణంగానే దండకారణ్యంలో బలగాలు చొచ్చుకుపోతున్నాయి.కాగా భద్రతా బలగాలను మావోయిస్టులు సైతం ధీటుగా ఎదుర్కొంటున్నారు.ఈ క్రమంలో అక్కడక్కడగా ఎదురుకాల్పులు జరుగుతున్నాయి. మావోయిస్టులు భద్రతా బలగాల మధ్య సాగుతున్న పోరుతో దండకారణ్యంలో భయానక పరిస్థితులు నెలకొన్నాయి.

## మావోలు అమర్చిన మందుపాతర పేలి జవాన్‌కు గాయాలు

చర్ల, ప్రభాతవార్త :



మావోయిస్టులు పోలీసులే లక్ష్యంగా అమర్చిన మందుపాతర పేలి జవాన్‌కు తీవ్ర గాయాలైన సంఘటన ఆదివారం ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం సుక్మా జిల్లా చింతల్నార్ పోలీసు స్టేషన్ పరిధిలోని రాయగూడ అటవీ ప్రాంతంలోని చోటుచేసుకుంది. దీంతో జవాన్‌కు ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనను చింతల్నార్ పోలీసులు ధృవీకరించారు. కొత్తగా ఏర్పాటు చేసిన రాయగూడ క్యాంపు నుంచి డీఆర్‌జీ బలగాలు సెర్చ్ ఆపరేషన్ కోసం అటవీ ప్రాంతంలో సంచరిస్తున్న సమయంలో ఐఈడీ పేలినట్లు వెల్లడించారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

ప్రభాతవార్త, ఎల్కతుర్తి :
మండలములో ధామెర గ్రామానికి చెందిన గొర్రె రాజు 48 శనివారం రోజున అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న ధామెరకు సంబంధించిన కాంగ్రెస్ అధ్యక్షులు ఉపాధ్యక్షులు కార్యకర్తలు కలిసి రాజు కుటుంబ సభ్యులకు 10000 రూ ఆర్థిక సహాయాన్ని అందిచ్చినట్లు వారు తెలిపారు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మా కార్యకర్తల్లో ఎవ్వరు మృతి చెందిన చేదోడు వాదోడుగా ఉంటూ కార్యకర్తలను కంటికి రెప్పలాగా చూసుకుంటామని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు ఠాకూర్ ర్నా సింగ్. ఉప అధ్యక్షులు కడారి సుధీర్ (మాజివైస్ ఎంపీపీ తనయులు)మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చల్ల రమణ రెడ్డి ఎంపీటీసీ గొర్రె అధాం కోశాధికారి మద్దే లక్ష్మణ్. ప్రధాన కార్యదర్శి పిల్లల నరేందర్ కడారి రాజేందర్ గ్రామ యూత్ అధ్యక్షులు కడారి బక్రీద్ సాతురి సదానందం అన్నారు.

# ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ అభివృద్ధికి కృషి చేస్తా

### సమావేశంలో పూర్వ విద్యార్థుల సంఘం నేత ఈవీ శ్రీనివాస్ రావు



ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్ :
1980 విద్యా సంవత్సరంలో ఏర్పాటు చేయబడి ప్రస్తుత 2024 విద్యాసంవత్సరం నాటికి 44 ఏళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా వరంగల్ ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ (044) కళాశాలలో చదివిన పూర్వ విద్యార్థినుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని 04 జనవరి 2025 రోజున కళాశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించతలపెట్టినట్టు కళాశాల ప్రిన్సిపాల్ డా. రామ్ ప్రసాద్ ప్రకటించారు. ఈ మేరకు కార్యక్రమ నిర్వహణ సన్నాహక సమావేశాన్ని పూర్వ విద్యార్థినుల సంఘం ప్రతినిధులు అనితాజయంతి, శెట్టిపల్లి సౌమ్య, రమాదేవి, నిహారిక తదితరుల ఆధ్వర్యంలో ఆదివారం రోజున ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలకమండలి సభ్యులు, పూర్వ విద్యార్థుల సంఘం నేత ఈవీ శ్రీనివాస్ రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. స్థానిక శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి గారి సహకారంతో మహిళా పాలిటెక్నిక్ కళాశాల సమగ్ర అభివృద్ధికి తనవంతు తోడ్పాటునందిస్తానని వెల్లడించారు.

ఈ సందర్భంగా విద్యార్థినులు ఈవీ శ్రీనివాస్ రావు కు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాన్ని అందించారు అనంతరం మర్యాదపూర్వకంగా వారిని సత్కరించారు.

అనంతరం పిల్లలతో వాలీబాల్ ఆడుతూ వారితో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పాలిటెక్నిక్ విద్యార్థుల జెఏసి రాష్ట్ర ఛైర్మన్ మేకల అక్షయ్ కుమార్, కళాశాల శ్రేయోభిలాషులు రిటైర్డ్ ఉద్యోగులు డా. వెంకటనారాయణ, మహేందర్, ప్రస్తుత భోదనా భోదనేతర సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతల రక్షణతోపాటు ఆరోగ్యంపై శ్రద్ధవహించాలి



**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:** పోలీసులు సమాజంలో శాంతి భద్రతల రక్షణతో పాటు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ఇల్లెందు డీఎస్పీ చంద్రబాను అన్నారు. శనివారం జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు ఆదేశాల మేరకు స్థానిక ఐత ఫంక్షన్ హాల్ నందు వివిధ స్పెషలిస్ట్ వైద్యులతో ఇల్లెందు సబ్‌డివిజన్ పోలీసులకు మెగా వైద్యశిభిరాన్ని ఏర్పాటు చేసి వైద్యచికిత్సలతో పాటు వివిధ పరీక్షలను చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ చంద్రబాను మాట్లాడుతూ పోలీసులు అనునిత్యం తమ విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా పనిచేస్తున్నారని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో శాంతి భద్రతల రక్షణలో బాగంగా రాత్రింభవల్లు విధులు నిర్వర్తించాల్సి వస్తుందని అటువంటి సమయంలో శారీరకంగా, మానసికంగా పోలీసులు ఇబ్బందులు ఎదుర్కొనాల్సి వస్తుందని అన్నారు. పోలీసులు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ద వహించాలని ఎటువంటి ఆరోగ్య సమస్యలు తలెత్తినా వెంటనే వైద్యపరీక్షలు, వైద్యం చేయించుకుని ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. పోలీసుల ఆరోగ్యం దృష్ట్యా ఈసీజీ, గైనకాలజీ, బీసి, షుగర్, దంత, కళ్ళ ఆర్థోపెడిక్, యూరాలజీ, ఫిజియోతెరపి, గుండె సంభందిత పరీక్షలను ఈ వైద్యపరీక్షలను నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా మెగా శిభిరంను ఏర్పాటు చేసి పోలీసులకు వైద్యపరీక్షలు చేసేందుకు ముందుకు వచ్చిన వైద్యులను అభినందించారు. అనంతరం వైద్యులందరినీ శాలువాలు, జ్ఞాపికలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇల్లెందు, టేకులపల్లి, గుండాల సిఐలు బత్తుల సత్యనారాయణ, తాటిపాముల సురేశ్, రవిందర్, ఎస్సైలు రతీశ్, రాజమౌళి, శ్రీకాంత్, నాగుల్‌మీరా, సూర్యం, వైద్యులు హర్షవర్ధన్, రవిజేజస్వీ, సాయి చరిష్మా, రామ్‌నివాస్, అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

## కుంగ్‌ఫూపోటీల్లో గుండాల విద్యార్థికి బంగారు పథకం



**గుండాల, ప్రభాతవార్త:** కిజ్‌మి స్పోర్ట్స్ అండ్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి కుంగ్‌ఫూ పోటీల్లో గుండాలకు చెందిన వాంకుడోత్ చరంతన్‌కు అండ్ 11 విభాగంలో బంగారు పథకాన్ని సాధించాడు. వరంగల్‌లో జరిగిన ఈ జాతీయ స్థాయి పోటీల్లో చరంతన్ అత్యుత్తమ ప్రతిభతో బంగారు పథకాన్ని సాధించాడని మాస్టర్ మంకిడి సుధాకర్ తెలిపారు. బంగారు పథకాన్ని సాధించిన చరంతన్‌ను గుండాల ప్రజలు, మేధావులు, రాజకీయ నాయకులు అభినందించారు.

## నేరాలు-దారుణాలు

### ఐఎన్‌టీయూసీ నూతన సెంట్రల్ కౌన్సిల్‌కు సన్మానం



**రుద్రంపూర్, నవంబర్ 24 - ప్రభాతవార్త:** ఐఎన్‌టీయూసీ సెంట్రల్ ఆఫీస్‌లో నూతనంగా సెంట్రల్ కౌన్సిల్ కి ఎన్నికైనటువంటి సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్ , జనరల్ సెక్రెటరీగా ఆల్బర్ట్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా జిదుల రాజేశ్వరరావులకు కొత్తగూడెం ఏరియా ఐఎన్‌టీయూసీ సీనియర్ నాయకులు అందరూ కలిసి సన్మానం చేయడం జరిగినది. కార్యక్రమంలో కార్పొరేట్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ పితాంబరం, బ్రాంచ్ సెక్రెటరీ మహేష్ , కొత్తగూడెం ఏరియా నుండి ఎం అశోక్, సైమన్, వై శంకర్, పెగడ బిక్షపతి ,బొజ్జ వెంకటస్వామి, కాసర్ల సమ్మయ్య, పోశం కుమార్, ఓవర్ మెన్ రామకృష్ణ, రిశ్వేశ్వరరావు, మురళి పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# మున్నూరు కాపుల ఐక్యత మన ధ్యేయం

### - కాపులకు న్యాయం జరగాలంటే పోరాటం తప్పదు ..



**లక్ష్మీదేవిపల్లి, ప్రభాతవార్త:** మున్నూరు కాపుల ఐక్యత మనాధ్యేయమని..అన్ని కులాలను మతాలను గౌరవిస్తూనే మున్నూరు కాపులు అభివృద్ధి సాధించాలి... అందరికీ ఆదర్శంగా నిలవాలని ఎంపీ వదిరాజు రవిచంద్ర, మాజీమంత్రి వనమా వెంకటేశ్వరరావు అన్నారు. విద్యా, వైద్యం, రాజకీయ రంగాల్లో అభివృద్ధి సాధించి సమాజంలో ముందు వరుసలో నిలవాలని ఆకాక్షించారు... రాష్ట్రంలో అధిక జనాభా కలిగిన మున్నూరు కాపులకు రాజకీయాల్లో న్యాయం జరగాలంటే కలసికట్టుగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు... అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించినప్పుడే ప్రజలకు సేవ చేసే అవకాశం లభిస్తుందని ... అందుకోసం కాపులంతా ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. తాము ఏ పార్టీలో ఉన్న ప్రజలకు మేలు చేసినప్పుడే అందరు గుర్తుంచుకుంటారని అప్పుడే కులం ప్రతిష్ట పెరుగుతుందని గుర్తు చేశారు... కార్యక్రమానికి ముందుగా శివపార్వతులకు కార్తిక దీపారాధనలు, గోపూజలు నిర్వహించారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అలరించారు. అనంతరం కులస్తులంతా సామూహిక వన భోజనాలు చేసి ఆహ్లాద వాతావరణంలో గడిపరు. ఈ వన సమారాధనలో మాజీ హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావు, రాష్ట్ర మార్కెట్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాస్, మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, బిజెపి జిల్లా అధ్యక్షులు కె.విరంగా కిరణ్, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేంద్రరావు,నాయకులు ఆళ్ళ మురళి, బీమా శ్రీధర్, బండారి రుక్మాంగధర్ , బాలిశెట్టి సుందర్రాజు, వల్లాల ప్రసాద్, లింగాల గోపాలకృష్ణ, మ్. సత్యనారాయణ, వల్లాల ప్రసాద్, జోగం తారక్, కే. గణేష్, ఆది కోటేశ్వరరావు, బండి విజయభాస్కర్, దోర్నాల పాపారావు, సైన్ల రాజు, ఎస్ సత్యనారాయణ, ఏం అశోక్, ఎం కిష్టయ్య, కే కొమరయ్య, తోట దేవి ప్రసన్న, కాపు కృష్ణ పాల్గొన్నారు.







## మానసిక ఉల్లాసానికి క్రీడలు అవసరం

**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:** నిత్యం సింగరేణి సంస్థ ఉత్పత్తి,ఉత్పాదకతకై శ్రమించే ఉద్యోగులను క్రీడల్లోనూ ప్రోత్సహిస్తూ సంస్థ పెద్దపీత వేస్తుందని ఇల్లెందు ఏరియా జీఎం జాన్ ఆనంద్ తెలిపారు. ఆదివారం 2024-25 వార్షిక సంవత్సరంలో వర్క్‌పీపుల్స్ స్పోర్ట్స్,గేమ్స్ అసోసియోషన్ వార్షికోత్సవాన్ని స్థానిక వైసీవోఏ క్లబ్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియాలో నిర్వహించిన వివిధ క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ సింగరేణి క్రీడలను ఎంతగానో ప్రోత్సహిస్తూ ప్రతి సంవత్సరం ఏరియా, రీజినల్, రాష్ట్ర, కోల్‌ఇండియా స్థాయిలో పోటీలను నిర్వహిస్తుందని అన్నారు. వివిధ విభాగాలలో రాణించే క్రీడాకారులకు ప్రోత్సాహకాలను అందిస్తూ వస్తుందని అన్నారు. ప్రతి ఉద్యోగి క్రీడలతో పాటుగా వ్యాయామం, యోగా చేయాలని సూచించారు. మహిళా ఉద్యోగులకు సైతం క్రీడల్లో ప్రోత్సాహాన్ని అందిస్తుందని అన్నారు. ఉద్యోగులకై జేకే, 24 ఏరియాలలో వాకింగ్ ట్రాక్‌లు, షటిల్‌కోర్టులు, ఓపెన్ జిమ్‌లు, పార్కులను లైటింగ్‌లతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనంతరం పదవివీరమణ చేయనున్న జీఎంను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం బొల్లం వెంకటేశ్వర్లు, అధికారుల సంఘం అధ్యక్షుడు శివప్రసాద్, డీజీయం పర్సనల్ జీవి.మోహన్‌రావు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సాయిస్వరూప్, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు నజీర్ అహ్మద్, జె.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.


**గౌరవ స్పెషల్ డిప్యూటి కలెక్టర్ (ట్రైబల్ వెల్ఫేర్) వారి కోర్టు,**
**భద్రాచలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**
**ఎల్.టీ.ఆర్ కేసు నెం. 37/2024/ఎమ్‌కెపి**

బిట్వీన్ :
కురువేటి రాములమ్మ, భర్త సత్యనారాయణ
నివాసం :6-32, ఎంప్లాయిస్ కాలని, వి.ఎమ్. బంజర,
పెనుబల్లి మండలం, ఖమ్మం జిల్లా.
మరియు 9 మంది ఇతరులు
....పిటీషనర్లు

మరియు

1.ముక్కవల్లి సీతారామ లక్ష్మి, భర్త సుబ్బారావు.
నివాసం: ములకలపల్లి గ్రామం, ములకలపల్లి మండలం,
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, తెలంగాణ రాష్ట్రం
.... రెస్పాండెంట్ నెం.1

పై నెంబర్ గల దావాలో నా క్లయింట్లు మరియు పిటీషనర్లు అయిన కురువేటి రాములమ్మ, భర్త సత్యనారాయణ మరియు 9 మంది ఇతరులు అను వారు, స్పెషల్ డిప్యూటి కలెక్టర్ (ట్రైబల్ వెల్ఫేర్) వారి కోర్టు, భద్రాచలం వారి కార్యాలయంలో ములకలపల్లి మండలం, ములకలపల్లి రెవిన్యూ గ్రామ సర్వే నెంబరు 358 లో గల భూమి విస్తీర్ణం ఎ.7.17కుంటల భూమిపై ఎల్‌టిఆర్ యాక్టును అతిక్రమించి ప్రతివాదులు భూమిని మార్పిడి చేసుకున్నారని పిటీషన్ దాఖలు చేసి యున్నారు. సదరు పిటీషనుపై కోర్టు వారు న్యూస్ పేపర్ ద్వారా నోటీసు అమలు పరచుటకు ఆర్డర్ వేసి యున్నారు. ప్రతివాదికి గాని, ఆమె వారసులకు గాని ఏ విధమయిన అభ్యంతరములు, ఆక్షేపణలు ఉన్న యెడల ది.04-12-2024వ తేదీన ఉదయం గం. 10.30 ని.లకు పైన తెలిపిన కోర్టువారి ఎదుట తగిన ఆధారాలతో హాజరు అయ్యి ఆక్షేపణలు ఉంటే తెలుపగలరు. అట్లు హాజరు కాని ఎడల మీ పరోక్షముగా తీర్పు ఇవ్వబడునని తెలియజేయడమైనది.

//కోర్టు వారి అనుమతితో//

బి. శ్రీనివాసరావు (శ్రీనివాసనాయుడు)
పిటీషనర్ల తరపున న్యాయవాది
సెల్:9848616234,8309943122

భద్రాచలం,
తేదీ: 25-11-2024




## “కమ్మ”నీయం... వనభోజన మహోత్సవం

### -ముఖ్య అతిధులుగా హాజరైన పొదెం,డా.తెల్లం

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలోని శ్రీసీతారామ కమ్మవారి సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన వనభోజన మహోత్సవం అత్యంత ఆనందోత్సాహాలు, ఆధ్యాత్మికం నడుమ జరిగింది. ఈ వనమహోత్సవ కార్యక్రమానికి సుమారు 3వేల మంది కమ్మ కులస్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య, స్థానిక ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావులు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ... గత 14 సంవత్సరాలుగా కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కృషి చేస్తున్న కమ్మబంధువులకు ధన్యవాదాలు తెలిపారు. ఇట్టి వనమహోత్సవ



కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడానికి సహకరించిన కులస్తులకు పేరుపేరున కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు. ముందుగా సేవా సమితి గౌరవ అధ్యక్షుడు, మాజీ బూర్గంపహాడ్ మాజీ జడ్పీటీసీ పంచాక్షరయ్య మాట్లాడుతూ .. కమ్మ పూర్వీకులు చేసిన సేవలను గుర్తుచేశారు. ఆధ్యాత్మికతతో కూడిన కార్తీకమాస వనభోజన మహోత్సవానికి పట్టణ, వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో హాజరుకావడం హర్షణీ యమన్నారు. కమిటీ ఆధ్వర్యంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు, చిన్నారులకు ఆటపాటల కార్యక్రమాలను నిర్వహించారు. ప్రత్యేకంగా నిర్వహించిన మ్యాజిక్ షోలు చిన్నారులను, మహిళలను ఆకట్టు కున్నాయి. అనంతరం అతిధులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు తాళ్ళూరి పంచాక్షరయ్య, సమితి అధ్యక్షుడు అడుసుమిల్లి జగదీష్, ప్రాథమిక వ్యవసాయ సంఘ చైర్మన్ అబ్బినేని శ్రీనివాసరావు, ఐటీసీ బీపీఎస్ కంపెనీ యూనియన్ అధ్యక్షుడు కనకమేడల హరిప్రసాద్, ప్రాథమిక వ్యవసాయ సంఘం బూర్గంపహాడ్ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, రిటైర్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు చల్లగుళ్ళ నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పరిమి శ్రీనివాసరావు, రామారావు, వీరయ్య, శ్రీనివాసరావు, దేశప్ప, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి నవోదయ మోడల్ పరీక్షను అనూహ్య స్పందన

### -సద్వినియోగం చేసుకున్న విద్యార్థులు

సారపాక, ప్రభాతవార్త :

బూర్గంపహాడ్ మండలం సారపాక బ్రిలియంట్ నవోదయ కోచింగ్ ఆధ్వర్యంలో ఆదివారం భద్రాచలంలో నిర్వహించిన నవోదయ మోడల్ పరీక్షకు అనూహ్య స్పందన లభించింది. జిల్లాలోని మణుగూరు, చర్ల, పాల్వంచ ,భద్రాచలం ప్రాంతాల నుండి వివిధ పాఠశాలల్లో ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులు దాదాపు 60 మందికి పైగా పరీక్షకు హాజరై తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భంగా నవోదయ కోచింగ్ చైర్మన్ డా.బిఎన్ఆర్ మాట్లాడుతూ .. ఈ పరీక్షలో ఫస్ట్,సెకండ్ ర్యాంకులను సాధించిన వారికి కోచింగ్ ఉచితంగా ఇవ్వనున్నట్లు తెలియ జేసారు.మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో చదువుకునే విద్యార్థులకు పరీక్ష పై అవగాహన కల్పించి వారిలో ప్రతిభను ప్రోత్సహించేందుకు ఈ నవోద య మోడల్ పరీక్షను నిర్వహించామన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని మీరంతా ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ మోడల్ పరీక్ష ఫలితాలను ఈ నెల 28న గురువారం తెలియజేస్తామని బీఎన్ఆర్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## భద్రాద్రి దేవస్థాన ట్రస్ట్‌బోర్డు చైర్మన్‌గా గిరిజనులనే నియమించాలి

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ గా ఆదిమా తెగ గిరిజనులకు నియమించాలని గిరిజన సంఘాల ఐక్య వేదిక నాయకు లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఆదివాసీ సంక్షేమ పరిషత్ నాయకుడు బంగారు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన అఖిలపక్ష గిరిజన సంఘాల సమావేశంలో ముఖ్య అతిధిగా జాతీయ గిరిజన



అభ్యుదయ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి చిచ్చడి శ్రీరామమూర్తి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు.తెలంగాణ రాష్ట్రంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో వెలసిన శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవాలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ గా భారత స్వాతంత్ర్యం సిద్ధించిన నాటి నుండి ఇప్పటివరకు ఒక్క దఫా కూడా ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ పదవిని ఏ ప్రభుత్వము నియమకం చేపట్టలేదని, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆదివాసులకు ఎన్నో పదవులను, పథకములను అందించిందని చెప్పుకుంటుందని, ఏ పథకాన్ని అందించలేకపోయిందని, భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం చైర్మన్ పదవిని అయినా కేటాయించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సంక్షేమ పరిషత్ కోశాధికారి ఉమ్మల దుర్గారెడ్డి, కుంజా వినోద్,రాష్ట్ర మహిళా కార్యదర్శి రవ్వ శాంత, ఆదివాసీ నాయకులు మర్మం చిట్టిబాబు, కూరం నాగేశ్వరరావు, కల్లూరి కృష్ణ, వజ్జా నరసింహారావు, సూట్రు వెంకటలక్ష్మి, కొమరం శంకర్, కోండ్రు నరసింహారావు, శీలం దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## కులమతాలకు అతీతంగా వనభోజనాలు నిర్వహించడం అభినందనీయం

### -రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

కులమతాలకు అతీతంగా వనభోజనాలు నిర్వహించడం అభినందనీయమని రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖకార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య అన్నారు. ఆదివారం ఎటపాకలోని నక్కా వెంకన్న తోటలో జరిగిన వెంకటేశ్వర కాలనీ మొదటి లైన్ ఆధ్వర్యంలో సంఘ సేవకుడు గాదె మాధవరెడ్డి అధ్యక్షతన వనసమారాధన కార్యక్రమానికి పొదెం వీరయ్య ముఖ్య అతిధిగా హాజరయ్యారు. అధిక సంఖ్యలో కుటుంబాలు హాజరవ్వగా చిన్నపిల్లలకు డాన్స్ బేబీ డాన్స్, ఆటలపోటీలు, పాటల పోటీలు, ఆడవారికి



క్విజ్ వంటి అనేక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం పొదెం వీరయ్యను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో శ్రీధర్, మాధవ్, కామేశ్వరరావు, సురేందర్, గోళ్ళ భూపతిరావు, పాల్గొన్నారు.

## ప్రగళ్ళపల్లి లిఫ్ట్‌కు నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలి

### -సీపీయం మండల కార్యదర్శి కారం పుల్లయ్య

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలంలోని లిఫ్ట్ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసి ఏజెన్సీలోని రైతాంగానికి సాగునీరు అందించాలని సీపీయం పార్టీ దుమ్ముగూడెం మండల కార్యదర్శి కారం పుల్లయ్య డిమాండ్ చేశారు. ములకపాడు గ్రామంలోని యలమంచి సీతారామయ్యభవన్‌లో సీపీయం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం యలమంచి వంశీకృష్ణ అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా సీపీయం మండల కార్యదర్శిగా రెండవ సారిఎన్నికైన కారం పుల్లయ్య మాట్లాడుతూ .. దుమ్ముగూడెం గ్రామంలో జరిగిన సీపీయం పార్టీ 9వ మండల మహాసభ విజయవంతానికి కృషి చేసిన ప్రతి కార్యకర్త, నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. దుమ్ముగూడెం మండలంలోని సీపీయం పార్టీకు 20 మందితో కూడిన నూతన కమిటీ 9మందితో మండల కార్యదర్శి వర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని మహాసభలో 26 సమస్యలపైన తీర్మాణాలు, ఆమోదం తెలుపుకుని భవిష్యత్తులో రెండు సంవత్సరాల పోరాటాలకు కార్యాచరణ చేపట్టినట్లు ఆయన తెలిపారు. మండలంలోని నెలకొని ఉన్న అనేక సమస్యల పరిష్కారానికి కార్యకర్తలు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. పోడు భూములకు మిగిలిన హక్కుపత్రాలు, త్రిఫేజ్ విద్యుత్ సౌకర్యం, ఉపాధి హామీ పనులు 100 రోజుల నుంచి 200లకు పెంచాలని, అర్హులైన పేదలకు రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, నిరుద్యోగులకు, ఉపాధి అవకాశాలు, ప్రతి గ్రామానికి త్రాగునీరు, రైతులకు సాగునీరు అందేలా ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధం కావాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిన ఇంత వరకు రైతుల దగ్గర ధాన్యాన్ని కొనుగోలు చేయలేదని ఆయన దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు మర్మం చంద్రయ్య, కొర్సా చిలకమ్మ, బొల్లి సత్యనారాయణ, కొడాలి లోకేష్‌బాబు, వాగే ఖాదర్‌బాబు, యలమంచి శ్రీనుబాబు, కొమురం చంటి, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రియాంక గాంధీ విజయంపై సంబురాలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

వయనాడ్‌లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో ప్రియాంక గాంధీ విజయం సాదించడంపై దుమ్ముగూడెం మండలంలోని కే.లక్ష్మీపురంలో కాంగ్రెస్ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు సంబురాలు నిర్వహించారు. టీపీసీసీ మీడియా కమ్యూనికేషన్ జిల్లా కన్వీనర్ కనుబుద్ధి దేవా ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ పార్టీ అభిమానులు కేక్‌ను కట్ చేసి



టపాసులు పేల్చారు. ఈ సందర్భంగా కనుబుద్ధి దేవా మాట్లాడుతూ ... వయనాడ్‌లో ప్రియాంక గాంధీ రూ. 4లక్షల పైచిలుకు మెజార్టీతో గెలుపొందడం సంతోషకరమని, ఇందిరాగాంధీ బాటలోనే ప్రియాంకగాంధీ కాంగ్రెస్ పార్టీకు సేవలందిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరిన్ని పదవులు స్వీకరించి కాంగ్రెస్ పార్టీలో ఉన్నత శిఖరాలను ప్రియాంక అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సరియం వీర్రాజు, కనుబుద్ధి శ్రీనివాసరావు, ఉబ్బా మల్లేష్, కొంపెల్లి మహేష్, దాసుపెల్లి ఉపేంద్ర, పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఆదివాసీ గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై సమావేశం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

ఆదివాసీ సంక్షేమ పరిషత్ నాయకుల ఆధ్వర్యంలో దుమ్ముగూడెం మండలంలోని రేగుబల్లి,నడిగూడెం, నందులచెలక గ్రామాల్లో ఆదివారం పర్యటించి అక్కడ నెలకొని ఉన్న వివిధ భూసమస్యలు, ఇసుక సొసైటీ ర్యాంపులతో ఆదివాసీ మహిళలతో సమావేశమయ్యారు. ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోయం కామరాజు, జాయింట్ సెక్రటరి ఈసాల సురేష్, రాష్ట్ర కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు, మహిళలతో మాట్లాడుతూ ... అక్కడ నెలకొని ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సోమవారం జిల్లాలో గ్రీవెన్స్ డేలో స్థానిక సమస్యలపై జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, ఈ సమావేశంలో మహిళలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సవలం హరిశంకర్, గొగ్గిల కోటి, కంగాల ప్రవీణ్, కారం జోగారావు, కొర్సా మాయమ్మ, కుంజా వీరమ్మ, కణితి అర్జమ్మ, కొర్సా భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేయాలి

### -సీపీఐ(ఎం.ఎల్)మాస్‌లైన్

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆసుపత్రులను బలోపేతం చేయాలని ఆసుపత్రులలో ఖాళీగా ఉన్న డాక్టర్‌లు, వివిధ కేటగిరిలకు చెందిన పోస్టులను భర్తీ చేసి ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని సీపీఐ(ఎం.ఎల్) మాస్‌లైన్ ప్రజాపంద నాయకులు డిమాండ్ చేశారు. పీవోడబ్ల్యూ, పీవైఎల్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు దుమ్ముగూడెం మండలం రామచంద్రునిపేట గ్రామంలో గోడపత్రికలను నాయకులు ఆవిష్కరించి మాట్లాడుతూ ... ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల వైద్యపరీక్షలు, చికిత్సలు నిర్వహించి ప్రజలకు సౌకర్యాలు కల్పించాలని, అన్ని రకాల మందులు ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని, ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రులలో ఫీజుల దోపిడిని ప్రభుత్వం అరికట్టాలని వారు డిమాండ్ చేశారు. అలాగే అనావరసమైన ఆపరేషన్‌లు, టెస్టులు చేయడాన్ని నియంత్రించాలని, మెడికల్ మాఫియాను అరికట్టాలని వారు డిమాండ్ చేశారు. ప్రజల సంపూర్ణ ఆరోగ్య బాధ్యత అని వారు గుర్తు చేశారు. కల్లూరి చంద్రయ్య, కల్లూరి నర్సమ్మ, రాజేశ్వరి, నాగరత్నం, శంకర్, రమేష్, వెంకటేష్, పండు, మల్లేశ్వరి, సాయన్న, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వంపై బిఆర్ఎస్ బిజెపి నిరాధారణ ఆరోపణలు మానుకోవాలి

## కోదండరాం నేతృత్వంలో ఉద్యమకారులకు తగిన గుర్తింపు లభిస్తుంది : గోపగాని శంకరరావు



చంద్రుగొండ ప్రభాతవార్త

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే బిఆర్ఎస్, బిజెపి, పార్టీలు ప్రభుత్వం పై నిరాధారణ ఆరోపణలు చేస్తున్నాయని తెలంగాణ జన సమితి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకరరావు అన్నారు. తెలంగాణ జన సమితి సభ్యత నమోదు కార్యక్రమం లో భాగంగా ఆయన ఆదివారం చంద్రుగొండ మండలంలో నిర్వహిస్తున్న సభ్యత నమోదు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ జన సమితి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం సారధ్యంలో చేపట్టిన తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమం వల్లే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందన్నారు. సాధ్యమైన తెలంగాణ రాష్ట్రంలో నీళ్ల, నిధులు, నియామకాల, పేరుతో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారం చేపట్టి పది సంవత్సరాలు ప్రజా పాలన గాలికి వదిలేసారన్నారు. ఇప్పుడు కొత్తగా అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం 10 నెలల్లోనే చెప్పిన ప్రతి హామీని అమలు చేస్తూ ముందుకు వెళ్తుందన్నారు. ఓవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమాన్ని సమాంతరంగా అమలు చేస్తూ రాష్ట్ర ప్రజల మన్ననలు పొందుతున్నారని. అది జీర్ణించుకోలేకనే బిఆర్ఎస్, బిజెపి, పార్టీలు నిరాధారణ ఆరోపణ చేస్తూ తమ పార్టీల ఉనికిని కాపాడుకునే ప్రయత్నాలు చేస్తున్నాయన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాష్టానికి ఇవ్వాల్సిన నిధులు కూడా ఇవ్వకుండా తెలంగాణ ప్రజలను మోసం చేస్తుందన్నారు. బిఆర్ఎస్, బిజెపి, లోపాయికారీ ఒప్పందంలో భాగంగా ప్రభుత్వాన్ని బదలాం చేయాలని చూస్తున్నారని. వీరి ప్రయత్నాలను తెలంగాణ రాష్ట్ర ప్రజలు కూడా విశ్వసించడం లేదన్నారు. పది సంవత్సరాల కాలంలో ఉద్యమకారులను పట్టించుకోని బిఆర్ఎస్ పార్టీ నేడు ఉద్యమకారులు గుర్తొస్తున్నారా అంటూ ప్రశ్నించారు. త్వరలోనే తెలంగాణ స్వరాష్ట్రం కోసం పోరాడిన ఉద్యమకారులందరికీ పెన్షన్లు, ఇంటి స్థలాలు, ఇంటి నిర్మాణానికి ఇందిరమ్మ ఇల్లు, అమలు చేసే విధంగా ప్రొఫెసర్ కోదండరాం ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు నియోజకవర్గ కోఆర్డినేటర్ షేక్ నబీ సాహెబ్, టీజేఎస్ జిల్లా అధ్యక్షులు దేవదానం, చంద్రుగొండ మండల కోఆర్డినేటర్ ఈసుబ్ మియా పటాన్, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అధికారులు, సిబ్బంది తమ ఆరోగ్యాల పట్ల జాగ్రత్తలు వహించాలి

కొత్తగూడెం క్రైం, - ప్రభాతవార్త:

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు ఇల్లందు సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఇల్లందు పట్టణంలోని అయిత ఫంక్షన్ హాలు నందు సబ్ డివిజన్లో పనిచేసే పోలీసు అధికారులు, సిబ్బందికి మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈసిజీ, గైనకాలజీ, బీపి, షుగర్, దంత సమస్యలు, కళ్ళ పరీక్షలు, ఆర్థోపెడిక్, యురాలాజీ, ఫిజియోతెరపి, గుండె సంభంధిత పరీక్షలు మరియు రక్త పరీక్షలు





చేసే విధంగా నిపుణులైన వైద్యులు చేత ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఇల్లందు డిఎస్పి చంద్రభాను తెలియజేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ... పోలీస్ శాఖలో భర్తీ అయినప్పుడు కఠినమైన శిక్షణతో, పూర్తి శారీరక సామర్థంతో, ఆరోగ్యంగా శిక్షణా కేంద్రాల నుండి ప్రజలకు సేవలు అందించడానికి బయటకు రావడం జరుగుతుందన్నారు. ఆ తర్వాత విధులలో చేరినప్పటి నుండి నిత్యం శాంతి భద్రతల పరిరక్షణతో పాటు, ప్రజలకు సేవలందిస్తూ పోలీసులు విశ్రాంతి లేని జీవితాన్ని గడపాల్సి వస్తుంది అన్నారు. చాలా సందర్భాల్లో నిద్రాహారాలు మాని విధులు నిర్వర్తించాల్సి వస్తుందని, అందుమూలంగా పోలీసు అధికారులు మరియు సిబ్బంది యొక్క ఆరోగ్యాలపై తీవ్ర ప్రభావం పడుతుందని అన్నారు. పోలీసులు అప్పుడప్పుడు కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిస్థితి సరిగా లేనప్పుడు కూడా తప్పనిసరిగా విధులు నిర్వర్తించాల్సి వస్తుందని అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో సబ్ డివిజన్లో పనిచేసే పోలీసు అధికారులు మరియు సిబ్బంది ఆరోగ్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా నిత్యం ప్రజలకు వైద్య సేవలందిస్తూ, తాము అడగగానే పోలీస్ కుటుంబాలకు కూడా వైద్య చికిత్సలు చేయడానికి విచ్చేసిన వైద్య బృందానికి కూడా ఎస్పీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. వైద్య వృత్తి కూడా చాలా బాధ్యతాయుతమైన వృత్తి అని కొనియాడారు. అనంతరం ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న వైద్యులందరినీ శాలువాలు, మెమొంటోలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు సిఐ సత్యనారాయణ, సీఐ టేకులపల్లి సురేష్, గుండాల సీఐ రవీందర్, ఎస్సైలు రతీష్, రాజమౌళి, శ్రీకాంత్, నాగుల్ మీరా, సూర్య, పట్టణంలోని ప్రముఖ వైద్యులయిన హర్షవర్ధన్, రవి తేజస్వి, సాయి చరిష్మ, రామ్ నివాస్, అశోక్ కుమార్ లు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కూనంనేని



కొత్తగూడెం, నవంబర్ 24 - ప్రభాతవార్త:

జిల్లాలోని సుజాతనగర్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రన్ని కొత్తగూడెం నియోజవకర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రారంభించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ ద్వార నిర్వహించబడుతున్న సుజాతనగర్ మండలం లోని సుజాతనగర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడతూ... రైతులకు




ప్రభుత్వం సన్నరకం ధాన్యం నకు బోనస్ ఇస్తూందని, బోనస్ పొందాలంటే తప్పని సరిగా ప్రభుత్వ నింబందనలను పాటించాలని తెలియజేసారు, అలాగే రైతులకు ఎక్కడ ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకొవాలని అధికారులకు ఆదేశాలు జారిచేసినారు, సొసైటీ చైర్మన్ మండే వీరహనుమంతరావు మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకండా రైతులకు అందుబాటులో సహకార సంఘాల ద్వార ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంబించటం జరిగినది కావున రైతులు ఈ అవకాశం ను సద్వినియోగం చేసుకోని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొందాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో, ఎంపీడీవో, ఏవో నర్మద, ఆర్ఐ నాగరాజు, వెంకటేశ్వరరావు, సీపీఐ పార్టీ జిల్లా కార్యధర్శి షాభీర్ పాషా, సొసైటి డైరెక్టర్ బండి అమృతరావు, పోటు వెంకటేశ్వర రావు, మానిటరింగ్ ఆఫీసర్ జయశ్రీ, భవాని రైస్ మిల్లు యజమాని కొండూరు రాజేంద్రప్రసాద్(పండు), సంఘ సెక్రటరి పండ్ల సారయ్య, పాల్గోన్నారు.

# డేటా ఎంట్రీ ప్రక్రియను వేగవంతం చేయాలి

## - జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 24 - ప్రభాతవార్త:

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాల డేటా ఎంట్రీలో ఎలాంటి పొరపాట్లకు తావు ఇవ్వకుండా జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేజ్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. ఆదివారం సమగ్ర ఇంటింటి సర్వే డేటా ఎంట్రీ పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సిపిఓ సంజీవరావు, డిపిఓ చంద్రమోళి, విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, తాసిల్దార్ లు, డిప్యూటీ తాసిల్దారులు, ఎంపీడీవోలు, ఎంపీవోలు మరియు ఎంసీలతో జూమ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) వివరాలను అత్యంత జాగ్రత్తగా ఈనెల 29వ తారీకు లోపు ఆన్ లైన్ లో నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. తాసిల్దారులందరూ తప్పనిసరిగా రేపు సాయంత్రం లోపు ఇంకా పూర్తికాని గృహాల సర్వేను తప్పకుండా పూర్తి చేయాలని ఆదేశించారు. పూర్తి చేసిన సర్వే వివరాలను డేటా ఎంట్రీ చేసినందుకు గాను ఒక్కో డేటా ఎంట్రీకి ప్రభుత్వం 7 రూపాయలు చొప్పున చెల్లించాలని నిర్ణయించింది. డేటా ఎంట్రీ ప్రక్రియను ఈ 5 పని దినాలలో పూర్తి చేయు విధంగా ప్రణాళికలను సిద్ధం చేయాలని, రెండు షిప్టలో డేటా ఎంట్రీ ప్రక్రియ ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మరియు రెండవ షిఫ్ట్ 5 గంటల నుండి రాత్రి 12 గంటల వరకు నిర్వహించాలని అధికారులు ఆదేశించారు. దానికి అవసరమైన కంప్యూటర్లను అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట కంప్యూటర్ లను 5 రోజులకు అద్దెకు తెచ్చి అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. డేటా ఎంట్రీ కోసం తాసిల్దార్లు తమ మండలాల్లో లేదా పక్క మండల లోని కళాశాలలు, ప్రైవేట్ పాఠశాలల ల్యాబ్ లను ఉపయోగించుకోవచ్చు అన్నారు. డేటా ఎంట్రీ ఆపరేటర్, ఎన్యుమరేటర్ కలిసి సర్వే వివరాలను ఎలాంటి పొరపాట్లు లేకుండా జాగ్రత్తగా నమోదు చేయాలన్నారు. సర్వే పత్రాలను భద్రంగా భద్రపరచాలన్నారు. సర్వే పత్రాల భద్రత విషయంలో సూపర్వైజర్లు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. అదేవిధంగా



సర్వేకు సంబంధించిన వివరాలను అత్యంత గోప్యంగా ఉంచాలన్నారు. డేటా ఎంట్రీ చేయడంలో డేటా ఎంట్రీ ఆపరేటర్లు అత్యంత కీలకంగా వ్యవహరించాలన్నారు. కుటుంబాల వివరాలు అంశాలవారీగా ప్రత్యేక ఫార్మేట్లో నమోదు చేసేటప్పుడు ఎలాంటి తప్పులు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు వహించాలన్నారు. అంశాల వారిగా ఒకటికి రెండుసార్లు సరిచూసుకొని ఆన్లైన్లో నమోదు చేయాల్సిన బాధ్యత ఆపరేటర్లపై ఉందన్నారు. ఒక ఆపరేటర్ కు నిర్దేశించింది న కుటుంబాల సంఖ్య ఆధారంగా ఆన్లైన్లో వారి వివరాలను ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా నమోదు చేయాలన్నారు. వివరాలు ఆన్లైన్ నమోదు ప్రక్రియను సూపర్వైజర్లు ప్రత్యేక అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. డేటా ఎంట్రీ లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తిన వెంటనే పై అధికారులకు తెలియజేయాలన్నారు. డేటా ఎంట్రీ ప్రక్రియను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# నేడు గ్రీవెన్స్ డే రద్దు

కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 24 - ప్రభాతవార్త:

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటించనున్నందున, సామాజిక కుల గుణ సర్వే ఉన్నందున, సోమవారం జరగవలసిన ప్రజావాణి కార్యక్రమం రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి కలెక్టరేట్‌కు రావొద్దని తెలిపారు.



# వలస ఆదీవాసి ప్రజల సంక్షేమమే జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యం

## - జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు

కొత్తగూడెం క్రైం, - ప్రభాతవార్త:

జిల్లాలో మారుమూల గ్రామాల్లో నివసించే ఆదివాసీ ప్రజల సంక్షేమమే జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యం అని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. జిల్లాలోని అశ్వాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని వేములూరు గ్రామంలో ఆదీవాసి ప్రజలకు రోటరీ క్లబ్ భద్రాచలం వారి సహకారంతో అశ్వాపురం పోలీసుల అద్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీఅశ్వాపురం మండలంలోని వేములూరు,మనుబోతులగూడెం, మల్లయ్య గుంపు,అయితయ్య గుంపు,సంతోష్ గుంపు, నాగేశ్వరరావు గుంపు,గుండ్ల మడుగు వలస గొత్తికొయ గ్రామాలలో నివసించే ఆదీవాసి ప్రజలకు వేములూరు గ్రామంలో అశ్వాపురం









పోలీసుల ఆధ్వర్యంలో రోటరీ క్లబ్,భద్రాచలం వారి సహకారంతో ఈ రోజు ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ వైద్య శిబిరాన్ని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ప్రారంభించారు.మొత్తం 07 గుత్తికోయ గ్రామాల నుంచి సుమారు 400 కుటుంబాలకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది.నిపుణులైన వైద్యులచే వైద్య చికిత్సలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.అనంతరం అక్కడ ఉన్న యువతకు వాలీబాల్ కిట్లను అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ జిల్లాలోని మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే ఆదివాసి ప్రజల సంక్షేమం కోసం జిల్లా పోలీసు శాఖ తరపున ఎల్లప్పుడూ కృషి చేస్తున్నామని తెలిపారు.ఇందులో భాగంగానే తెలంగాణచత్తీస్గడ్ రాష్ట్రాల సరిహద్దు గ్రామాలలోని ఆదీవాసి ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో ఉంచుకొని కూడా పోలీసుల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు.వాతావరణంలో మార్పుల కారణంగా దోమలు అధికమై మలేరియా,డెంగ్యూ లాంటి విషజ్వరాలు ప్రబలే ప్రమాదం ఉంటుంది కాబట్టి ప్రతి ఒక్కరు తమ చుట్టుప్రక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.నిషేధిత సిపిఐ మావోయిస్టులు తమ మనుగడ కోసం ఆదివాసి ప్రాంతాలు అభివృద్ధి చెందకుండా అడ్డుకుంటున్నారని అన్నారు.అభివృద్ధి నిరోధకులుగా మారిన నిషేధిత మావోయిస్టులకు సహకరించవద్దని,మావోయిస్టుల గురించి ఏదైనా సమాచారం తెలిస్తే వెంటనే పోలీసువారికి సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.గ్రామంలోకి ఎవరైనా కొత్త వ్యక్తులు ప్రవేశిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు.ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే యువతీ,యువకులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకొని తమ తల్లిదండ్రులకు ఈ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.ఈ మెడికల్ క్యాంపు ఏర్పాటుకు సహకరించిన రోటరీ క్లబ్ వారికి,వైద్య బృందానికి మరియు అశ్వాపురం పోలీస్ అధికారులకు ఈ సందర్భంగా ఎస్పీ గారు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ వైద్య శిబిరంలో పాల్గొని వైద్య సేవలు అందించిన వైద్యులను సన్మానించారు.అనంతరం వైద్య శిబిరంలో పాల్గొన్న వారితో ఎస్పీ గారు సహపంక్తి భోజనం చేశారు.అనంతరం మారుమూల గ్రామాలైన మనుబోతులగూడెం మల్లయ్య గుంపు గుత్తి కోయ గ్రామాలను ఎస్పీ గారు సందర్శించారు.ఈ కార్యక్రమంలో మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి,ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు,అశ్వాపురం సీఐ అశోక్ రెడ్డి,ఎస్సైలు తిరుపతి రావు,రవుఫ్ మరియు రోటరీ క్లబ్ ప్రెసిడెంట్,భద్రాచలం బాలాజీ గారు తదితరులు పాల్గొన్నారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ**

## వనంలో సందడి చేసిన ఆర్యవైశ్యులు

### - సత్యనారాయణ స్వామి వ్రతం కార్తీక మాస పూజలు



జూలూరుపాడు, నవంబర్ 24 - ప్రభాతవార్త:

కార్తీక మాసాన్ని పురస్కరించుకొని ఆదివారం మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సంతాన వేణుగోపాలస్వామి ఆలయం ప్రక్కన ఉన్న కూరపాటి కృష్ణారావు మామిడి తోటలో కార్తీక వన సమారాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ఆర్యవైశ్య సోదరులు వ్యాపార సముదాయాలు మూసివేసి ఉదయం నుండి సాయంత్రం వరకు వనంలో సందడి చేశారు కార్తీకమాస పూజలు గోత్రనామాలు అనంతరం సత్యనారాయణ స్వామి వ్రతాన్ని ఆచరించారు శివునికి అభిషేకాలు చేశారు. సంఘ సభ్యుల సహకారంతో మండల అధ్యక్షుడు ఉడత వెంకటేశ్వర్రావు ఆధ్వర్యంలో నిర్వహించిన వన సమారాధన కార్యక్రమంలో ఆర్యవైశ్య సోదర సోదరీమణులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు

## పాత పాల్వంచ మైసమ్మతల్లి దేవాలయంలో ఘనంగా అయ్యప్పస్వామి పడి పూజామహోత్సవం



పాల్వంచ టౌన్, నవంబర్ 24 - ప్రభాతవార్త:

పాత పాల్వంచ గడియకట్టలోని మైసమ్మతల్లి దేవాలయంలో శనివారం రాత్రి అయ్యప్పస్వామి పడి పూజను ఘనంగా నిర్వహించారు. పూజారులు పురాణం రామప్పశాస్త్రి, పురాణం పవన్ శాస్త్రి ఆధ్వర్యంలో అయ్యప్పస్వామికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. పడి పూజా కార్యక్రమాల్లో డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు, సతీమణి విమలాదేవి దంపతులు పాల్గొని, పూజలు చేశారు. గురుస్వామి మల్లెల నాగేంద్రం స్వామి ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి భాజాగీతాలు ఆలపించారు. మహిళలు, స్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మైసమ్మతల్లి దేవాలయం కమిటీ భాద్యులు మసనం శరత్, వంగా రమేష్, కోసూరి కిరణ్, మంగ్యా, మల్లేష్, కిలారి సుజాత, అపర్ణ, శిరీష, రాజ్యలక్ష్మి, రాఘవమ్మ, సీతమ్మ, ప్రజలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## జేవీవీ గోడపత్రిక ఆవిష్కరణ



కొత్తగూడెం ఎడ్యుకేషన్, నవంబర్ 24 - ప్రభాతవార్త:

జనవిజ్ఞాన వేదిక భద్రాద్రి కొత్తగూడెంజిల్ల శాఖ అధ్వర్యంలో వారి కార్యాలయమందు డార్విన్ పరిణామ సిద్ధాంత ప్రచారోద్యమ గోడపత్రిక ఆవిష్కరణ జరిగినది. రాష్ట్ర శాఖ ఉపాధ్యక్షులు ఆర్.వెంకటేశ్వరరావు, ప్రత్యేక ఆహ్వానితులు ఎ.కస్తూరి జిల్ల ప్రత్యేక ఆహ్వానితులు కె.నాగేశ్వరరావు ప్రధాన కార్యదర్శి మోహనరావు పాల్గొన్నారు. మానవుని రూపం వివిధ దశలవారీ రూపాంతరం చెంది నేటి పరిస్థితి ఏర్పడిందని ఈ భూమండలంలోని సకల జీవరాశులు వివిధ దశలలో రూపాంతరాలు చెంది ఈ దశకు వచ్చాయని డార్విన్ సిద్ధాంతం తెలియజేసిందని అన్నారు. ఏదో అతీత శక్తి మానవుల ప్రస్తుత రూపంతో జన్మించేలా చేసిదనేది అవాస్తవమన్నారు. ఇంకా ఈ సమావేశంలో మండల బాధ్యులు పాల్గొని సందేశాలిచ్చారు. వందన సమర్పణ తో కార్యక్రమం ముగిసింది

## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

### - సీఎంను కలిసిన ఎమ్మెల్యే కూనంనేని



కొత్తగూడెం, నవంబర్ 24 - ప్రభాతవార్త:

జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలతోపాటు ఇందిరమ్మ గృహాలు మంజూరు చేయాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఫోర్త్ ఎస్టేటుగా, ప్రభుత్వానికి, ప్రజలకు వారిదిగా పనిచేస్తూ చాలీచాలని వేతనాలతో జీవనం సాగిస్తున్న జర్నలిస్టులకు నిలువనీడలేని పరిస్థితులు నెలకొన్నాయని, వీరుకు గూడు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. సాధ్యమైనంత త్వరలో ఇండ్ల స్థలాలు కేటాయించాలని ముఖ్యమంత్రిని కోరానని, తన విజ్ఞప్తిపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని, త్వరలో చర్యలు చేపడతామని హామీ ఇచ్చారని తెలిపారు.

## ప్రభుత్వ పథకాలను ప్రజల్లో ప్రచారం చేయాలి

పాల్వంచ టౌన్, - ప్రభాతవార్త:

కాంగ్రెస్ ప్రభుత్వం గత ఒక సంవత్సరం పాలనలో చేపట్టిన ప్రభుత్వ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లో ప్రచారం చేయాలనీ డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ప్రజాపాలన విజయోత్సవ కళాయాత్ర ద్వారా ప్రభుత్వ పథకాలను ప్రచారం చేపట్టడానికి కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా ఆదివారం పాల్వంచ మండలం పరిధిలోని జగన్నాధపురంలో తెలంగాణా సాంస్కృతిక సారధి కళాకారుల వాహన ప్రచారాన్ని కొత్వాల ప్రారంభించారు. కొత్వాల మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్నీ వర్గాల ప్రజలకు, రైతులకు, మహిళలకు అనేక సంక్షేమ పథకాలు చేపట్టడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు, కళాకారులు ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కొత్వాల కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, మాజీ



శ్రీగిరిది యర్రంశెట్టి ముత్తయ్య, నందా నాయక్, కాంగ్రెస్ నాయకులు కోండం పుల్లయ్య, చాడపల్లి వెంకటనారాయణ, బానోత్ బాలాజీ నాయక్, గంధం నర్సింహారావు, సాంస్కృతిక సారధి కళాకారుల టీం లీడర్ కాంపల్లి బాబు, అలవాల కృపానందం, గోవిందా గురవయ్య, షేక్ ముస్తా, మిట్టపల్లి నరేందర్,స్నేహ,కౌసర్, పాల్గొన్నారు.

# నాయకుల రాకతో సందడిగా "వన"భోజనాలు

## కమ్మ, కాపు, రెడ్డి, బ్రాహ్మణ సామాజిక వర్గాల వనభోజనాలు హాజరైన మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాం రెడ్డి, ఉదయభాను, ఆర్ జె సి కృష్ణ







*మధిర నవంబర్ 24 ప్రభాత వార్త*

కార్తిక మాసాన్ని పురస్కరించుకొని ప్రతి ఏడాది వివిధ సామాజిక వర్గాల నిర్వహించుకునే వనభోజనాల కార్యక్రమం ఆదివారం మధిరలో కొనసాగాయి. కమ్మ, రెడ్డి, కాపు, బ్రాహ్మణ సామాజిక వర్గాలు కార్తీక వనభోజనాల కార్యక్రమాన్ని మండల పరిధిలోని ఆత్కూరు గ్రామ పరిధిలో ఉన్న మామిడి తోటల్లో నిర్వహించారు. రెడ్డి సామాజిక వర్గం నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రఘురాం రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వీరికి సామాజిక వర్గం నాయకులతోపాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ కోటరాంబాబు, ఐలూరి వెంకటేశ్వర్ రెడ్డి, దేవిశెట్టి రంగా తదితరులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ, ఇందిరమ్మ రాజ్యంలో అన్ని వర్గాలకు ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతాయని, రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచేలా ప్రభుత్వం ప్రణాళికలతో ముందుకు వెళుతున్నదని అన్నారు. అన్ని వర్గాల ప్రజల ఆశీస్సులు కాంగ్రెస్ పార్టీకి ఎల్లవేళలా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. కాపు సామాజిక వర్గం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి జగ్గయ్యపేట మాజీ ఎమ్మెల్యే సామినేని ఉదయభాను, టీఆర్ఎస్ జిల్లా నాయకులు ఆర్ జె సి కృష్ణ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వీరికి పెద్ద ఎత్తున కాపు సామాజిక వర్గం నాయకులు, వివిధ పార్టీలో ఉన్న వారు రాజకీయాలకతీతంగా ఘన స్వాగతం పలికారు. కమ్మ సామాజిక వర్గం నిర్వహించిన కోన సమారాధనలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు మల్లాది హనుమంతరావు చేకూరు శేఖర్ బాబు తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. బ్రాహ్మణ పరిషత్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి సాంప్రదాయ వైదిక వృత్తిలో వివిధ హోదాల్లో పనిచేస్తున్న వారు, పలు ఆలయాలు అర్చకులు, కుటుంబ సమేతంగా హాజరై శాస్త్రోక్తంగా సత్యనారాయణ స్వామి పూజలు నిర్వహించి వనభోజనాలు కొనసాగించారు. సామాజిక వర్గాల వారీగా జరిగిన కార్తీక వన సమారాధనలు ఆయా సామాజిక వర్గాల ఆధిపత్యాన్ని వెల్లడించేదిగా ఏ వర్గానికి ఆ వర్గం వారు దీటుగా వారి వారి కుటుంబాలను ఆహ్వానించడం, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం కనిపించింది.

## బ్రాహ్మణుల కార్తీక మాస సమారాధన



*కొత్తగూడెం టౌన్, నవంబర్ 24 - ప్రభాతవార్త:*

బ్రాహ్మణుల కార్తీక మాస సమారాధన రైటర్ బస్తి లోని గణేష్ టెంపుల్ ఆవరణలో జరిగినది. ముఖ్య అతిథి గా విచ్చేసిన గౌరవ శాసన సభ్యులు శ్రీ సాంబశివరావు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.బ్రాహ్మణలెప్పుడూ సమాజహితమే కోరుకుంటారని, సమ సమాజ స్థాపన కోసం పోరాడిన బ్రాహ్మణ ప్రముఖుల ను ఈ సందర్భంగా గుర్తుచేశారు. సర్వదేవభట్ల, పర్సా, మంచికంటి, శేషగిరావు, విఠల్ రావు, నర్సింహారావు గార్ల త్యాగాలు చిరస్మరణీయమని తెలిపారు. ప్రస్తుత పరిస్థితులలో బాగా వెనుకబడిన సామాజిక వర్గాల లో బ్రాహ్మణులు



కూడా ఉన్నారని, వారిలో పేదవారికి తాను అండగా ఉంటానని హామి ఇచ్చారు. స్థలం ఉన్న పేదవారికి ఇల్లు కట్టుకోవడంలో ప్రభుత్వ సాయం లభించేట్లు ప్రయత్నం చేస్తానని సభ్యుల హర్షధ్వానాల మధ్య హామి ఇచ్చారు.ప్రముఖ నాయకులు శ్రీ సాబిర్ పాషా గారు మాట్లాడుతూ సమ సమాజం కోరుకునే బ్రాహ్మణ సామాజిక వర్గానికి తమ మద్దతు ఉంటుందని తెలిపారు.తదనంతరం బ్రాహ్మణ సమాఖ్య నూతన కార్యవర్గ ప్రతినిధులు సాంబశివరావు ను సత్కరించారు.

## నేడు జాస్తిపల్లిలో అయ్యప్పల ఇరుముడి

*కామేపల్లి, నవంబర్ 24 ప్రభాతవార్త:*

జాస్తిపల్లి గ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవాలయంలో సోమవారం ఉదయం 6గంటల 11నిమిషాలకు అయ్యప్ప భక్తుల ఇరుముడి మహోత్సవం నిర్వహిస్తున్నట్లు మొండ్రు పుల్లయ్య గురుస్వామి ఆదివారం తెలిపారు.దేవుండ్ల బాబు గురుస్వామి, ఎర్రబోయిన అచ్యుతరావు గురుస్వామి, చిట్టిమల్ల భాస్కర్ గురుస్వామి, బుజ్జి ఉపేంద్ర గురుస్వామిల సారథ్యంలో ఇరుముడి మహోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.అయ్యప్ప భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ ఇరుముడి మహోత్సవాన్ని విజయవంతం చేయాలని పుల్లయ్య గురుస్వామి కోరారు.

## అయ్యప్ప భక్త బృందం శబరిమల యాత్ర



*మధిర నవంబర్ 24 ప్రభాతవార్త*

41 రోజులు కఠినదీక్షతో అయ్యప్ప మాలను ధరించిన అయ్యప్పలు ఆదివారం ఇరుముడిని ధరించి స్వామిని దర్శించేందుకు శబరిమల బయలుదేరి వెళ్లారు. స్థానిక లడక్ బజారులోని శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో గురు స్వామి చెరుపల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో అత్యంత వైభవముగా ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అయ్యప్పస్వామి దీక్షాపరులకు పూలమాలలు సమర్పించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అయ్యప్ప ఆలయంలో ఇరుముడి కట్టుకొని శబరిమలైలోని అయ్యప్ప స్వామి దర్శనం చేసుకునేందుకు దేవాలయం వద్ద నుండి బయలుదేరిన అయ్యప్పలు రైల్వే స్టేషన్ వరకు తాళాలతో భారీ ఎత్తున ఊరేగింపు నిర్వహించారు.

## చిలుకూరు మీదుగా విజయవాడ కు బస్సు

*మధిర నవంబర్ 24 ప్రభాతవార్త*



మధిర ఆర్టీసీ డిపో నుండి కొత్తగా చిలుకూరు మీదుగా విజయవాడకు సర్వీసును నడుపుతున్నట్లు డిఎం శంకర్రావు తెలిపారు. ఆదివారం బస్టాండ్ నుండి కొత్తగా సర్వీసులు సిబ్బందితో కలిసి ఆయన ప్రారంభించారు.ఈ బస్సు ఉ. 8:30 గంటలకు డిపోలో బయలుదేరి దెందుకూరు, చిలుకూరు, వెల్లంకి పొన్నవరం, కంచికచర్ల మీదుగా విజయవాడ కు ఉ 10:15 గం చేరుకుంటుందన్నారు. అలాగే తిరుగు ప్రయాణంలో సా. 06:30 గం.లకు విజయవాడ లో బయలుదేరి, ఇదే మార్గం మీదుగా మధిర కు రా.08:15 గం.లకు చేరుకుంటుంది. ఈ నూతన బస్సు సర్వీసును ఆ ప్రాంత ప్రజలు వినియోగించుకోవలసినదిగా డిపో మేనేజర్ ప్రజలను ప్రయాణికులను కోరారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## 100 ఏళ్లుగా పేదల పక్షాన పోరాడిన సిపిఐ



*బోనకల్: ప్రభాతవార్త ,*

100 ఏళ్లుగా పేదల పక్షాన పోరాడిన సిపిఐకి ఘనమైన చరిత్ర ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ అన్నారు. మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం ముమ్మురంగా అదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పోటు ప్రసాద్ మాట్లాడుతూ.. భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకొని డిసెంబర్ 26న శతాబ్ద ఉత్సవాలకు సన్నద్ధమవుతుందని అన్నారు. ఈ నేపథ్యంలో శ్రామిక ప్రజల దళిత, బహుజనుల, బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం, సమ సమాజ స్థాపన ఏర్పడాలని, సమాజంలో కుల వివక్షత, ఆర్థిక, సాంఘిక, అసమానతలు తొలిగి పోవాలని పోరాటాలు చేస్తుందని అన్నారు. వందేళ్లలో ఎన్నో చారిత్రాత్మక పోరాటాలు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబించినప్పుడల్లా సిపిఐ ప్రజల పక్షాన నిలిచిందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబించినప్పుడల్లా సిపిఐ ప్రజల పక్షాన నిలబడి పాలకుల మెడలు వచ్చిందన్నారు. దేశంలో కోట్లాది మందికి భూ పోరాటం ద్వారా భూములు పంచామని, కార్మికుల కోసం కార్మిక హక్కుల సాధించామని తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం నవాబులను తరిమికొట్టి హైదరాబాద్ రాష్ట్రాన్ని దేశంలో విలీనం చేసిన ఘన చరిత్ర సిపిఐ దని ఆయన గుర్తు చేశారు. పేదలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయంటే భారత కమ్యూనిస్టు పార్టీ పోరాట ఫలితమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సింగు నరసింహారావు, తోట రామాంజనేయులు, రావి శివరామకృష్ణ, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గాదె లక్ష్మీ నారాయణ, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, సిపిఐ గ్రామ కార్యదర్శి గుడిదె కృష్ణ, మండల నాయకులు మందడపు వెంకటేశ్వరరావు, వంగాల నరసింహ, మడుపల్లి వెంకటేశ్వర్లు, గుడిద నాగేశ్వరరావు, మడుపల్లి పెద్ద వెంకటేశ్వర్లు, చావా గోపాలకృష్ణ, వంగాల శివపార్వతి, భూక్యా చిరంజీవి, రావుల వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 1న పెరెడ్ గ్రౌండ్ లో మాలల సింహం గర్జన

*బోనకల్: ప్రభాతవార్త ,*

హలో మాల ఛలో హైదరాబాద్ మధిర నియోజకవర్గ ఇన్చార్జ్ లింగాల రవికుమార్ బోనకల్ మండల కన్వీనర్ బందెల ముత్తయ్య బోనకల్. ప్రభాతవార్త, డిసెంబర్ 1వ తేదిన సికింద్రాబాద్ పెరెడ్ గ్రౌండ్ లో నిర్వహించబడు మాలల సింహ గర్జన యధావిధిగా జరుగుతుందని తెలియజేస్తున్నాము. ఈ విషయంలో కొంతమంది చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దు అని విజ్ఞప్తి. అనగా 23112024 నాడు వచ్చిన తప్పుడు వార్తను నమ్మకండి వారు తెలియజేశారు. డిసెంబర్ 1న పెరెడ్ గ్రౌండ్ లో మాలల సింహ గర్జన మాత్రమే జరుగుతుంది అని వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కన్వీనర్ బందెల ముత్తయ్య, తెలియజేశారు.

## మండల నూతన మాల మహానాడు కమిటీ



మండల అధ్యక్షులుగా మర్సకట్ల సంజీవరావు ప్రధాన కార్యదర్శిగా కటికల శ్యాంబాబు , ఉపాధ్యక్షులుగా నిమ్మ తోట రవికుమార్, కొట్టే సునీల్ కుమార్, గుజ్జర్లపూడి వినయ్ , ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో మాల మహానాడు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టర్ల వరద బిల్లులో 30శాతం కోత

### 70 చెల్లించేందుకు కమిషనర్ అంగీకారం

### వార్త ఎఫెక్ట్..

ఖమ్మం కార్పొరేషన్ నవంబర్ 23 ప్రభాతవార్త

మున్నేరు వరదలు. కాంట్రాక్టర్లకు ముడుపుల వరాలు అనే శీర్షిక వార్త దినపత్రికలో ప్రచురితం కావడంతో ఖమ్మం కమిషనర్ అభిషేక్ అగస్త్య 30 శాతం కోత విధించి 70 శాతం చెల్లించేందుకు అంగీకరించారు. వివరాల్లోకి వెళితే ఇటీవల సంభవించిన మున్నేరు వరదల వలన వరద బాధితుల కోసం పునరావాస ఏర్పాట్లుతో పాటు వారికి భోజన వసతి, పరిసరాల పరిశుభ్రత కోసం మున్సిపల్ కాంట్రాక్టర్లకు పనులను అప్పగించారు. ఈ పనుల్లో భారీగా అక్రమాలు జరిగాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. భోజనాల కోసంల. రూ 1.57 కోట్లు ఖర్చు చేసినట్లు బిల్లులు రావడంతో కమిషనర్ తన పరిధిలో విచారణ చేపట్టి 30 కోత విధించారు. అంటే రూ 90 లక్షలు వారం రోజుల్లో చెల్లించే అవకాశం ఉందని తెలుస్తుంది.

### కార్పొరేషన్ కు మున్నేరు ఫ్లైడ్ రిలీఫ్ ఫండ్ రూ 3 కోట్లు విడుదల

ఆగస్టు నెలలో కురిసిన భారీ వర్షాల వలన



మున్నేరు వరదలు.. కాంట్రాక్టర్లకు..

ముడుపుల వరాలు

మున్నేరు పరివాహా ప్రాంతాలైన దానవాయిగూడెం, రామన్నపేట, బొక్కల గడ్డ, మోతి నగర్, ప్రకాష్ నగర్, పద్మావతి నగర్, మున్నేరు పరివాహా ప్రాంతాలైన కాలనీ ప్రాంతాలు మునిగిపోవడంతో ఆ ప్రాంత ప్రజలను పునరా వాస కేంద్రాలకు తరలించారు. పునరావాస కేంద్రాల్లో వరద బాధితులకు భోజన వసతి, పరిసరాల పరిశుభ్రత కోసం కొందరు కాంట్రాక్టర్లకు పనులను అప్పగించారు. ఈ పనుల అమలులో భారీగా అవకతవ కలు జరిగినట్లు ఆరోపణలు వెల్లువేత్తాయి. ఫ్లెడ్ రిలీఫ్ కింద వారం క్రితం రాష్ట్ర ప్రభుత్వం ఖమ్మం కార్పొరేషన్ కు రూ 3 కో ట్లు విడుదల చేసింది. ఈ రూ 3కోట్ల వ్యయంతో కాంట్రాక్టర్ల బిల్లులతోపాటు, సీసీ రోడ్లు, వీధి దీపాలు తదితర మౌలిక వసతుల కోసం మున్సిపల్ అధికారులు వచ్చిన నిధుల్లో రెండు భాగాలు వీధి దీపాలు, సీసీ రోడ్ల వంటి పనులకు ప్రతిపాదన చేశారు. ఈ విషయం తెలుసుకున్న కాంట్రాక్టర్లు అధికారులను అడ్డగించినట్లు క్రియేట్ చేసినట్లుగా ప్రచారం జరుగుతుంది.

### వారం రోజుల్లో వరద బిల్లులు చెల్లింపు : కమిషనర్ అభిషేక్ అగస్త్య



మున్నేరు వరద ఫ్లడ్ రిలీఫ్ నిధులు వారం రోజుల క్రితం ఖమ్మం కార్పొరేషన్ కు రూ 3కోట్లు వచ్చాయని, వరద బిల్లుల కింద కాంట్రాక్టర్లకు 70 శాతం బి ల్లులను వారం రోజుల్లో చెల్లించనున్నట్లు కమిషనర్ అభిషేక్ అగస్త్య ప్రభాతవార్త కు తెలిపారు. కాంట్రాక్టర్లు బిల్లులు అదనంగా పెట్టినందున రూ 1.50 కోట్లకు గాను రూ 90 లక్షలు చెల్లించనున్నట్లు కమిషనర్ తెలిపారు. ఇప్పటికే మున్సిపల్ కార్యాలయంలో దిద్దుబాటు చర్యలు చేపట్టామని, త్వరలోనే చక్కదిద్దుతానని కమిషనర్ తెలిపారు.



## రాఘవరావు కుటుంబానికి మంత్రి పొంగులేటి పరామర్శ

ఖమ్మం కార్పొరేషన్ నవంబర్ 24 ప్రభాత వార్త

తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యక్తిగత సహాయకుడు (పీఏ) కొమరగిరి రాఘవరావు తండ్రి కొమరగిరి రంగారావు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ చనిపోయారు. ఈ నేపథ్యంలో వారి కుటుంబాన్ని మంత్రి పొంగులేటి పరామర్శించారు. చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆత్మకు శాంతి కలగాలని దేవున్ని ప్రార్థించారు. పరామర్శించిన వారిలో పొంగులేటి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ దయాకర్ రెడ్డి పాల్గొన్నారు

## నేడే ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమం

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం, నవంబర్ 24, ప్రభాతవార్త

నేడు మధిర పట్టణములో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమం చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తవుతున్న నేపథ్యంలో ప్రజాపాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందని, ఇందులో భాగంగా నేడు మధిర పట్టణం మునిసిపల్ రోడ్ లోని వర్తక సంఘ భవనంలో జయ జయహే ప్రజా పాలన కార్యక్రమం చేపడుతున్నట్లు ఆయన అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ సంగీత, నాటక అకాడమీ చైర్ పర్సన్ ప్రొ. ఆలేఖ్య పుంజాలా చే సాంస్కృతిక కార్యక్రమాలు సాయంత్రం 6 గంటల నుండి నిర్వహించనున్నట్లు, ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# యాదవ కురుమల ఐక్యత ద్వారానే రాజ్యాధికారం

### యాదవ వన సమారాధన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

### అఖిలభారత యాదవ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి అయినవోలు రమేష్ యాదవ్

ఖమ్మం అర్బన్ నవంబర్ 24 ప్రభాతవార్త

యాదవ, కురుమల ఐక్యత ద్వారానే రాజ్యాధికారం సిద్ధిస్తుందని, కాంగ్రెస్ పార్టీకివెన్నుదన్నుగా గొల్ల కురుమలు నిలిచారని,బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి, ఇవ్వాలని ఖమ్మం జిల్లా నుంచి మేకల మల్లిబాబు యాదవ్ కు కార్పొరేషన్ చైర్మన్ ఇవ్వాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు.రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికలలో గొల్ల కురుమలకు ప్రాతినిధ్యం కల్పించాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, అఖిలభారత జిల్లా యాదవ మహాసభ గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్,



జాతీయ ప్రధాన కార్యదర్శి రమేష్ యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం యాదవ కురుమల వనసమారాధన కార్యక్రమం చెరుకూరి వారి తోటలో ఘనంగా జరిగింది. వేలాదిమంది గొల్ల కురుమ సోదర సోదరీమణులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బీర్ల ఐలయ్య మరియు వక్తలు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా గలిగిన గొల్ల కురుమలకు రాజకీయంగా ప్రాతినిధ్యం కలగడం లేదని, ఎంతో ఘన చరిత్ర కలిగిన కురుమ యాదవులను నిర్లక్ష్యం చేస్తే గత ప్రభుత్వానికి జరిగిన గతే పడుతుందని, అతి తక్కువజనాభా కలిగినఅగ్రవర్ణాల వారుపదవులు అనుభవిస్తు న్నారని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలోతమకు ప్రాతినిధ్యం కలిగించాలని, ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇతర రాష్ట్రాల్లో యాదవులు దేశ రాజకీయాల్ని ప్రభావితం చేస్తున్నారని ఇక్కడ అంతకంటే ఎక్కువ జనాభా ఉన్నప్పటికీ మనం ప్రభావితం చేయలేకపోతున్నామని. ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్క గొల్ల కురుమ పార్టీల కతీతంగా, రాజకీయాలకతీతంగా ఐక్యంగా ఉండి మన హక్కులను సాధించుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కొమురెల్లి మల్లన్న దేవస్థానం మాజీ చైర్మన్ సంపత్,సంగ్నెని రెడ్డి సుందర్ రాజు,గొర్ల యశ్వంత్ యాదవ్, పుచ్చకాయల వీరభద్రం దుబాకుల శ్రీనివాస్, దుబాకుల వెంకటేశ్వర్లు, లోడిగ వెంకన్న, గంగదేవుల లోకేష్,వాక దాని పుల్లారావు, పుచ్చకాయల వెంకటేశ్వర్లు, తెల్లబోయిన రమణ, బమ్మిడి శ్రీనివాస్, బండారు ప్రభాకర్, సత్తి వెంకన్న, పొదిల సతీష్,కనక బండి విజయలక్ష్మి, ఎనుముల రుక్మిణి,కృష్ణవేణి, గుమ్మ సైదులు పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### -ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు

చర్ల, ప్రభాతవార్త :



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు రైతులకు సూచించారు. ఆదివారం చర్ల మండల పరిధిలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్)లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఎమ్మెల్యే వెంకట పీఏసీఎస్ చైర్మన్, పాలకవర్గ సభ్యులు, సంబంధిత అధికారులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## దీవించు భద్రగిరీశా

### -భద్రాద్రి రామయ్యను అధికసంఖ్యలో దర్శించిన భక్తజనం

### -ప్రత్యేక ఏర్పాట్లను గావించిన దేవస్థాన యంత్రాంగం

### -వైభవంగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని దర్శించుకునేందుకు కార్తీక మాసంలోని ఆదివారంను పురస్కరించుకుని భక్తులు పోటెత్తారు. ఆదివారం సెలవుదినం కావడంతో అనేక మంది భక్తులు శ్రీసీతారామలక్ష్మణుల దర్శనానికై భద్రాచలం విచ్చేసారు. వీరి రాకతో భద్రాద్రి పురవీధులంతా రామనామంతో మారుమ్రోగింది. కాగా అర్చక స్వాములు ఉదయం నుండే శ్రీసీతారాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకస్వాములు వేకువ జాముననే



దేవస్థానానికి చేరుకుని శ్రీస్వామి వారి ఆలయ తలుపులు తెరిచి సుప్రభాత సేవ, విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం తంతును నిర్వహించారు. ముందుగా పవిత్ర గౌతమీ నది నుండి మేళతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ తీర్థపు బిందెలో జలాలను తీసుకుని వచ్చి శ్రీస్వామి వార్ల మూలవరులను శుభ్రపరిచారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను భక్తుల జయ జయ ధ్వానాల నడుమ బేడా మండపానికి తీసుకుని వచ్చారు. అర్చకస్వాములు కళ్యాణ తంతు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్మ్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోక్త్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిక, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతా రోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామ చంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రో చ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనం తరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణ లడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

### -భక్తులతో కిక్కిరిసిన భద్రాచలం

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆదివారం అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. అనేక మంది భక్తులు ఉదయం శ్రీస్వామి వారి సన్నిధిలో సుప్రభాత సేవ, అంతరాలయంలో అర్చన, శ్రీస్వామి వారి కళ్యాణ పాదములకు అభిషేకం (భద్రుని కోవెలలో), శ్రీస్వామి వారి మూలవరులకు సువర్ణ తులసీ అష్టోత్తర శతనామార్చన, దేవస్థానం ఆవరణంలోని శ్రీఆంజనేయ స్వామి వారి ఆలయం వద్ద శ్రీరామ రక్షా పూజ, సాయంత్రం పవళింపు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అదేవిధంగా దేవస్థానం ప్రాంగణంలోని అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారిని భక్తులు దర్శించుకున్నారు. వీరి రాకతో భద్రాద్రి శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం పరిసర ప్రాంగణం, పురవీధులు శ్రీరామ .. జయ రామ .. జయజయ రామ .. అనే నామస్మరణతో మారుమ్రోగాయి. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా భక్తులందరూ కూడా శ్రీస్వామి వారిని కన్నులారా దర్శించుకునేందుకు దేవస్థాన అధికారులు, సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లను నిర్వహించారు. సుదూర ప్రాంతాల నుండి వాహనాలలో వచ్చే భక్తుల సౌకర్యార్థం ట్రాఫిక్ సిబ్బంది ప్రత్యేక పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేశారు. వాహనదారుల వలన పాదచారులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా పటిష్ట చర్యలు చేపట్టారు.

# జర్నలిస్టులకు మంత్రుల అభయం

**నూతన హౌసింగ్ కమిటీకి మంత్రులు పొంగులేటి, తుమ్మల ఆశీస్సులు**

**ఇళ్ల స్థలాల ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్‌కు ఆదేశాలు**





**ఖమ్మం నవంబర్ 24, ప్రభాతవార్త**

జర్నలిస్టుల చిరకాల స్వప్నం ఇళ్ల స్థలాల సాధన కోసం ఏర్పాటైన స్తంభాద్రి హౌసింగ్ సొసైటీ నూతన కార్యవర్గం, మూడు జర్నలిస్టుల యూనియన్ల సంయుక్త సహకారంతో కలిసి రాష్ట్ర రెవెన్యూ, సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని, రాష్ట్ర వ్యవసాయ చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. తొలుత రాష్ట్ర రెవెన్యూ పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని తన నివాసంలో జర్నలిస్టుల బృందం కలిసింది. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పందిస్తూ.. నూతనంగా ఎన్నికైన స్తంభాద్రి హౌసింగ్ కమిటీ సభ్యులకు శుభాశీస్సులు అందించారు. యూనియన్లకు అతీతంగా కలిసికట్టుగా పని చేసుకోవాలని, అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు వచ్చే విధంగా కలిసి పనిచేసుకోవాలని అందుకు తన సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని ఆయన భరోసా ఇచ్చారు. రెండు మూడు రోజుల్లో మరొకసారి హౌసింగ్ కమిటీతోపాటు జర్నలిస్టు యూనియన్ల నేతలతో కలిసి చర్చించుకుందాం అని, ఇళ్ల స్థలాల ప్రక్రియను మరింత వేగవంతం చేసేందుకు తన సహకారం ఎల్లవేళలా ఉంటుందని జర్నలిస్టులకు మంత్రి భరోసానిచ్చారు ..ఆదివారం బాల పేటలోని ఓ మామిడి తోటలో వన మహోత్సవ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర వ్యవసాయ చేనేత శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావును నూతనంగా ఏర్పాటు అయిన స్తంభాద్రి హౌసింగ్ సొసైటీ నూతన కార్యవర్గం, మూడు జర్నలిస్టుల యూనియన్ నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పందిస్తూ... ..జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు సాధించాలన్న సంకల్పాన్ని హౌసింగ్ సొసైటీ నూతన కార్యవర్గం సమిష్టిగా కృషి చేయాలని అందుకు జర్నలిస్టుల యూనియన్లు సమిష్టిగా కలిసి రావడం అభినందనీయమని పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన హౌసింగ్ కమిటీ కార్యవర్గాన్ని మంత్రి శుభాశీస్సులు అందజేశారు ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి జర్నలిస్టుల ఇళ్ల స్థలాల ప్రక్రియను మరింత వేగవంతం చేసేందుకు మీ సహాయ సహకారం కావాలని అభ్యర్థించారు. అందుకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పందిస్తూ.. ప్రభుత్వం ఏదైతే జర్నలిస్టులకు మాట ఇచ్చిందో ఇచ్చిన మాటను నిలుపుకుంటామని, సొసైటీ సభ్యులు ఎటువంటి భేషజాలకు పోకుండా యూనియన్ల సహకారంతో ముందుకు వెళ్లాలని, అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇళ్ల స్థలాలు దక్కే విధంగా సమిష్టిగా కలిసి పని చేయాలని సూచించారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఫోన్ చేసి జర్నలిస్టుల స్థలాల ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని, ఎక్కడ ఇటువంటి ఆటంకాలు లేకుండా త్వరితగతిన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రులకు జర్నలిస్టు నేతలు కృతజ్ఞతలు తెలియజేశారుఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జే ఐజేయు రాష్ట్ర కార్యదర్శి కట్టెకోల రామనారాయణ, జిల్లా అధ్యక్ష లు వనం వెంకటేశ్వర్లు, టి యు డబ్ల్యూ జే టి జే ఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి, ఫెడరేషన్ జిల్లా నాయకులు రాము, స్తంభాద్రి హౌసింగ్ కమిటీ అధ్యక్షులు కనకం సైదులు, కమిటీ కోశాధికారి వెన్నబోయిన సాంబశివరావు, ఉపాధ్యక్షులు మైస పాపారావు, పలువురు డైరెక్టర్లు పివి సత్యనారాయణ, బత్తిని వాసు, అలస్యం అప్పారావు ,కో అప్షన్ మెంబర్ ప్రశాంత్ రెడ్డి, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు సీనియర్ పాత్రికేయులు నల్లజాల వెంకట్రావు, లింగయ్య, పొన్నం శ్రీధర్ ,మామిడాల భూపాల్ రావు ,మహేందర్, టి యు డబ్ల్యూ జే టి జె ఎఫ్ నాయకులు వెంకట రమణ, అమ్మకవరపు కోటేశ్వర రావు, జగదీశ్ , రజీనికాంత్, రాఘవ, చక్రవర్తి ,జానిపాష, నాగరాజు, సాయి, బిక్కీగోపి, వెంకటకృష్ణ, ఉమేశ్ ,రవి, మహిళ జర్నలిస్టులు భారతి, ఈశ్వరి టియుడబ్ల్యుజె (ఐజెయు) రాష్ట్ర కమిటి సభ్యులు మాటేటి వేణుగోపాల్ రావు, నాయకులు మైనోద్దిన్, జనార్ధనాచారి, నామ పురుషోత్తం, సత్యనారాయణ, ఏలూరి వేణు, చెరుకుపల్లి శ్రీనివాస్, కళ్యాణ్, రమేశ్, గోపాల్ రావు, అర్బన్ ప్రసాద్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# మైసూరులో ఘనంగా భద్రాద్రి రామయ్య కళ్యాణం



**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**

కర్ణాటక రాష్ట్రంలోని మూసూర్‌లో భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం ఘనంగా జరిగింది. శ్రీస్వామి వారి ప్రచా౦రథంలో మైసూర్ వచ్చిన ప్రచార మూర్తులకు మైసూరు వాసులు నీరాజనం పలికారు. ప్రత్యేకంగా అలంకరించిన కళ్యాణమండపంలో స్వామి వారిని అలంకరించారు. ఈ సందర్భంగా భద్రాద్రి దేవస్థాన అర్చకులు కళ్యాణ తంతులో భాగంగా శ్రీస్వామి సహస్త్ర నామార్చన, విశ్వక్సే నపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహా సంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుము హూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశా సనం తో కళ్యాణ తంతు ముగిసింది. వేదపండి తుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులక రించి పోయారు. కాగా కార్యక్రమంలో భద్రాచలం శ్రీసీతా రామ చంద్ర స్వామి వారి దేవస్థాన కార్య నిర్వహణాధికారి ఎల్.రమాదేవి, అర్చక స్వా ములు ఎస్‌టీజీ కృష్ణమాచార్యులు, కోటి విష్ణు వర్ధనా చార్యులు, అమరవాది కృష్ణమా చార్యులు (శ్రీకాంత్), అమరవాది వెంకట రామన్, వెంకటాచార్యులు, వేదపండితులు వరప్రసాద్ పాల్గొన్నారు.

## ఘనంగా ఆర్యవైశ్య వన సమారాధన

**ఖమ్మం అర్బన్ నవంబర్ 24 ప్రభాతవార్త**

ఖమ్మం నగరంలోని గొల్లగూడెం చెరుకూరి తోటలో ఆర్య వైశ్య వన సమారాధన ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా గోపూజ, సత్యనారాయణ స్వామి వ్రతతో పాటు సంస్క ృతిక కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు, చిన్నపిల్లలకు ప్రత్యేక గేమ్స్ ఏర్పాటు చేశారు. గెలుపొందిన వారికి గిఫ్టను అందజేశారు. కార్యక్రమంలో సుమారు 12000 మంది ఆర్య వైశ్యులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ఆహ్వాన కమిటీ శ్రీ చిన్ని కృష్ణారావు, శ్రీ మేళ్లచెరువు వెంకటేశ్వరరావు, శ్రీ సోమా నరసింహారావు, శ్రీ తల్లాడ రమేష్, ఖమ్మం నగర ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు శ్రీ గుమ్మడవెల్లి శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు శ్రీ గోళ్ళ రాధా కృష్ణమూర్తి, ,కార్యదర్శి రాయపూడి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.




**ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్లూరల్, ఖమ్మం రూరల్**

## ఖమ్మంలో కుల వివక్షత దారుణం

**ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక**

**జిల్లా కన్వీనర్‌భద్రునాయక్**

**ఖమ్మం, నవంబర్ 24, ప్రభాతవార్త**



మత సామరశ్యానికి చిరునామాగా ఉన్న ఖమ్మం జిల్లాలో కుల వివక్షత జాఢ్యం వెలుగుచూడడం దారుణమని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేధిక జిల్లా కన్వీనర్ బాణోత్ భద్రునాయక్ ఆదివారం ఓ ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం కరుణగిరి ప్రాంతంలోని ఒక అపార్ట్ మెంటులో మాత్రమే ఇలాంటి ఉదంతం చోటుచేసుకుందని, మరెక్కడా లేదని భావించడం తప్పని ఖమ్మంలోని చాలా ప్రాంతాలలో వెలుగు చూడని కుల వివక్షత దాగిఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎక్కడో హైదరాబాదు లేదా కరీంనగర్, నిజామాబాద్, మహబూబ్ నగర్ ప్రాంతాల్లో మాత్రమే మత కలహాలు జరగడం, కుల వివక్షత ఘటనలు చోటుచేసుకోవడం చాలా సార్లు మనం గమనించి ఆశ్చర్యపోతున్నాము. నిజానికి ఇది ఖమ్మంలో కూడా ఎప్పటినుండో కానరాకుండా జరుగుతోందని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు అంటే చిన్నచూపుకు కారణం గత దశాబ్ద కాలం నుంచి బాగా పెరిగిన బీజేపీ ప్రాభల్యం దీనిని ఖమ్మం జిల్లాలోని కుల ప్రజా సంఘాలు, వివిధ పార్టీల నాయకులు తీవ్రంగా ఖండించడమే కాకుండా, దీనిపై ఒక కార్యచరణను రూపొందించాలని కోరారు. మతతత్వ, కులతత్వ, విక్షను ప్రదర్శిస్తున్న నిందితులను కఠినంగ శిక్షించాలని డిమాండ్ చేశారు.

## బీసీ ఉద్యోగ ఉపాధ్యాయులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలి

**బి సి టి యు రాష్ట్ర అధ్యక్షులు సుంకర శ్రీనివాసరావు**

**ఖమ్మం నవంబర్ 24, ప్రభాతవార్త**



బీసీలకు ఉద్యోగ, ఉపాధ్యాయుల ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని బీసీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుంకర శ్రీనివాస్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీ ఉపాధ్యాయ సంఘం బిసిటియు ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో బిసి ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం ఐఎంఏ ఫంక్షన్ హాల్ లో జిల్లా అధ్యక్షులు రామచంద్ర రావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా బి సి టి యు రాష్ట్ర అధ్యక్షులు సుంకర శ్రీనివాసరావు మాట్లాడుతూ.. బీసీ ఉద్యోగ ఉపాధ్యాయులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాల్సి న బాధ్యత ప్రభుత్వాలపై ఉందని, సర్వీస్ లో ఉన్నత విద్య కొరకు రెండు సంవత్స రముల ఆన్ డ్యూటీ ఇవ్వాలని డిమాండ్ చేశారు బీసీ బాలికలకు రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేసి పూర్తిస్థాయిలో సీట్లు కల్పించాలని, నెల నెల ఉపకార వేతనాలు ఇవ్వాలని, బకాయిపడిన నాలుగు డిఏలను వెంటనే విడుదల చేయాలని కోరారు పి అర్ సి నివేదికను తెప్పించుకొని వెంటనే అమలుపరచాలని, 317 జీవో ప్రకారం బదిలీ అయిన ఉపాధ్యాయులను స్వస్థలాలకు పంపాలని బీసీ జనగణన ప్రకారం బీసీల జనాభా ఎంత ఉంటే దమాషా ప్రకారం అంతే మొత్తంలో రిజర్వేషన్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర బి సిటియు వర్కింగ్ ప్రెసిడెంట్లు జి. వీరప్ప..,డి. శ్రీకాంత్ , నల్లగొండ జిల్లా అధ్యక్షులు కె శంకర్ గౌడ్.. మేడ్చల్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు వై. గోపాలకృష్ణ రాష్ట్ర సలహాదారులు అరుణ , నాగమణి , సంగమేశ్వర రావు, ఎస్ శ్రీనివాస్, ఉమా మహేశ్వరి, అచ్యుతరావు, ఉప్పలయ్య శంకరయ్య పాల్గొన్నారు.

## ప్రపంచ వ్యాప్తంగా వన్ టూ బ్లడ్ డ్రైవ్ నిర్వహించడం అభినందనీయం



*కొత్తగూడెం టౌన్, నవంబర్ 24 - ప్రభాతవార్త:*
ప్రపంచ వ్యాప్తంగా వన్ టూ బ్లడ్ డ్రైవ్ నిర్వహించడం అభినందనీయమని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, డీఎస్పీ అబ్దుల్ రెహమాన్‌లు అభినందించారు. వి లవ్ యూ, రక్తం అవసరమైన పొరుగువారికి సహాయం చేయుటకు ఆరోగ్యకరమైన రక్తదానంచేసేందుకు ముందు వరుసలో ఉంటూ "ప్రపంచవ్యాప్తంగా వన్‌టూ బ్లడ్ డ్రైవ్ నిర్వహిస్తున్నదిఇంటర్నేషనల్ విలవ్ యూ ఫౌండేషన్ (ఫైర్ ఉమెన్ జాంగ్ గిల్‌జా, ఇక్కపై విలవ్ యూ),గ్లోబల్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్, జీవం పంచుకొనుట అనే ఉదాత్తమైన సేవను అభ్యసించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. ఆదివారం కొత్తగూడెం క్లబ్‌లో ఏర్పాటు చేసిన రక్తదాన్ని శిబిరాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. స్థానిక సమాజంలో రక్త కొరతను పరిష్కరించడంలో మరియు స్వచ్ఛంద, ఉచిత రక్తదాన సంస్కృతిని వ్యాప్తి చేయడంలో ఈ కార్యచరణ సానుకూల ప్రభావం చూపుతుందని భావిస్తున్నాము.విలవ్ యూ శస్త్రచికిత్స, ప్రసవం లేదా క్యాన్సర్ వంటి ప్రాణాలతో పోరాడుతున్న వారికి ఆసుపత్రులలో తగినంత రక్తాన్ని అందించడం చికిత్సకు కీలకం," మరియు"రక్తదానం అనునది మన పొరుగువారిని రక్షించడానికి కొనసాగించాల్సిన అత్యవసర కార్యచరణ, మా సభ్యులు తమ హృదయాలను సమీకరించి ఈ సారి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు". దాదాపు 250 మంది పాల్గొని రక్తదానం చేశారు. వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు. కొత్తగూడెం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ వారు వైద్య సిబ్బంది, రక్తదాన సామాగ్రి అందించి కృతజ్ఞతలు తెలిపారు. 2004 కొరియాలో ప్రారంభమైన "వన్‌టూ బ్లడ్ డ్రైవ్ అనునది ఒక వ్యక్తి యొక్క ప్రేమ సాధనతో ప్రారంభమై ప్రపంచ జీవము కాపాడే క్యాంపెయిన్, ఇప్పుడు ఇద్దరు లేదా నలుగురు పాల్గొంటున్నారు మరియు మానవాళి అందరూ పాల్గొంటారని ఆశిస్తున్నాము. ఈ సంవత్సరము 21వ వార్షికోత్సవం, 64 దేశాల నుండి 52,200 మంది రక్తదానం చేశారు. భారతదేశంలో తెలంగాణ, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, చత్తీస్ గఢ్, తమిళనాడు, ఒడిశా మరియు గుజరాత్ సహా పలు ప్రాంతాల్లో ఇది చురుకుగా నిర్వహించబడుతుంది.

## టీవీపీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా ఆదర్శ వివాహం



*కొత్తగూడెం టౌన్, నవంబర్ 24 - ప్రభాతవార్త:*
వివాహం అంటే హంగుఆర్భాటాలు కాదు, ప్రేమ ఆప్యాయతలతో కూడుకున్నదని వారి మనసులు గ్రహించి పెద్దలు వివాహాలు జరిపిస్తే ఆ జంటలు జీవితాంతం సుఖంగా జీవిస్తాయని టీవీపీఎస్ అధ్యక్షులు సతీష్ గుండపనేని అన్నారు.తెలంగాణ విభిన్న ప్రతిభావంతుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం దివ్యాంగురాలైన శారద ను సకలాంగుడైన సీతారాములు వివాహం చేసుకోవడానికి ముందుకు వచ్చినందున వారి వివాహమును తెలంగాణ విభిన్న ప్రతిభావంతుల సంఘం(టివిపిఎస్) ఆధ్వర్యంలో స్థానిక రైటర్ బస్తి పెద్దమ్మ తల్లి ఆలయంలో సాంప్రదాయబద్ధంగా నిర్వహించినారు. ఈ వివాహ జంటను కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, సిపిఐ పార్టీ రాష్ట్ర నాయకులు ఎస్ కే సాబీర్ పాషా, కాంగ్రెస్ నాయకులు నాగ సీతారాం, లయన్స్ క్లబ్ అధ్యక్షులు దస్తగిరి, మాజీ ఉపసర్పంచ్ లగడపాటి రమేష్, లయన్ జయరాం టీవీపీఎస్ ఉపాధ్యక్షులు ఖాదర్ బాబా, దివ్యాంగ ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులు జగ్గు దాసు, సంఘ లీగల్ అడ్వైజర్ అరికాల రవికుమార్, ప్రధాన కార్యదర్శి మేడి ప్రవీణ్ కుమార్, రాము, కళా బాబు రెడ్డి, సాయిబాబా, నయీమ్, కాటి నాగేశ్వరరావు, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్కను కలిసిన ఐఎన్‌టీయూసీ నాయకులు



*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్24 :*
రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీశిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ దనసరి సీతక్కను ఆదివారం మణుగూరు ఏరియా ఐఎన్‌టీయూసీ నాయకులు కలిశారు. మణుగూరులో వివాహ కార్యక్రమానికి హాజరైన మంత్రి సీతక్కను ఐఎన్‌టీయూసీ నాయకులు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కోల్‌మైన్స్ కాంట్రాక్ట్ అండ్ ఔట్‌సోర్సింగ్ లేబర్ యూనియన్ ప్రెసిడెంట్ వెలగపల్లి జాన్, బోగా రాజలింగు తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన ఆటో కార్మికులను ఆదుకునే బాధ్యత ప్రభుత్వానిదే

### - సంక్షేమ బోర్డుకు రవాణా రంగ కార్మికులు ఉద్యమించాలి



*కొత్తగూడెం టౌన్, నవంబర్ 24 - ప్రభాతవార్త:*
ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మీ పథకంతో ఉపాధి కోల్పోయి నష్టపోయిన ఆటో కార్మికులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, అందుకు తగిన చర్యలు చేపట్టడం ద్వారా కార్మికులకు భరోసా కల్పించాలని ఏఐటీయూసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గౌరవ అధ్యక్షులు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. ఏఐటీయూసీ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్‌లో ఆదివారం జరిగిన ఆటో వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) తృతీయ మహాసభకు ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. మహాలక్ష్మి పథకాన్ని స్వాగతిస్తున్నామని, ఐతే ఈ పథకంతో ఆటో, క్యాబ్ ఇతర ప్రజా రవాణాపై ఆధారపడి స్వయం ఉపాధి పొందుతున్న కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని, కుటుంబాలను పోషించుకోలేక, ఫైనాన్స్ వాయిదాలు చెల్లించలేక ఆత్మహత్యలు చేసుకుంటున్న సంఘటనలు చోటుచేసుకుంటున్నాయని అన్నారు. ఆటో కార్మికుల భృతి, జీవిత భీమా, పెన్షన్, చెలనాల నుంచి మినహాయింపు,మోటార్ వాహన చట్టం రద్దు, పన్నులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు వంటి సౌకర్యాలతో కార్మికులను ఆదుకోవాలని కోరారు. సంక్షేమ బోర్డు ఏర్పాటు కోసం రవాణారంగంలో పనిచేస్తున్న కార్మికులు కేంద్రంపై పోరాడి సాధించుకువలని పిలుపునిచ్చారు. అనాదిగా రవాణారంగా కార్మికులకు ఏఐటీయూసీనే అండగా ఉందని, ఐదు దశాబ్దాలకుపైగా కార్మికులకు ఏఐటీయూసీ యేనలేని సేవలందించింది, ఐటీయూసీతోనే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. మహాసభలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శు కంచర్ల జమలయ్య, నరాటి ప్రసాద్, సిపిఐ నాయకులు సలిగంటి శ్రీనివాస్, వి మల్లికార్జున్, నేరెళ్ల రమేష్, ఆటో యూనియన్ నాయకులు మర్రి కృష్ణ, అనిల్, హమీద్, బడుగు భాస్కర్, అబ్బులు, సత్యనారాయణ, కృష్ణ, పాషా తదితరులు పాల్గొన్నారు.

## నేడు కొత్తగూడెంకు రాష్ట్ర మంత్రి తుమ్మల

*కొత్తగూడెం, నవంబర్ 24 - ప్రభాతవార్త:*
రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం కొత్తగూడెంలో పర్యటించనున్నారు. స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుతో కలిసి చుంచుపల్లి మండలం నందతాండ నుంచి హౌసింగ్ బోర్డు కాలనీ, రాందాస్ తండా, బంజారా కాలనీ మీదుగా వికలాంగుల కాలనీవరకు రూ.1.50కోట్లతో నిర్మించనున్న బిటి రోడ్డు పనులకు ఉదయం శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం రూ. 4కోట్లతో నిర్మించిన నూతన జిల్లా గ్రంథాలయాన్ని వారి ప్రారంభించనున్నారు. అనంతరం పలు ప్రైవేటీ కార్యక్రమాల్లో వారు పాల్గొననున్నారు.




## సీపీఎం మణుగూరు మండల కార్యదర్శిగా సాంబశివరావు

### - 15మందితో నూతన కమిటీ ఎన్నిక

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్24 :*



మణుగూరు మండల సీపీఎం కార్యదర్శిగా సత్రపల్లి సాంబశివరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మణుగూరులో జరిగిన సీపీఎం మండల మహాసభలో 15 మందితో కూడిన నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆదివారం తెలిపారు. మండల నూతన కార్యదర్శిగా సత్రపల్లి సాంబశివరావు, కార్యదర్శి వర్గ సభ్యులుగా దామల్ల వెంకన్న, మడి నరసింహారావు, బొల్లం రాజు, పిట్టల నాగమణి, మండల కమిటీ సభ్యులుగా ఉప్పతల నరసింహారావు, మాదారపు లక్ష్మణరావు, ఎస్.సుధాకర్, కుంజా రాజు, గుండు భీమయ్య, కొండ్రు గౌరి, తోట పద్మ, ములకల ఉత్తం, పల్లపు నాగేశ్వరరావు, పసునూరి సంజీవరెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాబోయే కాలంలో మణుగూరు అభివృద్ధి కోసం పలు తీర్మానాలు చేశారు. నూతనంగా ఎన్నికైన మండల కమిటీ ఆధ్వర్యంలో దశలవారీ పోరాటాలను నిర్వహించాలని నాయకత్వం సూచించింది. ఈ మహాసభకు ముఖ్యఅతిథులుగా మాజీ ఎంపీ, సీపీఎం సీనియర్ నాయకులు డాక్టర్ మిడియం బాబూరావు, జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, రాష్ట్రకమిటీ సభ్యులు ఏజె.రమేష్‌లు హాజరైనట్లు తెలిపారు.

## ఈ నెల 29న దీక్షాదివస్

### - ఈ నెల 25న బీఆర్ఎస్ సన్నాహక సమావేశం

### - బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్24 :*



ఈ నెల 29న కొత్తగూడెం జిల్లా పార్టీ కార్యాలయంలో దీక్షాదివస్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు తెలిపారు. ఆయన ఆదివారం మణుగూరులో విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 29న దీక్షాదివస్‌ను విజయవంతం చేసేందుకు ఈ నెల 25న సాయంత్రం 4గంటలకు కొత్తగూడెం జిల్లాపార్టీ కార్యాలయంలో సన్నాహక సమావేశం ఏర్పాటుచేసినట్లు, జిల్లాలోని ముఖ్యనాయకులందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధులు హాజరవుతారని తెలిపారు.

## అధికారుల రక్షణకు ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకోవాలి

### - ఆదివాసీ సేన రాష్ట్ర నాయకులు వజ్జా జ్యోతిబసు



*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్24 :*
రాష్ట్రప్రభుత్వం అధికారుల రక్షణ కోసం సరైన నిర్ణయం తీసుకోవాలని, రాజ్యాంగానుసారం విధులు నిర్వర్తిస్తూ చట్టాల అమలుకోసం నిరంతరం కృషిచేస్తున్న వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్‌జైన్‌పై కొందరు దాడికి పాల్పడడం హేయమైన చర్య అన్నారు. కలెక్టర్ ప్రతీక్‌జైన్‌ను ఆదివాసీలుండే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు బదిలీ చేయాలని కోరారు. ప్రజాస్వామ్యంలో శాంతియుతంగా నిరసన తెలపాలే తప్ప హింసకు పాల్పడవద్దని, హింసకు పాల్పడే వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో గనెబోయిన ముత్తయ్య, సోడే రవికుమార్‌దొర, ఇర్పా రవి, జోగా సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరుకాపులు ఐక్యతతో ముందుకుసాగాలి

### -వనసమారాధన కార్యక్రమంలో

### రాజ్యసభ సభ్యులు వద్దిరాజు

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: మున్నూరుకాపులు ఐక్యంగా ముందుకు సాగాలని రాజ్యసభ సభ్యులు ఎంపీ మున్నూరుకాపు రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. ఆదివారం లలితాపురం మామిడితోటలో ఇల్లెందు మున్నూరుకాపు వనసమారాధన వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ప్రజాపాలనలో బాగంగా చేపడుతున్న





కులగణనలో బాగంగా చేపడుతున్న సర్వేలో ప్రతి మున్నూరుకాపు ఖచ్చితంగా మున్నూరుకాపు అనినమోదు చేయించుకోవాలని ఈ సర్వేద్వారా రాష్ట్రంలో మున్నూరుకాపుల బలం నిరూపించుకోబుతున్నట్లు తెలిపారు. రాజకీయంగా మున్నూరుకాపులు రాణించాలని గత ప్రభుత్వంలో మున్నూరుకాపులకు సముచిత గౌరవం లభించిందని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో మున్నూరుకాపులను విస్మరించిందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని 52బీసీ కులాలలో 22శాతం మున్నూరుకాపులే అన్ని తెలిపారు. మహిళా రిజ్వరేషన్ బిల్లు త్వరలో అమలుకాబోతుందని, రాష్ట్రంలో అసెంబ్లీ స్థానాల సంఖ్య సైతం పెరగనుందని మున్నూరుకాపు మహిళలు రాజకీయంగా క్రియాశీలక పాత్రపోషించాలని అన్నారు. మున్నూరుకాపు భవనానికి ఎకరం భూమి ఇచ్చేందుకు ముందుకు వచ్చిన పట్టణ మున్నూరుకాపు అధ్యక్షుడు పింగళి నరేశ్‌ను సభాముకంగా అభినందించారు. భవన నిర్మాణం కోసం ఎంపీ నిధుల నుంచి రూ.10లక్షలు ఇస్తానని హామీ ఇచ్చారు. మున్నూరుకాపు కులబాంధవులకు ఎటువంటి సమస్యవచ్చినా ఎల్లవేలలా అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ సందర్భంగా కులసంఘం ఆధ్వర్యంలో ఎంపీనీ గజమాలతో ఘనంగా సన్మానించారు. ఆనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలతో వనంలో ఆనపిల్లలు, పెద్దలు ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆకుల గాంధీ, ఖమ్మం మాజీ కార్పోరేటర్ శీలంశెట్టి వీరభద్రం, సంఘం గౌరవ అధ్యక్షుడు దిండిగాల రాజేందర్, పట్టణ అధ్యక్షుడు పింగళి నరేశ్, కోశాధికారి ఆకుల చందర్, కుటబాంధవులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న ఆర్యవైశ్యులు

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: ఇల్లెందు పట్టణంలో గత కొద్ది రోజులుగా చలితీవ్రత పెరడంతో రహదారులపై జీవనం కనసాగించే యాచకులు, నిరుపేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గ్రహించిన ఆర్యవైశ్య మహాసభ, వాసవిక్లబ్ సభ్యులు చలించిపోయారు. దీంతో వెంటనే ఆర్యవైశ్య మహాసభ, వాసవి క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో రాత్రి సమయంలో చలిలో వణుకుతూ ఉన్న యాచకులకు, నిరుపేదలకు దుప్పట్లను పంపిణీ చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. పట్టణంలో రహదారుల వెంటనే దేవాలయాల వద్ద దలదాచుకుని నిద్రిస్తున్న వారిని తట్టిలేపి మరీ దుప్పట్లను పంపిణీ చేశారు. ఆర్యవైశ్య కుటుంబంలోనే కాకుండా సమాజంలో ఎవ్వరు సమస్యల్లో ఉన్నా వెంటనే



స్పందిస్తూ తమవంతు సహాయాన్ని చేస్తూ సమాజ సేవలో ముందుంటున్న ఆర్యవైశ్యులు ఆదర్శంగా నిలుస్తూ వస్తున్నారు. ఈ కార్యక్రమానికి దాతలైన తేలుకుంట్ల రజినీకాంత్, సంకా శ్యామ్, వాసవిక్లబ్ సభ్యులు పుల్లూరు సతీశ్, యెలుగూరి మధుబాబు, సైఫా రాజశేఖర్‌లను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ పట్టణ, మండల అధ్యక్షలు ఆర్వపల్లి రాధాకృష్ణ, ప్రొద్దుటూరీ నాగేశ్వర్‌రావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి యెలుగూరి నగేశ్ కుమార్, కండె రమేశ్, సంఘం లీగల్ ఆడ్వైజర్ తాటిపల్లి సుబ్బారావు, గందె సరేశ్, ఆర్వపల్లి గణేశ్, యువజన సంఘం అధ్యక్షుడు నరేంద్రుల అనుబాబు, రామిడి శంకర్, బోనగిరి రమేశ్, గౌరిశెట్టి నగేశ్, చందా నాని, జొన్నల ఉపేంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలీలో రాజకీయంగా ఎదగాలి

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: పద్మశాలీలు రాజకీయంగా వెనకబడి ఉన్నారని రాష్ట్ర జనాభాలో పద్మశాలీల శాతం బలంగా ఉన్నా రాజకీయంగా రాణించలేకపోతున్నారని పద్మశాలీలు రాజకీయంగా ఎదగాలని పద్మశాలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి శ్రీనివాస్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కొండ పద్మ పిలుపునిచ్చారు. ఆదివారం రొంపేడు సమీపంలోని మామిడితోటలో పద్మశాలీ సంఘం కార్తీక వనసమారాధన వనభోజనాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రాష్ట్రంలో పద్మశాలీలు అసెంబ్లీలో లేకపోవడం బాధాకరమని వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో ఏ ఎన్నికలు జరిగినా పద్మశాలీ బిడ్డలను గెలిపించుకుని రాజకీయంగా రాణింపచేయాలని అన్నారు. అన్ని రంగాల్లో పద్మశాలీలు తమదైన శైలిలో రాణించాలని, పద్మశాలీ విద్యార్థులు




అత్యున్నత విద్యను అభ్యసించి సంఘం కీర్తిప్రతిష్టలను దేశవ్యాప్తంగా వ్యాపింపచేయాలన్నారు. సంఘం ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. ఐక్యతతోనే ఏదైనా సాధించవచ్చనే విషయాన్ని పద్మశాలీలు ఇతర సంఘాలకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. వచ్చే సంస్థాగత ఎన్నికల్లో పద్మశాలీలు పోటీ చేసే క్రమంలో అందరం సహకరించి గెలిపించు కుందామని అన్నారు. వనసమారాధన వేడుకలతో కులబాంధవులందరం ఒకే వేదికగా కలుసుకోవడం సంతోషంగా గడపడం ఓ మంచి శుభపరిణామమని అన్నారు. ఇదే పరంపరను భవిష్యత్తులో నా కొనసాగించుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలీ సంఘం అధ్యక్షుడు గోచికొండ సత్యనారాయణ, మోత్కూరి ధర్మారావు, జిల్లా కన్వీనర్ సీహెచ్ శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షుడు సమ్మయ్య, కులబాంధవులు దోమల మహేశ్, సిరమల్ల రాజు, ఊరుగొండ ధనుంజయ్, బండారి వెంకన్న, చెన్నూరి శ్రీనివాస్, గోచికొండ ఈశ్వర్, సంజీవరావు, సిరిమల్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లెందు వార్త

### ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## ప్రియాంక గాంధీ గెలుపుతో సంబురాల్లో కాంగ్రెస్



ఇల్లెందు, ప్రభాతవార్త: కేరళ రాష్ట్రంలోని వయనాడ్‌లో ఇటీవల జరిగిన ఎంపీ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలుపొందిన ప్రియాంకగాంధీకి శుభాకాంక్షలను తెలియజేస్తూ ఇల్లెందు కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రియాంక గాంధీ 408036వేల ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందడ జరిగిందని అన్నారు. రాహుల్‌గాంధీ కంటే అధిక మెజారిటీతో ప్రియాంకగాంధీ గెలుపొందడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. 2028 ఎన్నికల్లో రాహుల్‌గాంధీ ప్రధానికావడం ఖాయమని అందుకు ప్రియాంక గాంధీ ముందుండి పార్టీని అధికారంలోకి తీసుకొస్తుందని అన్నారు. కాంగ్రెస్ నాయకులందరూ ఐక్యతతో ముందుకు సాగాలని రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ నాయకత్వంలో వచ్చే ఎన్నికల్లో పార్టీని గెలిపించుకోవడమే లక్ష్యంగా ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియేల్, వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్‌కోరి, హరికృష్ణ, సైదామియా, మడుగు సాంబమూర్తి, బోళ్ళ సూర్యం, కమల్‌కోరి, శంకర్, పరమేశ్, మహిళా అధ్యక్షురాలు స్వరూప, చెంచమ్మ, మడుగు వెంకటలక్ష్మి, సరోజ, అనిత, కమలమ్మ, సునీత తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల వేతనాలను పెంచాలని వినతి



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త: సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల వేతనాలను పెంచాలని గడిచిన 7 సంవత్సరాలుగా కార్మికుల వేతనాలు పెంచలేదని టియూసీఐ అనుబంధ ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జేకే ఓసీ మేనేజర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఇల్లెందు డివిజన్‌లో 12 డిపార్ట్‌మెంట్‌లలో దశల వారీ పోరాటాలకై ముద్రించిన కరపత్రాలను నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు యాకూబ్ షావలి మాట్లాడుతూ కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వెంటనే వేతనాలను పెంచాలని డిమాండ్ చేశారు. వేతనాలు సరిపోక కార్మికులు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వివిధ డిపార్ట్‌మెంట్‌ల వద్ద కరపత్రాలను ఆవిష్కరించి ఏరియా అధ్యక్ష కార్యదర్శులు పాయం వెంకన్న, మల్లెల వెంకటేశ్వర్లు, బ్రాంచి కార్యదర్శి కొత్తపల్లి రఘు మాట్లాడుతూ సింగరేణిలో పెనాల్టీలను రద్దు చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు వెంకటబాయ్, సంజీవ్, రాజు, రెడ్డబోయిన గోపి షఫీ, ప్రేమ్, చంద్రమోహన్, సుమిత్ర పాల్గొన్నారు.

## కృష్ణప్రసాద్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన మిత్రులు



*కామేపల్లి, నవంబర్ 24 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం అబ్బాసపురం గ్రామానికి చెందిన ధరావత్ కృష్ణ ప్రసాద్ ఇటీవల మరణించడం చాలా బాధాకరమని 2006 ఎస్ఎస్‌సీబ్యాచ్ మిత్రులు అన్నారు. కృష్ణప్రసాద్ మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసి రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. క్లాస్ మెంట్‌కుటుంబాన్ని క్లాస్ మేట్‌లు ఆదుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భూక్యా నాగేంద్రబాబు, కానుగుల సత్యనారాయణ, ధరావత్ రాము, లావుడ్యా వీరభద్రం, ధరావత్ విన్నిబాబు, శ్రీరామ్, సతీష్, పందుల వెంకటేశ్వర్లు, గుగులోతు ఉపేందర్, అంబడిపూడి రాజేష్, బానోతు రాజశేఖర్, స్థానికులు ధరావత్ లాలు నాయక్, రవి, మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర సర్వే డేటా ఎంట్రీ కీలకం ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఇవ్వొద్దు

*కామేపల్లి, నవంబర్ 24 ప్రభాతవార్త:*



కామేపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమగ్ర ఇంటింటా సర్వే డేటా ఎంట్రీ ప్రక్రియను ఆదివారం ప్రారంభించారు. డీఎల్‌పీవో రాంబాబు, ఎంపీడీవో జి.రవీందర్, ఎంపీవో పి.ప్రభాకర్‌రెడ్డి, ఏఎస్ఓ మాగునూరి నాగార్జున, సూపర్‌వైజర్ దామాల వెంకటేశ్వర్లు లు పర్యవేక్షించారు. అనంతరం వారు మాట్లాడుతూ డేటాను సమగ్రంగా ఎంట్రీ చేయాలని, ఎటువంటి లోటుపాట్లు చోటు చేసుకోకుండా జాగ్రత్త వహించాలని డేటటా ఎంట్రి ఆపరేటర్లకు వారు ఈ సందర్భంగా సూచించారు.

## ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్యకు ఘనంగా సన్మానం

*కామేపల్లి, నవంబర్ 24 ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్యను అఖిలభారత యాదవ మహాసభ నాయకులు ఆదివారం ఘనంగా సన్మానించారు. యాదవ కురుమ బంధుమిత్రుల కార్తీక వన సమారాధనకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఐలయ్యను నాయకులు శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, సీపీఐ జిల్లా నాయకులు పుచ్చకాయల కృష్ణ యాదవ్, సీపీఐ మండల నాయకులు పుచ్చకాయల కోటయ్య, బీఆర్ఎస్ యువజన నాయకులు పుచ్చకాయల ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నప్రాసన్న వేడుకలో రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి

*కామేపల్లి, నవంబర్ 24 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం సాతానిగూడెం గ్రామానికి చెందిన దుద్దుకూరు శివకృష్ణ, రాధిక కుమారుడు అన్నప్రాసన్న వేడుకలలో తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి ఆదివారం పాల్గొన్నారు. బాబును ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కామేపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, కామేపల్లి సొసైటీ వైస్ చైర్మన్ గుజ్జర్లపూడి రాంబాబు, మాజీ ఎంపీటీసీలు నల్లమోతు లక్ష్మయ్య, రామ్‌రెడ్డి జగన్నాథ్‌రెడ్డి, ఎల్లమద్ది నరసింహారావు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

## నేడు అరుణాచలేశ్వర మందిర 11 వ వార్షికోత్సవం

*దమ్మపేట రూరల్, నవంబర్ 24, ప్రభాతవార్త :*



స్థానిక మండల కేంద్రంలోని గాయత్రీ ఆశ్రమంలో సోమవారం అరుణాచలేశ్వర స్వామి మందిర 11 వ వార్షికోత్సవ సంబురాల సందర్బంగా విశేష పూజా కార్యక్రమములు నిర్వహించబడునట్లు ఆశ్రమ వ్యవస్థాపకులు పూజ్యశ్రీ ప్రేమ్ సుస్థిర మూర్తిజీ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 7 గంటలనుండే గాయత్రీ ఆశ్రమంలో దుష్ట శక్తి నివారణకు, సకల కార్యసిద్ధికి అమ్మవారి ఆజ్ఞతో చండీహోమము నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చండీ ఉపాశకులు, పూర్ణ దీక్ష పరులు ,అమ్మవారి పరిపూర్ణ భక్తుడు, అఖుంటిత దీక్ష పరులు శ్రీపాద వ్యాఘ్రేశ్వర శర్మ వారి ఆధ్వర్యంలో పరిపూర్ణ చండీ హోమము జరుపుబడును. లోక కళ్యాణార్ధమై వివిద రాష్ట్రాలలో వివిద శక్తి ఫీఠములలో చండీ హోమములు జరిపించిన మహా జ్ఞాని చే భక్తి శ్రద్ధలతో నిర్వహించబడుచున్నదని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పార్వతీ పరమేశ్వరుల, అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని మూర్తిజీ కోరారు. సూక్ష్మ గురువుల పీఠంలో, పిఠాపురం, మురమళ్ళ, విజయవాడ, ద్రాక్షారామం, అన్నవరం, సంగమేశ్వరం, వారణాశి, పట్టుసీమ, అలంపురం, త్రి పురాంతకం, వింధ్యాచలం తదితర శక్తి పీఠములలో రుద్రాభిషేకాలు, చండీహోమాలు చేసిన అపార అనుభవశాలి, దీక్షాపరులు చేత జరిగే చండీహోమంలో పాల్గొను భక్తులు కుంకుమ పళ్ళెములు వెంట తీసుకొని వచ్చి, హోమము జరిగేంతవరకు శ్రీమాత్రేనమ: అంటూ జపించిచూ కుంకుమ పూజలు చేసుకోవాలని మహిళలకు తెలియజేయడం జరిగింది. అనంతరం జరిగే అన్నదాన కార్యక్రమంలో పాల్గొని తీర్ధ ప్రసాదములు స్వీకరించగలరని కోరారు.

## ఏజెన్సీ గౌడ్‌లను యస్టీలుగా గుర్తించాలి



*దమ్మపేట రూరల్, నవంబర్ 24, ప్రభాతవార్త :*

మండలంలోని ఏజెన్సీ ప్రాంత గౌడ్ కులస్థులకు యస్టీ సర్టిఫికెట్లు అందించి వారిని యస్టీలుగా గుర్తించాలని ఏజెన్సీ గౌడ్ సంఘం ఆదివారం ఓ ప్రకటనలో కోరారు. ఈ మేరకు నిర్వహించిన వనసమారాధన కార్యమ్రకంలో గౌడ్‌లు పాల్గొన్నారు. పొలగాని గవరయ్య అధ్యక్షతన జరిగిన కార్తీక వనసమారధన లో గౌడ్‌లు అందరూ కలిసి ఆటపాటలతో సందడి చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న గౌడ్ కులస్థులకు ఏజెన్సీ సర్టిఫికెట్లు లేకపోవడం వలన నివాస స్థలాలు కూడా పొందలేక పోతున్నామని అన్నారు. అంతేగాక విద్యార్ధులకు ఉన్నత చదువులకోసం కూడా రాయితీలు రావడంలేదని, రిజిస్ట్రేషన్లు వంటివి పొందలేక ఇబ్బందులు పుడుతున్నామని అన్నారు. ప్రభుత్వం గతంలో ప్రకటించిన విధంగా ఏజెన్సీ ప్రాంత గౌడ్‌లను యస్టీలుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో భరద్వాజ రాంబాబు, కందుల సుబ్బారావు, మడిపల్లి వెంకటేశ్వరరావు, పోలారావు, జుజ్జూరి చెన్నారావు, ఈడా సత్యనారాయణ, సిరిబత్తుల మల్లేశ్వరరావు, కాసగాని రవి తదితరులు పాల్గొన్నారు.






## అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

## ఎమ్మెల్యే హలో శుభోదయం

*అశ్వారావుపేట అర్బన్ నవంబర్ 24 ప్రభాతవార్త*



పట్టణ సమీప పేరాయి గూడెం గ్రామపంచాయతీలో శనివారం స్థానిక ఎమ్మెల్యే ఆదినారాయణ హలో శుభోదయం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామపంచాయతీ పరిధిలోని ప్రతి వీధిని సందర్శించి స్థానికులను కలుస్తూ వారి సమస్యలు నేరుగా తెలుసుకుంటూ త్వరలోనే పరిష్కారం చూపుతానన్నారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం అందించే పథకాలను వారికి వివరిస్తూ త్వరలోనే మరిన్ని పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయబోతుందని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి అని ఈ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరుతుందని భరోసా ఇచ్చారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక చొరవతో నిధులు సమీకరించి ఈ 5 సంవత్సరాలలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు పూర్తిస్థాయిలో ప్రజలకు చేరవేసి నియోజకవర్గాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేస్తానన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నియోజకవర్గ స్థాయి యాదవ వనసమారాధ



*దమ్మపేట, ఏజెన్సీ ,నవంబర్ 24 :*

ప్రభాతవార్త :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండల కేంద్రంలో దమ్మపేట మండల అఖిలభారత యాదవ సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనసమారాధన ఘనంగా నిర్వహించారు. దమ్మపేట మండల కేంద్రంలోని మల్లారం రోడ్ లో జరిగిన యాదవ వనసమారాధన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి యాదవ జిల్లా సంఘం అధ్యక్షుడు కౌడగాని పరమేష్, రాష్ట్ర గోకుల్ ట్రస్ట్ అధ్యక్షుడు నాగ సీతారాములు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. యాదవ వనసమారాధనలో ముందుగా ఉసిరి చెట్టుకు పూజలు చేసిన అనంతరం గోపూజ నిర్వహించి, యాదవుల ఆరాధ్య దైవం శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నియోజకవర్గ స్థాయిలో హాజరైన యాదవులంతా కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో యాదవులంతా ఐక్యమత్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. అనంతరం సాంస్క ృతిక కార్యక్రమాలు నిర్వహించి, సుమారు 2వేల మందితో వనభోజనాలు



చేశారు. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు చెవుల శ్రీనివాసరావు, చంద్రు గొండ ఎమ్మార్వో శ్రావణి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కురుమ సంఘం అధ్యక్షుడు చిన్నం రామకృష్ణ, జిల్లా యాదవ సంఘం నాయకులు అల్లాడి పుల్లారావు యాదవ్, దొడ్డకుల రాజేశ్వరరావు యాదవ్, దొడ్డకుల గోపాలరావు యాదవ్, తుమ్మ రాంబాబు యాదవ్, జోనుబోయిన శ్రీనివాసరావు యాదవ్, ఎర్రగొర్ల రాధాకృష్ణ యాదవ్, మారుబోయిన హరిబాబు యాదవ్, అద్వకేట్ భవాని కృష్ణ యాదవ్, రాచూరి వేణుగోపాలరావు, తాళ్ల శంకర్రావు, తాళ్ల వెంకటేశ్వరరావు, పాకిరం ధనుష్, ఓరుగంటి అప్పారావు పాల్గొన్నారు.

## బీద విద్యార్థినికి సురేష్ ఆర్థిక సహాయం



*వైరా, నవంబర్24,ప్రభాతవార్త:*

చదువుల్లో ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థిని, విద్యార్థులకు సహాయం అందించడానికి ఎంతో మంది ధాతలు సహకరిస్తున్నారని అధికంగా వెనుకబడిన విద్యార్థిని, విద్యార్థులు భయపడాల్సిన అవసరం లేదని, ధైర్యంగా ఉన్నత చదువులు కొనసాగించాలని మండల విద్యాశాఖ అధికారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు అనానన‌రు. ఆదివారం వైరాలో చదువుల్లో ప్రతిభ కనబరుసూనత ఎల్ఎల్ఎం ద్వితీయ సంవత్సరం చదువుతున్న దివ్వెల జ్యోతిర్మయి అనూషకు ఖర్చుల నిమిత్తం రూ.10వేలు సోమవరం గ్రామానికి చెందిన ప్రముఖ ప్రవాస భారతీయులు కొండబోలు సురేష్ వారి సోదరి కొండబోలు లలిత దాతృత్వంతో ఉపాధ్యాయులు జివి.సూర్యప్రకాష్‌రావు, పెనుగొండ ఉపేందర్‌రావు ద్వారా అనూష బీద స్థితిని ఎల్ఎల్ఎం చదవడానికి పడుతున్న ఆర్థిక ఇబ్బందులను తెలుసుకొని అనూషకు ఆర్థిక సహాయాన్ని వైరా మండల విద్యాశాఖ అధికారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు, అనూష తల్లి వెంకటలక్ష్మి, వైరా మండల వనరుల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లేశ్వరరావు, రామడుగు శ్రీనివాసచారి పాల్గొన్నారు.

## యాచకులకు దానం చేస్తే దేవుళ్ళకు చేసినట్లు

*వైరా, నవంబర్24,ప్రభాతవార్త:*



ఆకలి కోసం అలమటించే పేదలకు, యాచకులకు ఆయన భోజనం, ప్యాకెట్, వాటర్ బాటిళ్ళను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ అన్నదాన కార్యక్రమం నిర్విరామంగా కొనసాగుతుందని వెల్లడించారు. సమాజంలో అన్నదానానికి మించిన దానం మరొకటి లేదన్నారు. జిల్లాల ఎంతోమంది కూడు లేక రోడ్ల వెంట యాచకులుగా జీవిస్తున్నారని, అటువంటి వారిని ప్రతిఒక్కరూ ఆదుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం చేయడంతో మనస్సు ఎంతో ప్రశాంతంగా గొప్ప అనుభూతి కలుగుతుందని వెల్లడించారు. అనురాగం తన మనసును ఎంతగానో కలచి వేస్తుందన్నారు. తాను సంపాదించిన దాంట్లో కొంత పేదలకు దానం చేస్తానని ఈ సందర్భంగా పెరుగు ప్రసాద్ తెలిపారు.

## తెలంగాణ ఉద్యమకారుల సమావేశం



*వైరా, నవంబర్24,ప్రభాతవార్త:*

వైరా గాంధీచౌక్‌లో తెలంగాణ ఉద్యమకారులు సమావేశం నిర్వహించారు. మాజీ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాదినేని సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశంలో సత్యనారాయణ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆకాంక్షలతో 2001 సంవత్సరం నుండి తెలంగాణ ఉదనయమకారుల ఫోరం ఏర్పాటు చేశామని, ఈ రోజు ఫోరం ఆధ్వరనయంలో కార్యచరణ గురించి చర్చించామని తెలిపారు. వైరా మండలంలో మండల కమిటీ గ్రామ కమీటీలతో పాటు వైరా నియోజకవర్గ స్థాయి నూతన అధ్యక్షులు కూడా ఎన్నుకుంటామని ఆయన తెలిపారు. ఖమ్మం జిల్లా టియుఎఫ్ అధ్యక్షులు పసుపులేటి వాసరయ్య ఆధ్వర్యంలో ఈ నెల24వ తారీఖు నుండి ఉద్యమకారుల పాదయాత్ర కరీంనగర్ నుండి వేములవాడ వరకు సాగే యాత్రను జయప్రదంచేయాలని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారుల విషయంలో ఇచ్చిన వాగ్దానం నెరవేర్చాలని సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్నెగంటి హుస్సేన్, దొంతా నర్సింహారావు, భూక్యా వెంకన్న, కన్నెగంటి వెంకటేశ్వర్లు, రాయి హుస్సేన్, చింతపల్లి జయరాజు, ఏపూరి గోపాలరావు, బచ్చు రమణ, పాశం శ్యామ్‌కుమార్, ఎర్రమల కోటిరెడ్డి

## కమ్మజన సేవాసమితి సమాజాభివృద్ధికి పాటుపడాలి
## సేవా రంగాల్లో ముందుండాలి: తుమ్మల



*వైరా, నవంబర్24,ప్రభాతవార్త:*

వైరా నియోజకవర్గ కేంద్రంలో కొల్లి వారి మామిడి తోటలో కమ్మజన సేవా సమితి ఆధ్వర్యంలో కార్తీకమాస వన సమారాధన పూజలు ఘనంగా నిర్వహించారు. వన సమారాధన కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థల చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ



కమ్మజన సేవా సమితి సమాజాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. మన జాతి ఎంతో గొప్పదని , మన జిల్లా ఎంతో ఆదర్శవంతమైన జిల్లా వ్యవసాయ రంగంలో ముందున్న జిల్లా అని అన్నారు. కమ్మజన సేవా సమితి ఆధ్వరనయంలో కార్తీకమాస సందర్భంగా కుటుంబ సమేతంగా పూజలు వన భోజనాలు చేసుకోవడం మంచి శుభప్రదం అని అన్నారు. కమ్మజన సేవకులు సేవా రంగాల్లో ముందుండాలని పూర్వం నుంచి మన జాతి వ్యవసాయ రంగానికి కట్టుబడి ఉందని అన్నారు. రాజకీయ రంగాల్లో సేవా రంగాల్లో ముందుండాలని కోరారు. మన పిల్లలు ఏ దేశంలో ఉన్న మన కట్టుబాట్లను మన కుటుంబాలను ఆదర్శంగా ఉంచే విధంగా



చూడాలని తల్లిదండ్రులు సుఖసంతోషాలతో ఉండేవిధంగా చూడాలని కోరారు. స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని నింపారని అన్నారు. రాజకీయ రంగాల్లో సినీ రంగాల్లో ముందుండే విధంగా కృషి చేశారని అన్నారు. పూర్వీకుల నుంచి మన జాతికి ఎంతో గౌరవం ఉందని, విద్య, వైద్యం రంగాల్లో సైతం ముందుందని అన్నారు. మన జాతి ఐక్యతను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో చింతనిప్పు వెంకటయ్య, సూర్యదేవర శ్రీధర్, డాక్టర్ కాపా మురళీకృష్ణ, తోటకూర శ్రీకాంత్, లగడపాటి ప్రభాకర్‌రావు, కట్టా కృష్ణార్జున్‌రావు, గింజుపల్లి జనార్ధన్‌రావు, పొదిలి హరినాధ్, చింతనిప్పు రాంబాబు, హనుమంతరావు, శ్రీరామనేని భాస్కర్, కొల్లి రమేష్, జాలాది రామకృష్ణ, చెరుకూరి చలపతి, కట్టా స్వరూపరాణి, చావా రాణి, కొత్తా వెంకటేశ్వరరావు, కమ్మజన సేవా సమితి సంఘం నాయకులు, కుటుంబీకులు పాల్గొన్నారు.

## బీజేపీ నాయకుల సంబురాలు

*రుద్రంపూర్, నవంబర్ 24 - ప్రభాతవార్త:*

మహారాష్ట్ర, దేశవ్యాప్తంగా జరిగిన ఎన్నికలల్లో బీజేపీ విజయం సాధించిన సందర్భంగా కొత్తగూడెం రుద్రంపూర్ లో బీజేపీ శ్రేణుల ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహంవద్ద, మిఠాయిలు పంచి నరేంద్ర మోడీ నాయకత్వం వర్ధిల్లాలి అని పెద్ద ఎత్తున శ్లోకన్లతో విజయోత్సవం చేయడం జరిగింది, ఈ యొక్క కార్యక్రమంలో చుంచుపల్లి మండల కార్యదర్శి బడే రమేష్, సొప్పరి క్రాంతి, పొనగంటి రాజు, రతన్ పాసి, లక్ష్మణ్, లిక్కి చంద్రశేఖర్,రంజిత్, చింతల శంకరయ్య, తాతపూడి అనిల్, మహేష్, తదితరులు పాల్గొన్నారు




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## ఐక్యతకు మారుపేరు రామలింగాపురం
## ఒకే వేదిక వద్ద గ్రామస్తులంతా వన సమారాధన

*కారేపల్లి, ప్రభాతవార్త నవంబర్ 24:*



మండల పరిధిలోని కారేపల్లి క్రాస్ రోడ్(రామలింగాపురం) గ్రామస్తులంతో కలిసి ఆదివారం వన సమారాధనకు వెళ్లారు.ఇల్లెందు ఖమ్మం ప్రధాన రహదారి పక్కన గల మామిడి తోటలోకి కుల మతాలకతీతంగా తరలివెల్లి రోజంతా ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా మహిళలకు చిన్న పిల్లలకు వేరువేరుగా పలు రకాల ఆటల పోటీలు నిర్వహించారు. యువతి యువకులు చిన్నా పెద్ద తేడా లేకుండా డాన్సులు వేసి సందడి చేశారు.అందులో విజేతలుగా నిలిచిన వారికి



విలేకరులు ఏపూరి లక్ష్మీనారాయణ,అనంతారపు వెంకటాచారి, పగడాల నాగేశ్వరరావులు బహుమతులు ప్రకటించారు. అదేవిధంగా గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో ఆయాగా విధులు నిర్వహించి సుమారు మూడున్నర దశాబ్దాల పాటు సేవలు అందించి పదవి విరమణ పొందిన మెట్టల రాములమ్మను గ్రామస్తులంతా కలిసి ఘనంగా సన్మానించారు.అనంతరం గ్రామంలో ఇటీవల మృతి చెందిన చింత లక్ష్మి ఆత్మ శాంతికై రెండు నిమిషాల పాటు మోనం ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో నిర్వహణ కమిటీ సభ్యులతో పాటు గ్రామ పెద్దలు, గ్రామస్తులు,మహిళలు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని ఎంపీ కి వినతి

*. కారేపల్లి. నవంబర్ 24 ప్రభాతవార్త*



మండలంలో వివిధ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని ఎంపీ రఘు రామ్ రెడ్డిని కారేపల్లి మండల కాంగ్రెస్ నాయకులు నేతలు ఇమ్మడి తిరుపతిరావు కోరారు . ఖమ్మం క్యాంప్ కార్యాలయంలో ఆదివారం.మండలం లో అభివృద్ధి పనులకు సంబంధించి ఎంపీ కి తెలిపారు . కారేపల్లి గ్రామానికి సింగరేణి కోల్ మైన్స్ ద్వారా సి.యస్. అర్ నిధులతో అభివృద్ధి చేయడానికి సంబంధిత అధికారులతో మాట్లాడి నిధులు వచ్చే విధంగా చెయ్యాలని ఎంపీని కోరారు.స్పందించిన ఎంపీ సింగరేణి కంపెనీ సిఎండి బలరాం నాయక్ తో మాట్లాడారు అదేవిధంగా.కారేపల్లి రైల్వే స్టేషన్ లో ట్రైన్స్ కొన్ని ఆగడం లేదు తెలపగా రైల్వే జనరల్ మేనేజర్ కు లెటర్ పెడతానని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అందరూ కృషి చెయ్యాలని ఎంపీ నేతలకు సూచించారు ఎంపీని కలసిన వారిలో కాంగ్రెస్ నాయకుడు మల్లెల నాగేశ్వరావు.ఎస్సీ సెల్ నాయకుడు తొగర శ్రీను పాల్గొన్నారు.

# సమాజ సేవలో ఆర్యవైశ్యుల పాత్ర అమోఘం

## సత్తుపల్లిలో ఘనంగా కార్తీక వన సమారాధన హాజరై ఆటల్లో ఉత్సాహపరిచిన ఎమ్మెల్యే దంపతులు

*సత్తుపల్లి నవంబర్ 24 ప్రభాతవార్త*

సత్తుపల్లిలో కార్తీకమాస వన సమారాధన కార్యక్రమం సత్తుపల్లి మండల పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వందనపు సత్యనారాయణ సోమిశెట్టి శ్రీధర్ వాసవి క్లబ్ సత్తుపల్లి గ్రేటర్ అధ్యక్షుడు పసుమర్తి గోపాలరావు ప్రముఖులసంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం అత్యంత ఘనంగా నిర్వహించారు ప్రతి ఏటా నిర్వహించే ఈ కార్తీకమాసం వనభోజన కార్యక్రమాలు ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగే ఈ కార్యక్రమంలో ఈ ఏడాది ఆర్యవైశ్య సంఘ ప్రముఖులు అద్భుతమైనటువంటి ఆట లతో చక్కటి కాలక్షేపానికి ఏర్పాటు చేయటం పట్ల కార్యక్రమానికి వచ్చినటువంటి పురుషులు మహిళలు ముఖ్యంగా ప్రత్యేక ఆహ్వానితులుగా వచ్చిన ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్లు నిర్వాహకులు చేసిన ఏర్పాట్లు చూసి మంత్రముగ్ధులయ్యారు తాము ఎప్పుడు ఇలాంటి చిత్ర విచిత్రమైనటువంటి సన్నివేశాలు తిలకించలేదని ఎమ్మెల్యే దంపతులు ఆర్యవైశ్య ప్రముఖులు లను అభినందించారు అనంతరంజరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ మాట్లాడుతూ సమాజంలో ఎలాంటి



విపత్తులు జరిగిన తామున్నామంటూ ఆర్యవైశ్యులు ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందించి ఆదుకోవడంలో వారికి వారే సాటి అని ఈ సందర్భంగా ఆమె అన్నారు కార్తీక వనభోజనాలు పేరిట ఆర్యవైశ్యుల్ని అందర్నీ ఏకం చేసి కలిసిమెలిసి మంచి చెడులు మాట్లాడుకొని గడపటం చాలా ఆనందదాయకుని ఇలాంటి ఏర్పాట్లు సాంప్రదాయకంగా కొనసాగించాలని తాము ఎప్పుడూ కూడా మీకు తోడు నీడగా ఉంటామని మీరు కూడా మాకు ఎప్పుడు తోడు నీడగా ఉండాలని ఆర్యవైశ్యులను ఎమ్మెల్యే రాగమయి కోరారు చిన్ననాటి నుంచి తాను ఎక్కువ ఆర్యవైశ్యుల తోటే ఉండేవాడిని నా కుటుంబం పూర్వం నుండి ఆర్యవైశ్యుల తోటే కలిసిమెలిసి ఉండే వాళ్ళమని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్ అన్నారు మీ అందరూ సహాయ సహకారాలతోటే ఈనాడు ఎమ్మెల్యేగా డాక్టర్ రాగమయి దయానంద మీ ముందుకు వచ్చామని మునుముందు కూడా మా పట్ల సహాయ సహకారాలు అందించాలని మేము కూడా వ్యాపారాల్లో గాని వ్యక్తిగతంగా గానిమీకు ఎప్పుడూ తోడునీడుగా ఉంటామని ఈ



సందర్భంగా డాక్టర్ దయానంద్ విజయకుమార్ హామీ ఇచ్చారు ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి దయానంద రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ దయానంద్ విజయకుమార్ లను ఆర్య వైశ్య సంఘ మండల పట్టణ అధ్యక్షులు వందనపు సత్యనారాయణ సోమిశెట్టి శ్రీధర్ వాసవి క్లబ్ సత్తుపల్లి గ్రేటర్ అధ్యక్షులు వసుమర్తి గోపాలరావు ఆర్యవైశ్య ప్రముఖులు కొత్తూరు ప్రభాకర్ రావు మొరిశెట్టి సాంబశివరావు గుండు ఉమామహేశ్వరరావు తదితర ఆర్యవైశ్య ప్రముఖులు ఆర్య వైశ్య మహిళలు ఘనంగా సన్మానించిన వారిలో ఉన్నారు అదేవిధంగా కార్తీకమాస వనభోజనాల సందర్భంగా సత్తుపల్లి మెట్ట ఆంజనేయస్వామి సమీపంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్ హాజరయ్యారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులను మాజీ ఎంపీపీలు చింతలపాటి వెంకటేశ్వరరావు చల్లారి వెంకటేశ్వరరావు ఆ సంఘ ప్రముఖులు చింతలపాటి సత్యనారాయణ తదితరులు ఘనంగా సన్మానించారు




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## సత్తుపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా చెన్నారావు



*సత్తుపల్లి నవంబర్ 24 ప్రభాతవార్త*

సత్తుపల్లి పట్టణానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఉపాధ్యక్షులు గాదె చెన్నారావు సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమిస్తూ పార్టీ అధిష్టానం నియామక ఉత్తర్వులు పంపింది ఈ మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ లు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులుగా ఎన్నికైన గాది చెన్నారావు కు ఆదివారం నియామక ఉత్తర్వులు అందించడం జరిగింది తనకు సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియామక ఉత్తర్వులు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ జిల్లా రాష్ట్ర అధిష్టానం వర్గానికిఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్ లకు చెన్నారావు కృతజ్ఞతలు తెలిపారు

# రాజకీయ బిక్ష పెట్టిన తొలి తల్లిదండ్రులు"సత్తుపల్లి ప్రజలే"

## సత్తుపల్లి కమ్మ వన సమారాధనలో మంత్రి తుమ్మల

*సత్తుపల్లి నవంబర్ 24 ప్రభాత వార్త*

సామాన్యుడైన నన్ను సుదీర్ఘకాలం రాష్ట్ర అభివృద్ధిలో స్థానాన్ని కల్పించి శక్తినిచ్చిన మొదటి తల్లిదండ్రులు సత్తుపల్లి ప్రజలేనని రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు సత్తుపల్లిలో ఆదివారం ఏర్పాటు చేసిన కమ్మ కులస్తులు ఏర్పాటుచేసిన కార్తీకమాస వన సమారాధన కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి తుమ్మల పై విధంగా అన్నారు అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నా ప్రాంత మా వారి మధ్య ఈకార్యక్రమాన్ని జరుపుకోవాలని కుతు హలంతో వచ్చానని నా రాజకీయ బిక్ష పెట్టిన ఈ ప్రాంత ప్రజలను నా జీవితాంతం మర్చిపోనని అన్నారు 40 ఏళ్ల క్రితం చాలామంది పెద్దలు చేయి పట్టుకొని వారి సహాయ సహకారాలతో నేనెక్కడ మీ ప్రతినిధిగా భగవంతుడు పూజ్యులు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు కల్పించిన అవకాశంతో నియోజకవర్గంలో ఎంతో మంది పాలించిన ఈ ప్రాంతంలో మిగిలిపోయిన అభివృద్ధి పనులు చేసే భాగ్యం ఆ శ్రీరామచంద్రుడు నాకు కల్పించారాణిఈ సందర్భంగా మంత్రి తుమ్మల గతాన్ని



గుర్తు చేసుకున్నారు నియోజకవర్గంలో ఎన్టీఆర్ కెనాల్ అనేక ఎత్తిపోతల పథకాలతో పాటు సాగర్ చివరి భూములకు నీలందించాలని చెరువులు చెక్ డాములు ప్రాజెక్టులు నిర్మించడం జరిగిందని ఈ సందర్భంగా మంత్రి తుమ్మల అన్నారు నా కు రాజకీయ బిక్ష పెట్టిన సత్తుపల్లి ప్రజలను జీవితాంతం నేను ఎక్కడున్నా ఏ ప్రభుత్వంలో ఉన్న ఏ పదవిలో ఉన్న ఏ ప్రాంతంలో ఉన్న ఈ ప్రాంత ప్రజలను మర్చిపోనని మంత్రి తుమ్మల గుర్తు చేశారు సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా నా వంతు కృషి చేస్తానని దీనిలో భాగంగానే నియోజకవర్గంలో మీ అందరి కోరిక మేరకు ఏంసూరు పెనుబల్లి కల్లూరు ప్రాంతాల్లో మూడు ప్రాంతాల్లో ఎగ్జిట్ ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు తానుఎక్కడున్నా తనకు రాజకీయ జన్మనిచ్చిన సత్తుపల్లి ప్రాంతం వస్తేనే తనకు తృప్తిగా ఉంటుందని మంత్రి తుమ్మల అన్నారు ఈ కార్యక్రమంలో కమ్మ సంఘం ప్రముఖులు మున్సిపల్ చైర్మన్ కె మహేష్ మాజీఆత్మ చైర్మన్ నున్న రామకృష్ణ



ఉడత లేని అప్పారావు చల్లగుండ్ల నరసింహారావు గాది చెన్నారావు నాయుడు వెంకటేశ్వరావు బాలకోటేశ్వరావు కె రామారావు కమ్మ సంఘం ప్రముఖులు హాజరైన వారిలో ఉన్నారు హాజరైన ఐడీసీ చైర్మన్ మువ్వ సత్తుపల్లిలో కార్తీక వన సమారాధన కమ్మ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రాష్ట్ర నీటిపారుదల సంస్థ అభివృద్ధి చైర్మన్ మువ్వా విజయ్ బాబు డిసిసిబి డైరెక్టర్ తూళ్లూరు బ్రహ్మయ్య ప్రముఖులు హాజరైన వారిలో ఉన్నారు పూర్వకాలం నుండి సాంప్రదాయ బద్ధంగా ఏడాదికోసారి అందరూ కలుసుకొని జరుపు కొని కార్తీక వాన సమారాధన జరుపుకోవటం చాలా సంతోషం అనిచైర్మన్ మొవ్వ విజయ్ బాబు అన్నారు ఈ సందర్భంగా నిర్వాహకులు కోసం పూడి మధుసూదన్ రావు ( మధు) నాయుడు వెంకటేశ్వరావు కె రామారావు వీరపనేనిరాధిక బాబి తదితరులు చైర్మన్ ను సన్మానించారు

## రామారావు ను సన్మానించిన ప్రముఖులు



*సత్తుపల్లి నవంబర్ 24 ప్రభాత వార్త*

సత్తుపల్లి జలగం వెంగళరావు ఓపెనింగ్ కాస్ట్ లో ఐ ఎన్ టి యు సి పిట్టుసెక్రటరీగా కొనసాగుతున్న నీలపాల రామారావు ను ఆయన యూనియన్ లో చేసిన కష్టానికి తగిన ఫలితంగా గుర్తించి ఐఎన్టియుసి సెంట్రల్ కమిటీలో సెంట్రల్ సెక్రటరీ పదవివరించింది "నీలపాల రామారావు " కి అతని కష్టాన్ని అతను యూనియన్ పరంగా చేసిన కృషి ని గుర్తించి ।విగిగేది సెంట్రల్ కమిటీలో "సెంట్రల్ సెక్రటరీ" గా స్థానం కల్పించినందుకు ౖ కాలనీ యాదవులు అందరూ కలిసి ఆదివారం సన్మానం చేయటం జరిగింది. ఈ యొక్క సన్మాన కార్యక్రమనికి విశిష్ట అతిధి గా మాజీ మున్సిపల్ చైర్మన్ దొడ్డాకుల స్వాతి గోపాలరావు హాజరు అయి సన్మానం చేయటం జరిగింది. రామారావు మాట్లాడుతూ నాపై నమ్మకం తో ఈ యొక్క సెంట్రల్ సెక్రటరీ పదవి ఇచ్చినందుక్కు జనక్ ప్రసాద్ సెక్రటరీ జనరల్, మినిమం వెజ్ బోర్డు మెంబర్, త్యాగరాజన్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్, ఆల్బర్ట్ జనరల్ సెక్రటరీ, రజాక్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ కు ధన్యవాదములు తెలియజేశారు అలాగే సన్మానం చేసినందుకు ౖ కాలనీ యాదవ సోదరులు అందరికి ప్రత్యేకంగా ధన్యవాదములు తెలియజేయడం జరిగింది. ఈ యొక్క సన్మాన కార్యక్రమం లో కోటేశ్వరరావు, మురళి కృష్ణ, రత్నకుమార్, కొమరయ్యా, గుడిచుట్లూ శ్రీకాంత్, ఎ. శ్రీకాంత్,గణేష్, మహేష్,రాజ్ కుమార్, పచ్చిపాల శ్రీను, శి. శ్రీను,రాహుల్, బాలకృష్ణ, రాము, నాగార్జున పాల్గొన్నారు.

## కల్లూరులో భారత కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వ నమోదు

*కల్లూరు, నవంబర్ 24, ప్రభాతవార్త*

కల్లూరులో ఆదివారం మార్కెట్ కమిటి ఆవరణలో వందేళ్ళ భారత కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. సిపిఐ మండల కార్యదర్శి దామాల దయాకర్‌రావు అధ్యక్షతన కార్మిక సంఘాలు, సిపిఐ ప్రజా సంఘాలు జనరల్ బాడి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా జిల్లా పార్టీ కార్యదర్శి పోటు ప్రసాద్ మాట్లాడుతూ కార్మిక సంఘాలకు అండగా సిపిఐ పార్టీ నిరంతరం ప్రజా సమస్యలకు పరిష్కారం కోసం అండగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియూసి రాష్ట్ర కార్యదర్శి సింగ్ నరసింహారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు, అధ్యక్షులు గాదె లక్ష్మీనారాయణ, కార్యనిర్వాహక అధ్యక్షులు రావి శివరామకృష్ణ, బికెఎంయు వర్కింగ్ ప్రెసిడెంట్ దండు ఆదినారాయణ, ఉపాధ్యక్షులు వేము రాంబాబు, నిమ్మటూరి రామకృష్ణ,పిల్లి భాస్కర్, మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు పాగాస సత్యవతి, స్వీపర్లు, యూనియన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## 26న జిల్లా కలెక్టరేట్ ముట్టడి

*కొణిజర్ల నవంబర్ 24 ప్రభాత వార్త :*

ర్జీబిజెపి మోడీ ప్రభుత్వం కార్మిక కర్షక వ్యతిరేక నల్ల చట్టాలను పార్లమెంట్లో ఉపసంహరించాలని ఈనెల 26వ తారీకు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు కార్మిక కర్షక సంఘాల ఆధ్వర్యంలో జరిగే ధర్నా పెద్ద ఎత్తున కార్మికులు కర్షకులు జయప్రదం చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ జిల్లా ఉపాధ్యక్షులు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు లు పిలుపునిచ్చారుఆదివారం స్థానిక దొండపాటి భవన్లో తండు సోమయ్య అధ్యక్షతన జరిగిన రైతు సంఘం సమావేశాలు వారు పాల్గొని ప్రసంగించారు 70 శాతం దేశ జనాభా వ్యవసాయ రంగం మీద ఆధారపడే జీవనం సాగిస్తున్నాం విషయాన్ని గమనించి ప్రభుత్వ పాలకులు పంటలకు మద్దతు ధరల గ్యారెంటీ ,పంటల రుణమాఫీ చట్టం చేయాలి పంటల బీమా పథకం ప్రభుత్వ పరంగా ఏర్పాటు చేసి అమలు చేయాలి విద్యుత్ సవరణ చట్టం రద్దు చేయాలి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల బడ్జెట్ లో వ్యవసాయ రంగానికి 50 శాతం నిధులు కేటాయించాలి రైతు భరోసా రెండు సీజన్ల పంటలకు అమలు చేయాలి భూ సమగ్ర చట్టం ద్వారా కల్పించాలి రైతులకు వ్యవసాయపరంగా నకిలీ విత్తనాలు ఇచ్చి మోసం చేసిన వ్యాపారులు కంపెనీలు వారిపై పీడియట్ కేసులు పెట్టి రైతులకు పంట నష్టపరిహారం ఇవ్వాలి అని వారు ప్రభుత్వాన్ని కోరారు రైతులకు సబ్సిడీ మీద విత్తనాలు ఎరువులు వ్యవసాయ పరికరాలు ప్రభుత్వపరంగా సరఫరా చేయాలని వారు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు 55 సంవత్సరాలు నిండిన ప్రతి రైతుకు ఐదువేల రూపాయలు వృద్ధాప్య పెన్షన్ 10 లక్షల వరకు హెల్త్ కార్డ్స్ రైతులకు ఇవ్వాలి అని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు కొనిజర్ల మండలం నుంచి పెద్ద ఎత్తున రైతులు కార్మికులు ధర్నా కదిలి రావాలని వారు పిలుపునిచ్చారు ఈ సమావేశంలో రైతు సంఘ నాయకులు స్వర్ణ,రమేష్, సోమయ్య ,కొమ్మినేనివెంకయ్య, దొడ్డపిన్ని వెంకటేశ్వర్లు, బండారు వెంకటేశ్వర్లు,తుప్పతివెంకన్న, తదితరులు ఉన్నారు.

## ఘనంగా విశ్వబ్రాహ్మణ వన సమారాధన



*కల్లూరు, నవంబర్ 24, ప్రభాతవార్త*

కల్లూరు మండల పరిధిలోని కృష్ణ మ్యాంగో యార్డు వెనుక కంభంపాటి పుల్లాచారి, రామడుగు పురుషోత్తమాచారి ఆధ్వర్యంలో ఆదివారం వనసరామాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతిని పూజించి పశుపక్షాదులను పూరించి, గానా బజానా నిర్వహించారు. తదుపరి కుల పెద్దలకు శాలువాలతో సత్కరించి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కబడ్డి, కుర్చీ ఆటలాడి ఆటపాటలతో, మహిళలు, పిల్లలు పాల్గొని వన సమారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎల్లంకి సూర్యం, ముచ్చర్ల శివాజి, పొనుగంటి తిరుమల ఆచారి, బ్రహ్మం, గంటల భద్రం, పథకమూడి నరసింహాచారి, రాంపల్లి నాగాచారి, సత్తెనపల్లి కృష్ణమాచారి, ఎలగందుల రామాచారి తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా అయ్యప్ప పడిపూజ

*తల్లాడ, నవంబర్ 24, ప్రభాతవార్త*





మండల కేంద్రమైన తల్లాడలో ఆదివారం అయ్యప్ప పడిపూజ కన్నుల పండుగగా జరిగింది. తల్లాడకు చెందిన బొడ్డు మల్లయ్య స్వామి 18వ పడి సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా 18 మెట్లను అందంగా అలంకరించి స్వామియే శరణం అయ్యప్ప అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అయ్యప్పకి అభిషేకం చేశారు. అర్చకులు మణికంఠ శర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు కన్నులపండుగగా జరగ్గా బొడ్డు మల్లయ్య కుటుంబ సభ్యులను పలువురు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తీర్థ ప్రసాదాలు అందజేశారు. బొడ్డు మల్లయ్యను ఘనంగా సన్మానించి, జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో పెరిక నాగేశ్వరరావు, ఈలప్రోలు లాలయ్య, దగ్గుల శ్రీనివాసరెడ్డి, వేమిరెడ్డి కృష్ణారెడ్డి,పొన్నం శ్రీకాంత్, మొక్కా బసవయ్య, దూపాటినరేష్ రాజు, వెంకట్, బొడ్డు శ్రీను పాల్గొన్నారు.

## ఘనంగా ఆర్యవైశ్య వనసమారాధన



*కూసుమంచి, నవంబర్ 24 (ప్రభాతవార్త) :*

కూసుమంచి మండలకేంద్రంలోని మామిడితోటలో ఆర్యవైశ్య వనసమారాధన ఘనంగా నిర్వహించారు. ఆదివారం నిర్వహించిన ఈ



కార్యక్రమంలో మండలవ్యాప్తంగా ఉన్న ఆర్యవైశ్య సోదరులు తమ కుటుంబాలతో కలిసి భారీసంఖ్యలో హాజరైనారు. వారివారి కుటుంబాలతో కలిసి కార్తీకమాసంలో ఎంతో విశిష్టతగల సత్యనారాయణస్వామి వ్రతంలో సుమారు100 జంటలు పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. మహిళలు ఉసిరి చెట్టుకు పూజలు చేసి, దీపాలు వెలిగించారు. వనసమారాధనలో పాల్గొన్న వారంతా కార్తీకవన భోజనాల్లో పాల్గొన్నారు. ఐక్యతతో సాయంత్రం వరకు పలు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు వేముల శ్రీను, సంఘపెద్దలు బూర్లె నరసింహారావు, అర్వపల్లి సత్యనారాయణ, బోనగిరి రాజజేంద్రప్రసాద్, బోనగిరి నరసింహారావు, రేపాల శ్యాంసుందర్, రేపాల శ్రీను, సిరంగి వంశీ, నేలకొండపల్లి మార్కెట్ డైరెక్టర్ బోనగిరి రాజేష్, చౌడవరపు కృష్ణారావు, పలు గ్రామాల ఆర్యవైశ్య సంఘ పెద్దలు పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్ తక్షణమే విడుదల చేయాలి

## హాస్టల్ విద్యార్థులకు దుప్పట్లు అందించాలి..

*కారేపల్లి నవంబర్ 24 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ నిధులు తక్షణమే విడుదల చేయాలని పి ఓ డబ్ల్యు పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి వై జానకి జి మస్తాన్లు అన్నారు. మండల కేంద్రమై న కారేపల్లి ఎస్సీ బాలికల వసతి గృహం నందు జిల్లా పి డి ఎస్ యు కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా. వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 11 నెలలు కావస్తున్న విద్యార్థులకు చెల్లించాల్సి న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్ విడుదల చేయకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. వసతి గృహాల్లో చదువుకుంటున్న విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచారని ప్రభుత్వం తెలిపిన ఇంతవరకు అమలు లోకి రాని పరిస్థితి ఉందన్నారు. హాస్టల్లో చదువుకుంటున్న విద్యార్థులకు గదులలో కిటికీలకు తలుపులు లేక తలుపులు లేక చలికాలంలో ఇబ్బంది వారికి సరిగా దుప్పట్లు లేక అనేక అవస్థలు పడతా ఉంటే అధికారులు పట్టించుకోకపోవడం విస్మయం కలిగిస్తుంది అన్నారు. పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్ తక్షణమే విడుదల చేయాలని సమస్యలను పరిష్కరించని ఎడల. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం శిదీళీగీ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు ఉధృతం చేస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు భాను గాంధీ విద్యార్థులు పాల్గొన్నారు.

## తల్లాడలో ఘనంగా వన సమారాధన

*తల్లాడ, నవంబర్ 24, ప్రభాతవార్త*



కార్తీక మాసాన్ని పురస్కరించుకుని ఆదివారం మున్నూరు కాపులు, విశ్వ బ్రాహ్మణులు, ఆర్యవైశ్యులు కులాల వారీగా వన సమారాధనలో పాల్గొన్నారు. మున్నూరు కాపులు తల్లాడ పంచాయితీ పరిధిలో గత వారం రోజుల నుండి వన సమారాధనలో పాల్గొనాలని నిర్వాహకులు దాలంశెట్టి శ్రీనివాసరావు, కృష్ణమూర్తి, కోసూరివేలాద్రి, కార్యక్రమంలో కీలకంగా మారారు. ఈ సందర్భంగా మహిళలకు మామిడి వనంలో పాటల, క్రీడల పోటీలు నిర్వహించి, బహుమతులు అందజేశారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## ఘనంగా కుల వనసమారాధన మహోత్సవాలు



*నేలకొండపల్లి, నవంబర్ 24 ప్రభాతవార్త:*

కార్తీక పౌర్ణమి పర్వదినోత్సవంను పురస్కరించుకుని ఆదివారం నేలకొండపల్లి నందు వివిద కుల సంఘాల ఆధ్వర్యంలో వేర్వేరుగా వనసమారాధన మహోత్సవాల కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో బాజా పాండురంగయ్య మామిడితోటలోను, కమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో అక్కినేని



గోపాలకృష్ణయ్య మామిడితోటలోను, నేలకొండపల్లి సమీపంలోని బౌద్ధస్థూపం వద్ద పద్మశాలి కులభాందవుల ఆధ్వర్యంలో ఆయా కులస్తులు ఘనంగా వనసమారాధన మహోత్సవం కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా కుల సంఘాల ఆధ్వర్యంలో కులస్తులు అందరు కల్సి సహపంక్తి భోజనం చేసారు. పిల్లలు, పెద్దలు ఆటపాటలతో సందడి చేసారు. ఈ కార్యక్రమాలలో ఆయా కుల సంఘాల పెద్దలు, ప్రముఖులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు. అలాగే, కొత్తకొత్తూరు గ్రామం నందు నేలకొండపల్లి వ్యవసాయ మారె ్కట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు ఆధ్వర్యంలో కొత్తకొత్తూరు గ్రామస్తులు అందరూ కల్సి ఐక్యంగా వనసమారాధన మహోత్సవం కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజకీయాలకు అతీతంగా అన్ని కులాల వారు కల్సి ఐక్యంగా సహపంక్తి భోజనం చేసారు. అందరూ ఆటపాటలతో హోరెత్తిస్తూ సందడి చేసారు.

## కరాటే అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా నవీన్ రాథోడ్

*జూలూరుపాడు, నవంబర్ 24 - ప్రభాతవార్త:*



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఈరోజు కొత్తగూడెం పట్టణ కేంద్రం నందు ఎన్నుకున్నారు కమిటీలో జూలూరుపాడు మండల పరిధిలోని పాపకోల్లు గ్రామానికి చెందిన నవీన్ రాథోడ్ ను జిల్లా స్పోర్ట్స్ కరాటి అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా నవీన్ రాథోడ్ మాట్లాడుతూ తనకు ఇంతటి గొప్ప అవకాశం కల్పించిన రాష్ట్ర స్పోర్ట్స్ కరాటి అసోసియేషన్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారికి మరియు జిల్లా స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఉగాది నాటికి వెలుగుమట్ల అర్బన్ పార్క్ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలి

**మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెలుగుమట్ల అర్బన్ పార్క్ అభివృద్ధికి ప్రతిపాదనలు తయారు చేయాలి**

**నగర పాలక సంస్థ ఆదాయం పెంచేందుకు ప్రయత్నించాలి**

**వెలుగుమట్ల అర్బన్ పార్క్ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**



ఖమ్మం, బ్యూరో నవంబర్ 24, ప్రభాతవార్త

ఉగాది నాటికి వెలుగుమట్ల అర్బన్ పార్క్ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. ఆదివారం మంత్రి, ఖమ్మం నగరపాలక సంస్థ 15 డివిజన్ లో పర్యటించి టి.యు.ఎఫ్.ఐ.డి.సి. నిధులు 2 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన వెలుగుమట్ల అర్బన్ పార్కు రోడ్డు నిర్మాణ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, వెలుగుమట్ల అర్బన్ పార్క్కు డబుల్ లైన్ రోడ్డు నిర్మాణం నాణ్యతతో ఉగాది నాటికి పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు, ఏజెన్సీల కు సూచించారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ప్రజలు అధిక సంఖ్యలో వెలుగుమట్ల అర్బన్ పార్కు కు వచ్చి కొంత సమయం ప్రశాంతంగా గడిపే విధంగా దీనిని అభివృద్ధి చేయాలని, వెలుగుమట్ల అర్బన్ పార్క్ స్థలం ఎక్కడి వరకు ఉందో సర్వే చేసి ప్రహరీ గోడ ఏర్పాటు చేయాలని మంత్రి రెవెన్యూ అధికారులకు సూచించారు. ఖమ్మం నగర సమీప స్థలంలో మనకు అద్భుతమైన వెలుగుమట్ల అర్బన్ పార్క్ ఉండటం మన అదృష్టమని, ఖాళీ స్థలంలో అర్బన్ పార్క్ అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలు, ప్రతిపాదనలు తయారుచేసి అందించాలని మంత్రి ఆదేశించారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ లో ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులు పూర్తిస్థాయిలో పరిష్కరించి వారి నుంచి ఫీజులు వసూలు చేయాలని, మున్సిపాలిటీకి ఆదాయం సమకూర్చాలని మంత్రి తెలిపారు. నగరంలో పారిశుద్ధ్య పనులు మరింత మెరుగ్గా అమలు చేయాలని అన్నారు. హోర్డింగులు ద్వారా మరింత ఆదాయం సమకూరేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, మునిసిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, 15వ డివిజన్ కార్పొరేటర్ రావూరి కరుణ, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణకు ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల సమ్మేళనంతో బీజాలు

**ఎస్ఎఫ్ ఐ ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆత్మీయ సమ్మేళనంలో వక్తలు ప్రొఫెసర్ నాగేశ్వర్, వి. కృష్ణయ్య**



ఖమ్మం నవంబర్ 24 ప్రభాత వార్త

రాజ్యాంగ పరిరక్షణ ఎస్ఎఫ్ఐ బాధ్యతని, గాంధీజీ చెప్పినట్లు రాజ్యం.. మతం ఒక్కటి కాదని ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థి, ప్రముఖ విశ్లేషకులు ప్రొఫెసర్ నాగేశ్వర్ అన్నారు. రాజ్యాంగ పరిరక్షణకు ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల సమ్మేళనం బీజాలు వేయాలన్నారు. భారత రాజ్యాంగం మతానికి కాదు... మతోన్మాదానికే వ్యతిరేకమని తెలిపారు. సమాజం పట్ల స్పందించే గుణాన్ని ఎస్ఎఫ్ కల్పిస్తోందని తెలిపారు. ఖమ్మంలోని ఎస్ఆర్ గార్డెన్ ఏచూరి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఎస్ఎఫ్ఎఐ ఉమ్మడి ఖమ్మం జిల్లా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఎస్ఎఫ్ విజయవాడ మహాసభ ఓ నినాదం ఇచ్చింది... ఎస్ఎఫ్ఐ స్టూడెంట్ ఈజ్ ఏ కంప్లీట్ స్టూడెంట్ఖి అని నమ్మితే మనం ఎక్కడున్నా ఎస్ఎఫ్ఐ విలువలతో నడుచుకునే అవకాశం లభిస్తుందన్నారు. సమాజం పట్ల స్పందించటమనేది మనకు ఎస్ఎఫ్తా నేర్పిందన్నారు. మరో రెండు రోజుల్లో భారత రాజ్యాంగ స్వర్ణోత్సవాలు జరగనున్న నేపథ్యంలో ఈ ఆత్మీయ సమ్మేళనం ఓ చారిత్రకతను సంతరించుకుందన్నారు. ఖమ్మం జిల్లా ఎస్ఎఫ్ఎ పూర్వ విద్యార్థుల సమ్మేళనం తెలుగునాట రాజ్యాంగ పరిరక్షణ ఉద్యమానికి బీజాలు వేయాలన్నారు. రాజ్యాంగ విలువలపైన ఎందుకు ఉద్యమం జరగకూడదు అని ప్రశ్నించారు. మతాన్ని విద్వేషంగా వాడుతున్న వారితో ఏ రకంగా ఎస్ఎఫ్ ఉద్యమంలో పోరాడామో... ఇప్పుడు కూడా ఆ మత విద్వేషాలకు వ్యతిరేకంగా ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఒక అంకురార్పణ కావాలన్నారు. మత విద్వేషాలను వ్యతిరేకించే శక్తి రాజ్యాంగానికి ఉందన్నారు. భారతరాజ్యాంగం మతానికి వ్యతిరేకం కాదన్నారు. జస్టిస్ చిన్నపరెడ్డి ఒక తీర్పులో లౌకిక రాజ్యాంగం మతాతీత సమాజాన్ని కాదు... మతాతీత రాజ్యాన్ని కోరుతుందన్నారు. రాజ్యానికి మాత్రం మతం ఉండకూడదన్నారు. గాంధీ మహాత్ముడు ప్రపంచ నాగరికతలో ఎక్కడ కూడా మతం... దేశం ఒక్కటి కాదన్నారని తెలిపారు. రాజ్యాంగ పరమైన ఆలోచనలను కల్పించడానికి ఈ సమ్మేళనం దోహదపడితే ఇదీ చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎస్ఎఫ్ఎఐ పూర్వ విద్యార్థుల సమ్మేళనం తెలుగునాట రాజ్యాంగ పరిరక్షణకు బీజాలు వేయాలనేది తన కోరికగా చెప్పారు.

### భారతదేశం కార్పొరేట్ల రాజ్యం:వి. కృష్ణయ్య

అధికారంలోకి వచ్చాక భారతదేశం కార్పొరేట్ల రాజ్యంగా మారిందని ఎస్ఎఫ్ఐ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ కార్యదర్శి వి.కృష్ణయ్య అన్నారు. ఎస్ఎఫ్ అంటే ఆకాశం ఎంత ఎత్తు ఉందో అంత ఎత్తున ఆలోచించమనే భావోద్వేగం, అధ్యయనం పోరాటం నినాదం...మా దేహం ముక్కలైనా ఈ దేశాన్ని ముక్కలు కానివ్వమని చెప్పిన సిద్ధాంతం అన్నారు.

### 1500 మంది హాజరు.

ఎస్ఎఫ్ఎ ఉమ్మడి ఖమ్మం జిల్లా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనానికి 1500 మంది వరకు హాజరయ్యారు. ఎస్ఎఫ్ఎ పూర్వ విద్యార్థులు, ఇప్పుడు ప్రజాప్రతినిధులుగా ఉన్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరరెడ్డి, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, జెడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమలరాజ్, వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి. వెంకట్, సీఐటీయూ జాతీయ కోశాధికారి ఎం.సాయిబాబు, తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్, నంది అవార్డు గ్రహీత దేవేంద్ర తదితరులు ప్రసంగించారు. ఎస్ఎస్ఐ పూర్వ విద్యార్థులు ఆలపించిన గేయాలు, చిన్నారుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా భారతీయతకు భాష్యం, నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్ ప్రచురించిన సీతారాంఏచూరి, జనవిజ్ఞాన వేదిక జీవ పరిణామం తదితర పుస్తకాలను అతిథులు ఆవిష్కరించారు. దీనికి ముందు ఎస్ఎఫ్ఐ జాతీయ మాజీ కార్యదర్శి సీతారాం ఏచూరి, ఉమ్మడి ఖమ్మం జిల్లా కార్యదర్శి మాటూరి రామచంద్రరావు సహా అసువులు బాసిన ఎస్ఎఫ్ఎ పూర్వ విద్యార్థులకు సంతాపం తెలుపుతూ తీర్మానాన్ని ఎస్ఎఫ్ఎ ఉమ్మడి జిల్లా మాజీ కార్యదర్శి ఏజే రమేష్ ప్రవేశపెట్టారు. దీనికి ముందు ఎస్ఎఫ్ పతాకాన్ని సీనియర్ పూర్వ విద్యార్థి కొండపల్లి పావన్ ఆవిష్కరించగా... మరో విద్యార్థి ఉన్నం లక్ష్మీనారాయణ రాజ్యాంగ ప్రవేశిక పఠనం ప్రతిజ్ఞ చేయించారు. ఎస్ఎఫి పూర్వ విద్యార్థుల వేదిక కన్వీనర్ ఎం.సుబ్బారావు, ఎస్ఎఫ్ఎ ఆత్మీయ సమ్మేళనం కన్వీనర్ వెల్లంపల్లి శ్రీనివాసరావు, విప్లవ్ కుమార్, అనురాధ, కళ్యాణం వెంకటేశ్వరరావు అధ్యక్షవర్గంగా ఈ ఆత్మీయ సమ్మేళనం కొనసాగింది.



# కళలను సంస్కృతిని కాపాడుకోవాలి

**జిల్లా కలెక్టర్ ముజిమిల్ ఖాన్**

ఖమ్మం కల్చరల్ నవంబర్ 24, ప్రభాతవార్త

కళలను సంస్క ృతిని ఇతిహాసాలను కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ ముజీమిల్ ఖాన్ కోరారు ఆదివారం రాత్రి నెల నెల వెన్నెల కార్యక్రమంలో భాగంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు మొబైలు టీవీల వలన సంస్క ృతి దెబ్బతిని పోయిందని ఆయన ఆందోళన చేశారు వరద బాధితుల సహాయం కోసం గణపతి మండపాల్లో డొనేషన్ డబ్బాలను ఏర్పాటు చేయగా రెండు రోజుల్లోనే 28 లక్షలు సహాయం లభించిందని ఆయన పేర్కొన్నారు.ఖమ్మం జిల్లా నే ఒక గొప్ప జిల్లా ఆ జిల్లాకు నేను కలెక్టర్ గా రావడం అంటే ఎన్నో పుణ్యాలు చేసుకుంటే కానీ ఇక్కడ పనిచేయలేం అని అన్నారు అటువంటి చక్కటి అవకాశం ఈ జిల్లా కలెక్టర్ చేసే అవకాశం నాకు వచ్చింది ఎందుకంటున్నాను అంటే నేను రావడమే ఆలస్యం వరదలు ముంచెత్తిన సందర్భంలో ఈ జిల్లా ప్రజలు ఏ స్థితిలో ఉన్న ఎక్కడ ఉన్నా ఇక్కడ వరద బురదలో మేము నడుస్తుంటే ఆ సమస్యలు మాకు వెల్లువెత్తుతుంటే మా పక్కనే ఉంటూ మేమున్నాం సార్ మన ప్రజలు మన జిల్లా మేము ఆదుకుంటాం అంటూ విశాలమై న హృదయంతో మనం ఈ వరదలను ఎదుర్కొన్నాం. ఇది మనం సాధించిన గొప్ప విజయం మన ప్రజల యొక్క మానవత్వ హృదయానికి ఇది ప్రతీక అలాగే ఇంత చక్కటి కార్యక్రమం నిర్వహిస్తూ ఆత్మీయంగా నన్ను ఎంతో ప్రేమగా ఆహ్వానించిన నిర్వాహకులు ఇంత గొప్ప కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను మనందరి మీద ఇప్పుడు ఒక బాధ్యత ఉన్నది అది ఇటువంటి సంస్క ృతి ని కాపాడుకునే మంచి కార్యక్రమాలకు మనం మరింత తోడ్పాటు అందించాలని ఇటువంటి కార్యక్రమాలలో మన ప్రజల భాగస్వామ్యం మరింత పెరగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను మీ కార్యక్రమానికి నా పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వెల్లడించారు. తొలుత కీర్తిశేషులు శ్రీమతి నాగభతిని మాలతి గారి చిత్రపటానికి జిల్లా కలెక్టర్ ముజిమిల్ ఖాన్ పూలదండ నివాళులు అర్పించారు నాగబత్తిన మాలతి జీవిత సాఫల్య అవార్డును డాక్టర్ వనం కృష్ణవేణి కి కలెక్టర్ అందజేశారు శ్రీమతి నాగభతిని మాలతి గారి జీవిత సాఫల్యం పురస్కార గ్రహీత శ్రీమతి వనం కృష్ణవేణి మాట్లాడుతూ మానవత్వం మూర్తిభవించిన మహాతల్లి శ్రీమతి డాక్టర్ నాగబత్తిని మాలతి గారు ఆమె చేతి వంట తిని ఆమె ప్రేమ ఆప్యాయతలు పొందిన దానిని నేను అటువంటి మహాతల్లి జీవిత సాఫల్య పురస్కారం మొదటి పురస్కారమే నాకు చేయటం నాకెంతో సంతోషాన్ని ఇస్తుంది అది కూడా జిల్లా కలెక్టర్ గారి చేతుల మీదుగా భక్త రామదాసు కళాక్షేత్రంలో చేయడం గర్వంగా ఉన్నదని అన్నారు.అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథి జిల్లా కలెక్టర్ గారిని నిర్వాహకులు డాక్టర్ నాగబత్తిని రవి ఏఎస్ కుమార్ శ్రీమతి వేల్పుల విజేత మొట్టమొరీ జగన్మోహన్రావు తదితరులు శాలువాతో సత్కరించి అభినందించారు. ఎనభై మంది కళాకారులకు చీరలను పంపిణీ చేశారు

# ఆలోచింపజేసిన చిగురు మేఘం నాటిక

ఖమ్మం కల్చరల్ నవంబర్ 24, ప్రభాతవార్త



భక్త రామదాసు కళాక్షేత్రంలో ఆదివారం రాత్రి ప్రదర్శించిన సాంఘిక నాటిక ప్రేక్షకులను ఆలోచింపజేసింది. అమరావతి ఆర్ట్స్ గుంటూరు వారి ప్రదర్శించిన ఈ నాటిక ఆధ్యాంతం ప్రేమ బంధాన్ని ఆ ప్యాయతలను జ్ఞాప కాలను ప్రేక్షకుల ముందుంచింది. పేద తల్లిదండ్రులు డాక్టర్ గా చదివించ గా గొప్పింటి డాక్టర్ అమ్మను ప్రేమించి పెళ్లి చేసుకుని ఉన్నతంగా ఎదగగా పేద తల్లిదండ్రులను ఎగతాళి చేస్తూ నా దృశ్యం ప్రేక్షకులను కంటతడి పెట్టించింది తల్లిదండ్రుల మీద కుమారుడు డాక్టర్ చూపించిన అనురాగం కొట్టొచ్చినట్టు కనిపించింది ఈ నాటికలో కళాకారులు గొప్పగా నటించారు. నాటికను కావూరి సత్యనారాయణ రచించగా ఏలూరి హరిబాబు దర్శకత్వం వహించారు

# నాడు సాంబమసూరికి బదులు రేషన్ బియ్యం విక్రయాలు

**నేడు రిమోట్ ద్వారా పత్తిలో మోసం**

**- 50 మందికి పైగా బైండోవర్ కేసులు**

*తల్లాడ, నవంబర్ 24, (ప్రభాతవార్త)*

మొన్నటి వరకు మండలంలోని నరసింహారావుపేట, అన్నారుగూడెం గ్రామాలకు చెందిన కొందరు వ్యాపారులు సాంబా మసూరి బియ్యం చూపించి, రేషన్ బియ్యం సంచులు అమ్మి కటకటాలపాలు కాగా, మరి కొందరిని దేహశుద్ధి చేసిన సంఘటనలు మర్చి పోక ముందే తాజాగా ఎలాంటి అనుమతుల్లేకుండా ఎలక్ట్రానిక్ కాటా ద్వారా రిమోట్‌ను తన ఆధీనంలో ఉంచుకుని పత్తిని తూకాల్లో మోసం చేస్తున్న సంఘటనల ద్వారా తల్లాడ మండలం మరోసారి రికార్డుల్లోకెక్కింది. మొన్నటి వరకు నరసింహారావుపేట, అన్నారుగూడెం వ్యాపారులు హైద్రాబాద్, రంగారెడ్డి, వరంగల్, హన్మకొండ, తొర్రూరు ప్రాంతాలకు వెళ్ళి రేషన్ బియ్యాన్ని ప్లాస్టిక్ సంచుల్లో ఆటోల ద్వారా తరలించి, ఓ ఇంట్లో నిల్వ ఉంచి శాంపిల్‌గా సాంబా మసూరి బియ్యంను చూపించి, భర్తలు ఇంట్లో లేని సమయంలో సాంబా మసూరి బియ్యం రేటు



తీసుకుని, ఉడాయించడంతో కొందరు ఉడాయించగా, మరి కొందరు అనుమానం వచ్చి బియ్యం సంచులను ఇంట్లో ఉంచి భర్త వచ్చే దాకా దేహశుద్ధి చేసి, పోలీస్‌లకు అప్పగించిన సంఘటనలు కోకొల్లలుగా ఉన్నాయి. ఈ విషయం నాయకులకు తెలియగానే అక్కడికి వెళ్ళి పోలీస్‌ల ముందే కొట్టడం, పోలీస్‌లతో చర్చలు జరపడం, కేసులు పెడితే వారిని విడిపించడం ఆనవాయితీగా మారగా గత పదిహేను రోజుల నుండి బాలపేటకు చెందిన కొందరు జిల్లా సరిహద్దులతో పాటు ఎర్రుపాలెం మండలంలోని రైతుల నుండి పత్తిని కొనుగోలు చేసి, క్వింటాకు రూ. 40 కేజీలకు పైగా కాంటాలో మోసం చేసిన సంఘటన వెలుగులోకి రావడంతో జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తల్లాడ ఎస్సై బి. కొండలరావు ఆధ్వర్యంలో సిబ్బంది ఎర్రుపాలెంలో రైతులను మోసం చేసిన వ్యాపారిని పట్టుకుని అప్పగించడంతో పాటు దాదాపు 50 మంది వ్యాపారులను బైండోవర్ కేసులు నమోదు చేసి తహశీల్దార్ ముందు హాజరుపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఇంటింటికి వెళ్ళి రైతులను మోసం చేయడం చట్టరీత్యా నేరం అని ట్రేడింగ్ లైసెన్సులు లేకుండా రైతులను మోసం చేయడం దారుణం అని, మొదటి దఫాగా బైండోవర్ కేసులు పెడుతున్నామని, రెండో సారి కఠినచర్యలు ఉంటాయని బైండోవర్ కేసులు నమోదు చేయడం నిరంతర ప్రక్రియ అని ఎస్సై వెల్లడించారు. ఏది ఏమైనా పోలీస్‌లు వీటిపై నిరంతరం నిఘా ఉంచాలని ఆరంభ సూరత్వంగా నాలుగు రోజులు హడావిడి చేసి, బైండోవర్ కేసులు నమోదు చేసినంత మాత్రాన ఉపయోగం ఉండదని రైతులు వ్యాఖ్యానిస్తున్నారు.

## విద్యార్థులు అభిరుచి గల రంగాలను ఎంచుకోవాలి...

**- జిల్లా జడ్జి...వసంత పాటిల్... కలెక్టర్ జితేష్ వి. పాటిల్**





*కొత్తగూడెం, నవంబర్ 24 - (ప్రభాతవార్త):*

విద్యార్థిని విద్యార్థులు ఒక లక్ష్యంతో జీవితంలో స్థిరపడేందుకు కృషి చేయాలని, మొదటినుంచి అభిరుచి గల రంగాలను ఎంచుకొని ఆ దిశగా ముందుకు సాగాలని జిల్లా జడ్జి వసంత పాటిల్, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. ఆదివారం కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బీసీ వసతి గృహ విద్యార్థిని,విద్యార్థులకు నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడోత్సవాల ముగింపు వేడుకలకు వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుంచే విద్యతో పాటు క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థి దశ చాలా ముఖ్యమైనదని ప్రత్యేక ప్రణాళికతో చదువులో రాణించాలని చెప్పారు. అదే విధంగా ఈ రోజుల్లో క్రీడలు కూడా ఎంతో ముఖ్యమైనవి అని క్రీడలతో విద్యార్థులకు మానసిక ఉల్లాసమే కాకుండా సమాజంలో ప్రత్యేక గుర్తింపు కోసం దోహదపడతాయని అన్నారు. విద్యార్థులు అందరూ రోజు తప్పకుండా వార్తాపత్రికలను చదివి మరింత విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని చెప్పారు. ప్రజాసేవ చేయాలంటే ఐఏఎస్ మంచి మార్గమని ఆ దిశగా విద్యార్థులు అందరూ కష్టపడి చదవాలన్నారు. ఉన్నత ఆశయంతో చదివి తమ లక్ష్యాలను సాధించి తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తేవాలని సూచించారు. ఆటల విషయంలో ఒక రోజుతో ఆగకుండా ప్రతిరోజు సాధన చేసి శారీరక దారుఢ్యాన్ని పెంపొందించుకోవాలని చెప్పారు. ఎగురుతున్న బెలూన్ గమనిస్తూ విద్యార్థులు అందరూ దానిలాగా తమ లక్ష్యాలను చేరుకునేందుకు కృషి చేయాలని అన్నారు. వసతి గృహాలలో విద్యార్థులందరికీ వారికి కావలసిన ఆట వస్తువులను సమకూరుస్తానని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారు. విద్యార్థులు షూటింగ్,ఆర్చరీలలో ఆసక్తి ఉంటే ఆ దిశగా ప్రోత్సహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఇందిరా, వివిధ వసతి గృహాలకు చెందిన సిబ్బంది పాల్గొన్నారు.

## అభిమానుల సంబురాలు

*లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 24 - (ప్రభాతవార్త):*

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుష్ప..2 ఐటమ్ సాంగ్ రిలీజ్ సందర్భంగా కొత్తగూడెం మహేశ్వరి థియేటర్ లో అల్లు అర్జున్ ఫ్యాన్స్ డిస్ట్రిక్ ప్రెసిడెంట్ మతిన్ ఆధ్వర్యంలో ..మహేశ్వరి థియేటర్ యజమాని..భద్రాద్రి కొత్తగూడెం మాజీ జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ రావు కేక్ కట్ చేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ పుష్ప1 కన్న.. పుష్ప2 ఘన విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అల్లు అర్జున్ ఫాన్స్ అందరు పాల్గొన్నారు..

## ఆర్కేపురం లో హనుమాన్ దీక్షపరులు పూజలు



*కామేపల్లి, నవంబర్ 24 (ప్రభాతవార్త):*

కామేపల్లి మండలం రామకృష్ణాపురం గ్రామంలో అభయాంజనేయస్వామి ఆలయం హనుమాన్ నామస్మరణతో ఆదివారం మారుమోగిపోయింది.తేజావత్ నందు గురుస్వామి, ఆంగోతు రమేష్ గురుస్వామి ఆధ్వర్యంలో హనుమాన్ మాలదారులు ప్రత్యేక పూజలు, హోమం, బోగ్ బండారో నిర్వహించారు.దీంతో గ్రామంలో పండుగ వాతావరణంతో పాటు ఆధ్యాత్మిక వాతావరణ సంతరించుకుంది.ప్రతిరోజు హనుమాన్ దీక్షపరులు నిత్య పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు.గ్రామంలోని యువజనులు తొలిసారిగా హనుమాన్ మాల ధరించి పూజలు నిర్వహిస్తున్నారు.దీక్ష ముగిసే వరకు ఆయా పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు కొనసాగుతాయని గురుస్వాములు నందు, రమేష్‌లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆంజనేయస్వామి మాలదారులు బోడ లాల్‌సింగ్, సురేష్, కోటయ్య, రమేష్, మంగీలాల్, దేవాలాల్, ఆంజనేయ మణికంఠస్వామి, సిద్దార్ధ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతి అధికారులను సన్మానించిన జియం

*ఇల్లందు అర్బన్, (ప్రభాతవార్త):*

ఇల్లందు ఏరియా లోని వర్క్ షాప్ మరియు సి హెచ్ పి నందు యస్.ఇ(ఇ యం) గా పనిచేస్తున్న నాగరాజు నాయక్, క్రిస్టఫర్ లను ఏరియా జియం జాన్ జీఎం కార్యాలయంలో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీరు డిప్యూటీ జనరల్ మేనేజర్ లుగా పదోన్నతి పొందరని, వారు విధులనందు క్రమశిక్షణ, తోటి అధికారులతో, ఉద్యోగులతో కలిసిమెలిసి ఉత్పత్తికి కృషి చేసి అందరి మన్ననల్లు పొందారని, అదే విధమైన పనితీరు కనబరిచి సంస్థ నందు మరిన్ని పదోన్నతులు పొందాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ నరసింహ రాజు, డిజియం(సర్వే)బాలాజీ నాయుడు, ప్రాజెక్ట్ ఆఫీసర్ గోవింద రావు, ఎన్విరాన్మెంట్ అధికారి ధనుంజయ రెడ్డి, పర్ చేజ్ అధికారి దిలీప్ కుమార్, ఇతర అధికారులు చిన్నయ్య, అంజి రెడ్డి, మహేష్,సుధాకర్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఏమ్మెల్యే ఊకె అబ్బాయ్య మృతికి తెదేపా దేపా నివాళులు

*ఇల్లెందు అర్బన్, (ప్రభాతవార్త):*

ఇల్లందు మాజీ శాసనసభ్యులు ఊకే అబ్బయ్య అనారోగ్యంతో హైదరాబాద్ హాస్పిటల్ లో స్వర్గస్తులైనారు.. ఆదివారం సాయంత్రం వారి స్వగ్రామం హనుమంతులపాడుకు పార్ధివదేహం చేయరుకోగా విషయం తెలుసుకొని తెలుగుదేశం పార్టీ నాయకులు ఆయన ఆత్మకు శాంతి కలగాలి పార్దివ దేహానికి నివాళులు అర్పించారు .ఈ సందర్భంగా ముద్రగడ వంశీ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ రెండు సార్లు ఇల్లందు నియోజకవర్గం నుండి పోటీ చేసే అవకాశం ఇచ్చింది అని 2009లో తెలుగుదేశం పార్టీ నుండి ఏమ్మెల్యే గా అబ్బాయ్య గెలిచారు అని, గిరిజన ప్రాంతంలో వారి కోసం అనేక పోరాటాలు చేశారు అని కార్మిక నాయకుడిగా, సర్పంచ్ గా, 3సార్లు ఏమ్మెల్యే గా అనేక సేవలు చేశారు అని, ఎంత ఎదిగిన ఒదిగుండే మనస్తత్వం అన్నారు . ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుడిని ప్రార్దిస్తున్నట్లు తెలిపారు, అబ్బాయ్య మృతికి సంతాపం తెలిపిన తెలుగుదేశం పార్టీ నాయకులు ,పాలమాలు బాలకృష్ణ,కారు సర్పన్న, చాందావత్ రమేష్ బాబు, శ్యామ్ తివారి, చెలిమల బాబు,ఉప్పునూతల రాజేందర్,మాటేలా రత్నాకర్,దాసరి గోపాలకృష్ణ, హైమద్, లింగయ్య, శ్రీహరి, ప్రణయ్, నవీన్, శ్రీవెద్ పాల్గొన్నారు.

## కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరాలి...

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**





*పాల్వంచ, నవంబర్ 24 - (ప్రభాతవార్త):*

విద్యార్థులు చిన్నప్పటి నుంచే మంచి ఆలోచనలతో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, తద్వారా తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చేందుకు ప్రత్యేక కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. ఆదివారం పాల్వంచలోని ఎస్సీ బాలికల వసతి గృహాన్ని ఆయన తనిఖీ చేసి విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వసతి గృహ ఉపాధ్యాయులు,సిబ్బందికి తగు సూచనలు చేశారు. విద్యార్థినులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని, ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. విద్యార్థులకు వేడి నీరును అందించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. వసతి గృహంలో బాలికలకు అందిస్తున్న సౌకర్యాలపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. హాస్టల్ లలో మౌలిక వసతులు మంచిగా ఉన్నాయని, రుచికరమైన పోషక విలువలతో కూడిన భోజనాలు అందిస్తున్నామని, డైట్ చార్జీలు కూడా పెంచడంతో ఇప్పుడు మెరుగ్గా ఉందని జిల్లా కలెక్టర్ తెలిపారు.. పాల్వంచలో ఇందిరమ్మ ఇండ్ల కొరకు పైలెట్ ప్రాజెక్టు నిర్వహిస్తున్నారు దాన్ని ప్రత్యేకంగా ఈరోజు పరిశీలించి ఎటువంటి ప్రశ్నలు ద్వారా మనకు సమాచారం అందుతుందని ,అర్హత ఉన్న వాళ్ళు లేని వాళ్ళు, ఎంత సమయంలో విచారణ చేపట్టొచ్చని ఈ పైలెట్ ప్రాజెక్టు ద్వారా తెలుస్తుందని ఏమన్నా మార్పులు చేర్పులు ఉంటే గా చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ వెల్ఫేర్ జిల్లా అధికారిని దాసరి అనసూయ, ఏఎస్సి డబ్ల్యూ ఓ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు...

## డబుల్ బెడ్రూమ్స్ ఇళ్లను సందర్శించిన సిపిఎం బృందం

*బోనకల్, (ప్రభాతవార్త),*

బోనకల్ మండలం లోని రావినూతల గ్రామంలో గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన డబల్ బెడ్రూమ్స్ ఇళ్లను రావినూతల సిపిఎం బృందం ఆదివారం సందర్శించింది. మండల కమిటీ సభ్యులు గుగులోతు నరేష్, దొండపాటి సత్యనారాయణ మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన డబల్ బెడ్రూమ్స్ నాణ్యత లోపంతో స్లాబ్ పెచ్చులు ఊడి గదులలో నివాసం ఉంటున్న వారిపై పడి ప్రమాదానికి గురవుతున్నారని, ఇటీ గోడలకు చేసిన ప్లాస్టింగ్ ఊడిపోతుందని గృహ నిర్మాణం లో నాణ్యత లోపాలు స్పష్టంగా కనబడుతు న్నా యని ఇది గత ప్రభుత్వ అవినీతికి తార్కానమని తెలియజేశారు. నిర్మాణం చేపట్టిన సదరు కాంట్రాక్టర్ పై , ఆర్ అండ్ బి అధికారు లపై ఈ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకొని ఇండ్లను బాగు చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో



మంద వీరభద్రం, డాక్టర్ కొంగర గోపి, తాళ్లూ రి బాబు,లావురి వెంకటేశ్వర్లుఎస్.కె నన్నేసాహెబ్ అఫ్జల్ వట్టి కొండ రమేష్ జోనబోయిన గురవయ్య, మిర్యాల కోటేశ్వరరావు, మరీదు నారాయణ, వంగా నాగేశ్వ రరావు, మరీదు వెంకటేశ్వర్లు, లావురి హుస్సేన్ లు పాల్గొన్నారు